RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 348 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, మార్చి, 25, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## పేపర్ లీక్ లో..
# నా తప్పేమీ లేదు..

- కన్నీటి పర్యంతమవుతున్న విద్యార్థిని
- నల్గొండ జిల్లాలో పదో తరగతి ప్రశ్నాపత్రం లీక్ కలకలం
- రాయితో కొడతానని బెదిరించి పేపర్ చూపించమన్నారని విద్యార్థిని వెల్లడి
- విద్యార్థిని డిబార్, అధికారులపై సస్పెన్షన్ వేటు..



**నకిరేకల్, మార్చి,24,తెలంగాణ పత్రిక :** నల్గొండ జిల్లా నకిరేకల్‌లో పదో తరగతి పరీక్ష పత్రం లీక్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ వ్యవహారంలో ఓ విద్యార్థినిని డిబార్ చేసిన అధికారులు.. ఆ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ నువిధుల నుంచి తప్పించారు. అయితే,పేపర్ లీక్ ఘటనలోతన తప్పేమీలేదని బాధిత విద్యార్థిని వాపోయింది. పరీక్షా కేంద్రంలో కిటికీ పక్కన కూర్చుని సమాధానాలు రాస్తుండగా ఇద్దరు యువకులు తనను బెదిరించారని ఆరోపించింది. ప్రశ్నాపత్రం చూపించకపోతే రాయితో కొడతామనడంతో తాను భయపడ్డానని, ఏంచేయాలో తోచక పేపర్ చూపించానని చెప్పింది. పేపర్ ను ఫొటో తీసుకుని యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయారని వివరించింది. ఆ యువకులు ఎవరో కూడా తనకు తెలియదని, ఇందులో తన తప్పేమీ లేదని తెలిపింది. పరీక్ష రాయడానికి తనను అనుమతించాలని అధికారులకు విజ్ఞప్తి చేసింది.

## తానామహాసభలకు ముఖ్య అతిథిగారండి

# తానా కాన్ఫరెన్స్‌కు రేవంత్ రెడ్డికి ఆహ్వానం



**హైదరాబాద్,మార్చి,24,తెలంగాణ పత్రిక :** తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) సభలకు సర్వం సిద్ధమవుతోంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే తానా సభలు ఈ ఏడాది జులై 3 నుంచి 5వ తేదీ వరకు డెట్రాయిట్ లో జరగనున్నాయి. ఈ క్రమంలో తానా 24వ సభలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ లో ఉన్న రేవంత్ నివాసానికి వెళ్లిన తానా ప్రతినిధులు ఆయనకు ఆహ్వానపత్రికను అందించారు. రేవంత్ ను కలిసిన వారిలో తానా కాన్ఫరెన్స్ ఛైర్మన్ నాదెళ్ల గంగాధర్, మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర, చందు గొర్రెపాటి, శశి దొప్పాలపూడి ఉన్నారు. ఇప్పటికే ఈ కాన్ఫరెన్స్ కు హాజరుకావాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందించారు. పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలకు కూడా ఆహ్వానపత్రికలు అందించారు.

### జులై 3 నుంచి 5వ తేదీ వరకు తానా కాన్ఫరెన్స్

### డెట్రాయిట్ లో జరగనున్న సభలకు రేవంత్ ను ఆహ్వానించిన తానా ప్రతినిధులు

### ఇప్పటికే చంద్రబాబును ఆహ్వానించిన తానా ప్రతినిధులు..

## హైదరాబాద్ లోకల్ ట్రైన్‌లో..
# అత్యాచారయత్నం..

### ట్రైన్ నుంచి దూకిన యువతి...

### లోకల్ ట్రైన్‌లో యువతిపై యువకుడు అత్యాచారయత్నం ట్రైన్ నుంచి దూకేయ్యడంతో గాయపడిన యువతి గాంధీ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితురాలు దర్యాప్తు చేస్తున్న పోలీసులు..



**హైదరాబాద్,మార్చి,24,తెలంగాణ పత్రిక :** లోకల్ ట్రైన్ లో ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఒంటరిగా ప్రయాణిస్తున్న ఒక యువతిపై ఒక యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. అతని నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ఆ యువతి రైలు నుంచి దూకడంతో తీవ్రంగా గాయపడింది. మేడ్చల్‌లో ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్న అనంత పురం జిల్లాకు చెందిన యువతి తన సెల్ ఫోన్ రిపేరు కోసం సికింద్రాబాద్ వెళ్లి, పని ముగిసిన తర్వాత తిరిగి లోకల్ ట్రైన్‌లో బ యలుదేరింది. ఆమె మహి ళా కోచ్‌లో ప్రయాణిస్తుండగా, ఆ బోగీలో ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్ స్టేషన్‌లో దిగిపోయారు. ఆ తర్వాత బోగీలో ఒంటరిగా ఉన్న ఆమెపై ఒకయువకుడు (25) అత్యాచారయత్నం చేయబోయాడు. దీంతో ఆమె అతని నుంచి తప్పించుకునేందుకు కొంపల్లి సమీ పంలోని రైల్వే బ్రిడ్జ్ వద్ద రైలు నుంచి దూకింది.

## కేసీఆర్ ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ రేవంత్ ని కలిసిన గజ్వేల్ నేతలు

**హైదరాబాద్,మార్చి,24,తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం లేదని, సొంత నియోజకవర్గానికి కూడా రావడం లేదని గజ్వేల్ కాంగ్రెస్ నేతలు విమర్శించారు. అసెంబ్లీకి హాజ రుకాని కేసీఆర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ నుంచి రాజ్ భవన్ వరకు గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర చేపట్టాయి.




# ఆశా వర్కర్లను తక్షణమే విడుదల చేయాలి: హరీశ్‌రావు



**హైదరాబాద్,మార్చి,24,తెలంగాణ పత్రిక :** రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.. అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. కాంగ్రెస్ చేసిన నయవంచన పై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ,తప్పించుకుంటున్నది. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ,అప్రజా స్వామికపాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకివచ్చి 15నెలలు గడిచింది,రెండు పూర్తిస్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకాఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తున్నాం.

# భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి



వాషింగ్టన్: భారత్‌పై అమెరికా అధ్య క్షులు ట్రంప్ సుంకాల దాడిలో అక్కడి వాణిజ్య సంస్థలు కూడా భాగస్వామ్య మయ్యాయి. అమెరికా ఎగుమతులను పెంచేందుకు,టారిఫ్స్,నాన్ టారి ఫ్లు మరియు నియంత్రణ అడ్డంకులను తగ్గించమని భారత్‌ను ఒత్తిడి చేయాల్సిందిగా సహా అమెరికా పరిశ్రమ సంఘాలు, కంపెనీలు ట్రంప్‌ప్రభుత్వాన్నికోరాయి. యుఎస్ చాంబర్ ఆఫ్‌కామర్స్ (యుఎస్‌సిసి),కొలైషన్ ఆఫ్ సర్వీసెస్ ఇండిస్ట్రీస్ (సిఎస్ఐ) మరియు ప్ర ముఖ బైక్ కంపెనీ హార్లే డేవిడ్సన్ వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. ఏప్రిల్ 2న పరస్పర సుంకాల విధింపు ప్రకటనకు ముందు అమెరికా వాణిజ్య ప్రతినిధి (యుఎస్‌టిఆర్)కిఈ మేంకు వి జ్ఞప్తిచేశాయి.

## కార్యక్రమాలు రద్దు చేసుకుని అకస్మాత్తుగా ఢిల్లీకి కిషన్‌రెడ్డి..?



**న్యూఢిల్లీ,మార్చి,24:** కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నిన్న హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. నిజానికి నిన్నటి షెడ్యూలు ప్రకారం ఆ యన సికింద్రాబాద్‌లో సాయంత్రం జ రిగే బీహార్ దివస్‌లో పాల్గొనాల్సి ఉంది. దీ నిని రద్దు చేసుకుని వెంటనే ఢిల్లీ బయలుదేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం కోసం అధిష్ఠానం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఆయన హుటాహుటిన ఢిల్లీ వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, నేటి పార్లమెంటు సమావేశాల్లో మొదటి ప్రశ్నకు ఆయన సమాధానం ఇవ్వాల్సి ఉండటంతోనే కిషన్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఉగ్రవాదులు చొరబడే అవకాశం ఉంది, జాగ్రత్త..
## సముద్ర తీర ప్రజలకు రజనీకాంత్ హెచ్చరిక..




**చెన్నై,మార్చి,24:** ఉగ్రవాదుల చొరబాట్ల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ ఓ వీడియో ప్రకటన విడుదల చేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లోసమాచా రం ఇవ్వాలని కోరారు.ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారాచొరబడే అవ కాశం ఉందని పేర్కొన్నారు. మన దేశ కీర్తిని పాడు చేసేందుకు ఉగ్రవా దులు సముద్రమార్గం ద్వారాచొరబడి దారుణాలకు తెగబడతారని తెలిపా రు. 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను ఉదహరించారు.ప్రజల్లో అవగా హన కల్పించేందుకు సీఐఎస్ఎఫ్ జవాన్లు 100 మంది పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణం..



**హైదరాబాద్,మార్చి,24,తెలంగాణ పత్రిక** నిన్న ఎంఎంటీఎస్ రైలులో ఓ యువతిపై అత్యాచారయత్నం జరిగిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. అత్యాచాయత్నం నుంచి తనను తాను రక్షించుకునేందుకు ఓ యువతి ఎంఎంటీఎస్ రైలు నుంచి కిందకు దూకాల్సి వచ్చిందన్నారు.ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఘటనపై త్వరగా విచారణను పూర్తి చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కేటీఆర్ అభ్యర్థించారు. తెలంగాణ పోలీసులు, మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడా బాధితురాలికి అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. ఈ ఘటన రైల్వే పోలీసుల పరిధిలో ఉన్నప్పటికీ.. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు లాంటిది అని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించిన టీటీడీ



**హైదరాబాద్,మార్చి,24, తెలంగాణ పత్రిక:** తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సులను అనుమతించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తొలి రోజే పెద్ద ఎత్తున తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు అందాయి. ఆదివారం ఒక్క రోజే 90 మంది ప్రజా ప్రతినిధులు ఈ సిఫార్సు లేఖలను జారీ చేశారు. ఈ సిఫార్సు లేఖలను నిన్న అదనపు ఈవో కార్యాలయ అధికారులు స్వీకరించారు. వీరికి సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, తిరుమలలో శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను టీటీడీ అనుమతించలేదు. దీంతో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని ఏపీ ప్రభుత్వానికి ఆ ప్రాంత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు తరచుగా విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. దీంతో శ్రీవారి దర్శనం కోసం తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను స్వీకరించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది.

# ఖతార్ లో టెక్ మహీంద్రా ఉద్యోగి అరెస్ట్

### ఖతార్ లో భారతీయ సాఫ్ట్ వేర్ ఉద్యోగి అరెస్టు - అరెస్ట్ పై స్పందించిన స్పందించిన టెక్ మహీంద్రా
### సాయం కోసం వడోదర ఎంపీ హేమాంగ్ జోషిని సంప్రదించిన బాధితుడి తల్లి
### గుప్తాను విడిపించడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామన్న భారత విదేశాంగ శాఖ



**హైదరాబాద్,మార్చి,24,తెలంగాణ పత్రిక :** ఖతార్‌లో టెక్ మహీంద్రా సీనియర్ ఉద్యోగి అమిత్ గుప్తా అరెస్టయ్యారు. గుజరాత్‌కు చెందిన ఆయనను డేటా చౌర్యం కేసులో అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమిత్ గుప్తా అరెస్టుపై టెక్ మహీంద్రా గ్రూప్ స్పందించింది. తమ ఉద్యోగి కుటుంబానికి అండగా ఉంటామని, వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చింది. ఆయనను విడిపించడానికి రెండు దేశాల అధికారులతో చర్చలు జరుపుతున్నామని తెలిపింది. ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయం ఈ విషయంపై స్పందిస్తూ, అమిత్ గుప్తాను విడిపించడానికి అక్కడి అధికారులతో చర్చిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై దర్యాప్తు జరుగుతోందని, తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఈ కేసుకి అసలు కారణం ఏమిటనేది తెలియాల్సి ఉంది. దీనిపై అమిత్ గుప్తా తల్లి మాట్లాడుతూ, తన కుమారుడు నిర్దోషి అని, అన్యాయంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. సంస్థలో ఎవరైనా తప్పు చేసి ఉంటే, ఖతార్ – కువైట్ రీజియన్ హెడ్‌గా ఉన్నందున తన కుమారుడిని అరెస్టు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

## ప్రారంభోత్సవానికని పిలిచి.. వ్యభిచారం చేయాలని ఒత్తిడి..

### హైదరాబాద్‌లో బాలీవుడ్ నటిపై దాడి



**హైదరాబాద్,మార్చి,24,తెలంగాణ పత్రిక :** హైదరాబాద్‌లో బాలీవుడ్ నటిపై దాడి జరిగింది. షాప్ ప్రారంభోత్సవం కోస మని పిలిచి వ్యభిచారం చేయాలని బల వంతం చేయడంతో సదరు నటి నిరాకరి ంచింది. దీంతో నిందితులు దాడికి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. ముంబైలో ఉంటున్న బాలీవుడ్/టీవీ నటికి ఈ నెల 17న హైదరాబాద్‌కు చెందిన స్నేహితురాలు ఫోన్ చేసింది. ఇక్కడ ఓ షాప్ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించింది. విమాన చార్జీలు, పారి తోషికం ఇస్తారని చెప్పింది. దీంతో ఆమె ఈ నెల 18న హైదరాబాద్ చేరుకుంది. మాసబ్‌ట్యాంక్ శ్యామ్‌నగర్ కాలనీలోని అపార్ట్‌మెంట్‌లో ఆమెకు బస ఏర్పాటు చేశారు. అక్కడామెకు ఓ వృద్ధురాలు అవసరమైన వసతులు ఏర్పాటు చేసింది.

# యువతకు స్ఫూర్తి షహీద్ భగత్ సింగ్..!

## - సిద్దిపేటలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి నివాళి.!!



సిద్దిపేట, మార్చి 24 (తెలంగాణ పత్రిక): రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి... స్వతంత్రకాంక్షతో ఢిల్లీ నగర పురవీధుల్లో ఎర్రకాగితాలను ఎదజల్లుతూ ఇంక్విలాబ్ వర్ధిల్లాలి అనే నినాదాలతో దిక్కులుపిక్కటిల్లేలా గర్జిస్తూ.., దేశ స్వాతంత్ర్యం పార్లమెంటులో పొగబాంబులను విసిరి, 23ఏండ్ల వయస్సులోనే చిరునవ్వుతో ఉరికొయ్యలపై ఉయ్యాలలూగిన విప్లవ యువ కిశోరాలు షహీద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ లని, వారి స్ఫూర్తి, పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని డీటీఎఫ్, పీడీఎస్.యూ సంఘాల నాయకులు అన్నారు. భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ జి.సత్తయ్య, పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ , డిటీఎఫ్ జిల్లా బాధ్యులు భాకి చంద్రబాను మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, అణిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత తిప్పికొట్టాలని పిలు పునిచ్చారు. ప్రపంచ స్థాయిలో చేగువేరా, కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదులపై పోరాడి అమరులయ్యారని, అదే కోవలో భారత ఉపఖండంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినారని, భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా, భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తిని, పోరాట చైతన్యాన్ని నేటి యువత అందిపుచ్చుకోవాలని అన్నారు. యువత ప్రశ్నించకుండా వారి మెదళ్లపై సామ్రాజ్యా వాద విష సంస్కృతి, మద్యం, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుపదార్థాలను బలవంతంగా రుద్దారని అన్నారు. ఈ ప్రమాదం నుండి యువత బయటకు రావాలని అన్నారు, దేశంలో అన్నివర్గాల ప్రజలకు విద్య,వైద్యం, ఉపాధి కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీనివాస్, పీడీఎస్.యు జిల్లా అధ్యక్షులు దేవులపల్లి రమేష్, పిడీఎం జిల్లా కన్వీనర్ కొమ్ము దుర్గారాములు,పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షు కోటని తిరుపతి పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## - మున్సిపల్ కమీషనర్ నాగేందర్- మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి జ్ఞాపకార్థం




చేర్యాల, మార్చి 24, (తెలంగాణ పత్రిక): ప్రజలకు వేసవిలో కాలంలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని చేర్యాల మున్సిపల్ కమీషనర్ చుంచు నాగేందర్ అన్నారు. సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడి బజారులో మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి -రమాదేవిల జ్ఞాపకార్థం ఆయన మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా మున్సిపల్ కమిషనర్ నాగేందర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి-అనిత కుమారుడు నిమ్మ నిఖిల్ రెడ్డి కలిసి ప్రారంభించారు.కమిషనర్ నాగేందర్ మాట్లాడు తూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నిఖిల్ రెడ్డిని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయ మని పేర్కొన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని ప్రజలకు అందించాలని సూచించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన రోడ్డు మార్గం కావడంతో నిత్యం ప్రయా ణికుల రద్దీ ఉంటుందని, వేసవికాలంలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు యువజన నాయకుడు నిమ్మ నిఖిల్ రెడ్డి తెలిపారు. బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇంచార్జ్ పారునంది రాఘవేందర్



సదాశివపేట,మార్చి 24, (తెలంగాణ పత్రిక) ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ,యువకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి, సదాశివపేట 13వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి పారునంది రాఘవేందర్ సోమవారం నాడు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ ఎన్నికలలో 6 గారెంటీలు ఇవ్వడం జరిగింది. అవన్నీ కచ్చితంగా తప్ప కుండా అమలు చేయడం జరుగుతుందని ప్రజల అపోహాలు గురికా వద్దన్నారు. నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నాలుగు లక్షల వరకు రుణ సహాయం 60% శాతం నుంచి 80% సబ్సిడీ లభిస్తుందని, ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతుందని ఇట్టి పథకానికి నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు చివరి తేదీ ఏప్రిల్ 5 కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు,కులం,ఆదాయం ధ్రువ పత్రం ,తెల్లరేషన్ కార్డు,పాస్ ఫోటో, ఫోన్ నెంబర్, దరఖాస్తు పత్రాలతో అప్లై చేసుకోవాలన్నారు ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత మంత్రులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

# జర్నలిస్టు లకు ఉచితంగానే ఇండ్ల స్థలం పంపిణీ చేయాలి

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



కొత్తగూడెం ఆర్ సి మార్చి 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. గంగా హుస్సేన్ బస్తీలో గత నాలుగు రోజుల నుంచి. జర్నలిస్టుల ఆధ్వర్యంలో. జర్నలిస్టులకు ఉచితంగానే ఇండ్ల స్థలం పంపిణీ చేయాలని , జర్నలిజం వృత్తిలో నిత్యం ఆనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రజా సంక్షేమం కోసం , సమాజాన్ని మేల్కొలిపేలా వార్తలు రాస్తూ, చాలి చాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న జర్నలిస్టు లకు ఇండ్ల స్థలం కోసం కోట్ల రూపాయలు చెల్లించాలని చెప్పడం దుర్మార్గమన్నా రు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా అని ప్రశ్నించారు. సమాజ హితం కోసం పాటు పడుతున్న విలేకరులకు నగదు చెల్లించి స్థలం కొనుక్కోమని చెప్పడం దారుణమని ఇకనైనా ప్రభుత్వం జర్న లిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉచితంగా ఇండ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇంటిని సైతం మంజూరు చేయాలని, ఈ అంశంపై అసెంబ్లీ లో ప్రస్తావించేలా మా పార్టీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. జర్నలిస్టు ల శిబిరానికి హాజరై మద్దతు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్, నాయకులు జెల్లరపు శ్రీనివాస్, చింతల చెర్వు శ్రీనివాస్, పాల్వంచ మనదల అధ్యక్షుడు రాపాక రమేష్, గుంపుల మహేష్, లక్ష్మీ దేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోతు గాంధీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అను ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, మార్చి 24 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి పట్టణం, వేంసూరు రోడ్డులో అను ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయుకులు మహమ్మద్ కమల్ పాషా,మలిరెడ్డి మురళి రెడ్డి, పింగళి సామెలు, పట్టణం కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



పెనుబల్లి, మార్చి 24 (తెలంగాణ పత్రిక):బిసి ల చిరకాల వాంఛ విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బిసి లకు 42% రిజర్వేషన్ లు పెంపు పై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మరియు బిసి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పులాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో కల్లూరు, పెనుబల్లి ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు పెనుబల్లి మండలం ఎస్సి, బీసీ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. నిత్యం ప్రజల్లోనే నేను, నా భార్య ఎమ్మెల్యే మట్టా రాగమయి ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందిస్తాము అన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ యువతకు "రాజీవ్ యువ వికాసం " కార్పొరేషన్ ద్వారా 6 వేలు కోట్ల రూపాయలు తో చేయూత త్వరలో అందుతుంది అని తెలిపారు.

# అర్హులైన యువ జంటలకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింప చేయాలి

## భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 24 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించి అనంతరం వారు మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డులకు అర్హులై ఉండి రేషన్ కార్డులు పొందని యువ జంటలకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింపచేయాలని, ఆయన కోరుతూ వినతిపత్రం అందించడం జరిగినది, అని ఆయన అన్నారు గతంలో జిల్లా వ్యాప్తంగా ఉమ్మడి కార్డులో ఉన్న పేర్లను తొలగించండి, కొత్త రేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, పెళ్లయిన ప్రతి ఒక్కరు ఉమ్మడి రేషన్ కార్డు నుంచి పేర్లు తొలగించుకొని కొత్త కార్డు కోసం అప్లై చేసుకుని ఎదురుచూస్తున్న జంటలు ఎంతో మంది ఉన్నారు, ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ అనే పథకం ద్వారా రేషన్ కార్డులు ఉన్నవారే అర్హులు రేషన్ కార్డు లేని వారు అనర్హులు అనడంతో నీసహాయ స్థితిలో ఎన్నో జంటలు ఉన్నాయి, కావున తక్షణమే జిల్లా వ్యాప్తంగా పెళ్లైన ప్రతి జంటకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింప చేయాలని, కోరుతూ ఆయన కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వటం జరిగిందని తెలియజేశారు,

# పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు చెల్లించాలని ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన ఐ ఎఫ్ టీ యు



కొత్తగూడెం టౌన్ మార్చి 24 ( తెలంగాణ పత్రిక): గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని విడుదల చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఈరోజు ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ గారికి డిపిఓ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో గ్రామపంచాయతీ వర్కర్లు అర్థ ఆకలితో అలమటిస్తున్నారని పరీక్షలు కావడంతో పిల్లల ఫీజులు కట్టాలని స్కూల్స్ ఒత్తిడి చేస్తున్నాయని వారన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వర్కర్ల సమయపాలన కూడా మార్చాలని ఎండలు ఎక్కువ కావడంతో పని చేయలేక అలసిపోతున్నారని సమయపాలన మార్చాలని వారు కోరారు. అనంతరం డిపిఓ జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ ఈ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని ఇది మా దృష్టిలో కూడా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సామెల్, రామ్ శెట్టి నరసింహారావు,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ లు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని. ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసినబిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు,కొట్టి వెంకటేశ్వరరావు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. కలెక్టర్ కార్యాలయంలో. ప్రజావాణి కార్యక్రమంలో. వినతిపత్రం అందజేసిన. బిఆర్ఎస్ నాయకుల బృందం. మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు, ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరుగుతున్న గ్రీవెన్స్ డే లో కొత్తగూడెం జర్నలిస్టులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గంగా భిషాన్ బస్తి వద్ద కేటాయించిన 10 ఎకరాల 18 గుంటల భూమిని జర్నలిస్టులకు ఇచ్చుట కొరకు ఇప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ లోని అధికారులు 2.30 కోట్లు చెల్లించాలని లేనియెడల జర్నలిస్టులకు భూమిని ఇవ్వడం జరగదని చెప్పడంతో కొత్తగూడెం బి ఆర్ఎస్ నాయకులు జర్నలిస్టులకు భూమిని ఉచితంగా ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు , కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ , ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ కుమార్, బొందుగుల శ్రీధర్, కరాటే శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, మాజీ వార్డ్ మెంబర్లు పొదిలి వెంకటాచలం చిన్న, గోనె కాదన్నా సురేష్, బిఆర్ఎస్ నాయకులు రాజవరపు మురళి, తంబళ్ల శ్రీను, గడ్డి గుట్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

## - జగన్నాథపురం హైస్కూల్ కు లైబ్రరీ పుస్తకాలు అందజేసిన-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మార్చి 24 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధి లోని. జగన్నాథపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎన్ఆర్ఐ. వాసవి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కు చెందిన (పుస్తక మిత్ర)లి వారి ఆధ్వర్యంలో,పాఠశాల ఉపాధ్యురాలు దుర్గా శైలజ,విజ్ఞప్తి మేరకు,40 వేల రూపాయల విలువ గల పుస్తకాలనులి,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు. చేతుల మీదగా పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలు ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో,ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం ,బాల్య, ఉపాధ్యాయులు భవాని దేవి, పాపారావు, మాధవి, మని, కావూరి శ్రీనివాసరావు, దుర్గా శైలజ, వెంకటరెడ్డి, వెబ్కాతమ్మ, అరుణ, రాణి వేదకుమారి, సత్యవతి, గంగ, మాజీ జడ్పీటీసీ,సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, గ్రామ పెద్దలు కోండం పుల్లయ్య, బండపల్లి వెంకటరమణ, బాదార్ల జోషి, బానోత్ బాలాజీ, కుమార్. తదితరులుహాపాల్గొన్నారు.

# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థకు ట్రంప్ చికిత్స!

ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక, అమెరికా నాయకత్వంలో నడుస్తున్న ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మొత్తంగా వ్యవస్థీకృత మార్పులకు లోనవుతోంది. దీనికి చోదకశక్తి అంతర్గతంగానే పని చేస్తోంది. గతంలో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు 'మహా మాంద్యం' ఏర్పడినప్పుడు 'న్యూ డీల్'ను ప్రకటించారు. 1970 దశకంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పినప్పుడు నయా ఉదారవాద విధానాలను ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. దానికి స్పందనగా ట్రంప్ నాయకత్వంలో ఈ మార్పులు జరుగుతున్నాయి.ఆర్థిక రంగంలో ట్రంప్ ప్రభుత్వం ప్రధానంగా ప్రవేశ పెడుతున్న మార్పులు అయిదు విధాలుగా ఉన్నాయి. వాటిలో మొదటిది: అధిక దిగుమతి సుంకాలను విధించడం. బైటకు తరలిపోయిన పరిశ్రమలను తిరిగి అమెరికాకు రప్పించడానికి, తద్వారా అక్కడ ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సుంకాల పెంపు చేపట్టినట్టు చెప్పి సమర్థించుకుంటున్నారు. దేశ భద్రతకు సైతం ఈ విధానం అవసరం అంటూ చెప్తున్నారు. అయితే, ఈ విషయంలో లోతుగా, ముందుచూపుతో వ్యవహరిస్తున్నట్టు తోచదు. ఈ విధానం అమలు విషయంలో ఊగిసలాటలు కూడా కనిపిస్తున్నాయి. చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టగల దేశాలకు తరలిపోయిన సరుకుల ఉత్పత్తి పరిశ్రమలు ఏ మేరకు వెనక్కి వస్తాయన్నది ప్రశ్నార్థకమే. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం దిగుమతి సుంకం విధించారు. తర్వాత వెనక్కి తగ్గారు. కొంత జాగు తర్వాత తిరిగి సుంకం విధించారు. చైనాపై విధించే సుంకాలను పెంచారు. కార్లు, ఇతర వాహనాలు, స్టీల్, అల్యూమినియం తదితర ఉత్పత్తుల మీద కూడా సుంకాలను ప్రకటించారు. దానికి ప్రతిస్పందనగా అమెరికాతో వాణిజ్యం నడిపే దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలను ప్రకటిస్తున్నాయి. రెండవ మార్పు: బడా పెట్టుబడిదారులు అమెరికన్ రాజ్య వ్యవస్థను స్వాధీనం చేసుకోవడం. ఇంతవరకూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వంటి నియంత్రణ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా ఉన్నాయి. గతంలో ఎస్ఇసి క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పగ్గాలు వేయడానికి ప్రయత్నించింది. అమెజాన్, మెటా వంటి గుత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫాం సంస్థలను అదుపు చేయడానికి ఎఫ్‌టిసి ప్రయత్నించింది. ఇప్పుడు ఈ స్వతంత్ర సంస్థలను అమెరికన్ అధ్యక్షుడి శ్వేతసౌధానికి జవాబుదారీగా వ్యవహరించేలా వాటి ప్రతిపత్తిని మార్చివేశారు. బడా పెట్టుబడులు యథేచ్ఛగా దోచుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు అమెరికా లోని అగ్రశ్రేణి బడా వ్యాపారవేత్తలందరూ ట్రంప్ వెనుక మోహరించి వున్నారు. ట్రంప్‌కు చెందిన విధాన రూపకల్పన వేదికలలో సైతం వారు ప్రవేశించారు. వారందరిలోకీ చెప్పుకోదగ్గవాడు ఎలన్ మస్క్. ఎక్స్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు, టెస్లా అనే వాహన తయారీ సంస్థకు అతడు అధిపతి. ఇప్పుడు ఎలన్ మస్క్ నేతృత్వంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంచే ఒక శాఖను ఏర్పరిచాడు ట్రంప్. అదే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ. దీనికి 50 బిలియన్ల డాలర్లు కేటాయించాడు. ప్రభుత్వానికి చెందిన ఏ విభాగమైనా ఈ డిఓజిఇ కి జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. మూడవ మార్పు: అమెరికాతో వాణిజ్య పరంగా, దౌత్య పరంగా సంబంధాలు నెరపే దేశాల నుండి తమకు కావలసిన వ్యూహాత్మకమైన భూభాగాలను, సహజ వనరులను, ఇతర సదుపాయాలను ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. గ్రీన్‌లాండ్, పనామా కాలువ, గాజా భూభాగం తనకే స్వంతం అని ప్రకటించాడు. అదే సమయంలో ఆ యా మిత్ర దేశాలకు అందిస్తూ వచ్చిన ఆర్థిక, సైనిక సహాయాలకు కోత పెడుతున్నాడు. నాలుగవది: ఉక్రెయిన్‌లో గాని, గ్రీన్‌లాండ్‌లో గాని, ఇతర దేశాలలో గాని ఉన్న కీలకమైన ఖనిజాలను తమకు కేటాయించాలని బెదిరిస్తున్నాడు. తర్వాత అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడేలా లేడు. ఐదవది: ప్రపంచ రాజకీయాలన్నీ అమెరికా చుట్టూ మాత్రమే తిరిగేలా చేయడానికి రష్యాతో మళ్ళీ సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. యూరప్ దేశాలతో సంబంధాలలో కూడా మార్పులు చేస్తున్నాడు. రష్యాతో సంబంధాలు మెరుగుపడితే ఆ దేశంలో లభించే ముడిసరుకులను అమెరికా పొందగలుగుతుంది. అమెరికాతో యూరప్ దేశాలు వ్యాపార సంబంధాలను కొనసాగిస్తాయి కాని వాటి రక్షణ బాధ్యత నుండి అమెరికా వైదొలగుతుంది. %-% ఇదీ ట్రంప్ విధానం. ట్రంప్ ఎత్తుగడల లక్ష్యం ఏమిటి? ట్రంప్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించిన శ్వేత కార్మికులకు ఏదో ఒరగబోతోందన్న అభిప్రాయాన్ని కలిగించడం. అమెరికాకు మళ్ళీ పరిశ్రమలు తిరిగి వచ్చేస్తే వాటిలో తమకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు వారిలో కలిగించడం. ముఖ్యంగా అత్యంత సంపన్నుల ప్రయోజనాల కన్నా ట్రంప్ తమ ప్రయోజనాలను కాపాడేందుకే అధిక ప్రాధాన్యతనిస్తున్నాడన్న భ్రమలు వారిలో కలిగించడం ఒక లక్ష్యం. బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్యాన్ని తిరిగి బలంగా నెలకొల్పాలన్నది మరో లక్ష్యం. అయితే ఈ లక్ష్యాలు ఏమేరకు నెరవేరతాయి? 1970 దశకం తర్వాత అమలు చేసిన నయా ఉదారవాద విధానాలు ద్రవ్య పెట్టుబడిపై నియంత్రణలను ఎత్తివేశాయి. రుణాల మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి వైపు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పాత్ర మారిపోయింది. అట్టడుగు తరగతుల సంక్షేమం కోసం నిలబడి, అందుకోసం సంపన్నులను నియంత్రించే విధానాలకు బదులు దానికి రివర్స్‌గా దిగువ తరగతుల నుండి సంపదను కొల్లగొట్టి సంపన్నుల వద్ద సంపద మరింతగా కేంద్రీకరించబడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయితే ఈ విధంగా సంపదను నిరవధికంగా కేంద్రీకరించడం అనేది ఎంతోకాలం పాటు కొనసాగించడం అసాధ్యం. ఈ విషయాన్ని 2008లో బద్దలైన సంక్షోభం తేటతెల్లం చేసింది. 1960 దశకం నుండి రెండు దశాబ్దాలపాటు పెట్టుబడిదారీ విధానానికి 'స్వర్ణయుగం' నడిచింది. ఆర్థిక వృద్ధి, కనీస స్థాయిలో ద్రవ్యోల్బణం, ఎక్కువ మోతాదులో ఉపాధి కల్పన, సంక్షేమ రాజ్యం అన్నీ ఆ కాలంలో సాధ్యపడ్డాయి. కాని నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా అవన్నీ అదృశ్యమయ్యాయి. అందుచేత పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను సమర్థించుకోవడం రాజకీయంగా పాత పద్ధతులలో సాధ్యపడడం లేదు. 'అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా చేద్దాం' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అని ట్రంప్ ఇచ్చిన నినాదం అతగాడి వెనుక ఉన్న అమెరికన్ పెట్టుబడిదారుల కోసమే. అగ్రస్థానంలో నిలపాలన్నదే ఆ నినాదం లక్ష్యం. అందుకోసమే ట్రంప్, అతని సహచరులు అమెరికన్ రాజ్య వ్యవస్థను చేజిక్కించుకుని అతి కొద్దిగా ఉన్న 'సూపర్ రిచ'కి మరింత సంపదను కట్టబెట్టే పనిలో ఉన్నారు. తక్కిన ప్రపంచం నుండి వనరులను చేజిక్కించుకుని తద్వారా అతి కొద్దిమంది సూపర్ రిచ్ వద్ద సంపదలను మరింతగా కేంద్రీకరించి, ఈ క్రమంలో అమెరికాలో ఉన్న కార్మిక వర్గానికి కొంత వరకూ విదిలిస్తే సరిపోతుందన్న దృష్టితో వాళ్ళు ఉన్నారు. ఈ పరిస్థితి సామ్రాజ్యవాద దేశాల మధ్య నెలకొన్న సంబంధాలలో మార్పుకు దారితీస్తోంది. గతంలో రెండు సార్లు ప్రపంచయుద్ధాలకు దారి తీసిన విధంగా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ఈ సారి పరిణమించకపోవచ్చు. ఆ సామ్రాజ్యవాద దేశాలలో ఒక ఆధిపత్య దేశం తన స్వార్థం కోసం తక్కిన సామ్రాజ్యవాద మిత్రులను సైతం తొక్కిపెట్టడానికి తయారౌతోంది. అందుకోసం తన మాజీ శత్రువులతో సైతం చేతులు కలిపేందుకు సిద్ధపడుతోంది.

## సామ్రాజ్యవాద,మతోన్మాద వ్యతిరేక పోరాటమే

# భగత్ సింగ్‌కి ఘనమైన నివాళి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు-భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా లౌకిక సందేశ్ ర్యాలీ




కొత్తగూడెం టౌన్ మార్చి 24 ( తెలంగాణ పత్రిక): సామ్రాజ్యవాదానికి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ రాజగురు సుకుదేవ్ లకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. భారత స్వాతంత్ర సమరయోధులు విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నాడు స్థానిక పాత డిపో నుండి రైల్వే స్టేషన్ వరకు లౌకిక సందేశ్ ర్యాలీని నిర్వహించారు

అనంతరం రైల్వే స్టేషన్ వద్ద జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ భారతదేశ యువతను మేల్కొల్పడంలో భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ మిత్రుల త్యాగం చాలా విలువైనదని కొనియాడారు. మాతృదేశం కోసం చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికంబమెక్కి భారత జాతీయ ఉద్యమానికి దశా దిశా నిర్దేశం చేసిన గొప్ప విప్లవకారులని అన్నారు. బ్రిటిష్ వలస పాలన నుండి మాతృదేశాన్ని విముక్తి చేయడానికి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు స్వాతంత్రం అందించడం కోసం బలిదానాలు గావించబడ్డారని తెలిపారు. ఈ దేశానికి స్వాతంత్రం రావడం అంటే కేవలం అధికార మార్పిడి రాజకీయ అధికార మాత్రమే కాదని దీని వలన స్వాతంత్ర ఫలాలు పేదలకు దక్కవని అన్నారు. ప్రజలందరికీ సామాజిక ఆర్థిక స్వాతంత్రం వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్రమని భగత్ సింగ్ ప్రకటించాడని అన్నారు. భగత్ సింగ్ కలలుగన్న ఆర్థిక సామాజిక స్వాతంత్రం నేటికీ మన భారతదేశానికి దక్కలేదని ధనవంతులు శతకోటీశ్వరులుగా ఎదుగుతుంటే పేదవాడు మరింత పేదవాడుగా కునారిల్లి పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ సామాజిక నిచివేత కూడా సమాజంలో కొనసాగుతుందని అన్నారు.

అందుకని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ఈ దేశానికి సోషలిజమే ప్రత్యామ్నాయంగా వెలుగెత్తి చాటుతూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ మతసామరస్యం కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి వ్యతిరేకంగా జాతి సంపదను కాపాడుకోవడానికి భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ స్ఫూర్తితో మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ వాంకుడోత్ కోబల్ అమర్ సింగ్ సందకురి లక్ష్మి నందిపాటి రమేష్ జయశ్రీ విజయగిరి శ్రీనివాస్ కే హెచ్ ప్రసాద్ ఎన్ఎస్ రాజు సక్రం పద్మ రమ బాలకృష్ణ రాములు రఘు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం70 కోట్లు ఖర్చు చేసి ఇస్తున్న ఇఫ్తార్ దావత్ లను విరమించుకొని ముస్లిం చిరు వ్యాపారులను ఆదుకోవాలి

### పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ , తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహమాన్ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 24 మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఈ ఏడాది రంజాన్ మాసంలో ప్రభుత్వం ఇచ్చే" ఇఫ్తార్ దావతులకు"70 కోట్ల రూపాయలు కేటాయించినట్టు తెలుస్తోంది. తెలంగాణలోని ఏ ముస్లిం కూడా ఇఫ్తార్ దావత్ కావాలని అడగలేదు. ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో నడుస్తున్న ప్రభుత్వానికి ఈ70కోట్ల ఖర్చు అవసరం లేదు. అనవసరమైన ఖర్చుతో మా ముస్లింలకు దావత్ వద్దంటూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని ముస్లిం సంఘాలు విజ్ఞప్తి చేస్తున్న, ప్రతిఘటిస్తున్న ప్రభుత్వం వినకుండా,ఈ 70 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముంది? గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా మా పాలన ఉంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం "ఇఫ్తార్ దావత్ ల పేరుట వృధా ఖర్చు చేసినట్టుఈ ప్రభుత్వం కూడా ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సిన" అవసరం లేదు. ఈ 70 కోట్లతో ఒక్కొక్కపేద ముస్లిం చిరువీధి వ్యాపారులకు ఆర్థికంగా స్వ యం ఉపా ధి కొరకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసిన కొన్ని వేల మంది మంది జీవితాలు బాగుపడతాయి. ఇఫ్తార్ పార్టీలతో ముస్లింలకు ఒరిగేదిఏమీలేదు. ప్రభుత్వం అనవసరమైన ఖర్చు తగ్గించుకుంటే బాగుంటుంది. ప్రభుత్వం పునరాలోచించి "ఇఫ్తార్ దావత్‌కు కేటాయించిన ధనాన్ని ప్రయోజక కార్యక్రమాలకు,లేదా ముస్లిం నిరుద్యోగయువతి యువ కులకు ఆర్థిక సహాయానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

## స్పీకర్ చారిత్రాత్మక నిర్ణయానికి

# పునాది వేయ్యాలి.. -పసుపులేటి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 24ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయాన్ని త్వరగా వెల్లడించాలనీ, సుప్రీం కోర్టు ఆదేశాలను గౌరవించి,తెలంగాణ ప్రజలు దేవాలయంగా భావించే రాష్ట్ర శాసనసభకి స్పీకర్ గ ఉన్న గడ్డం ప్రసాద్ రాజ్యాంగ విలువలు పాటించి, పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేసి తమ చారిత్రాత్మక నిర్ణయాన్నీ భవిష్యత్ తరాలకు పునాది వేయ్యాలనీ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... పార్టీ ఫిరాయింపులకు తాను వ్యతిరేకం అన్న స్పీకర్ తన బహిరంగ వ్యాఖ్యలకు కట్టుబడి, రాజ్యాంగ విలువలకు గౌరవమివ్వాలని, తన తీర్పు రేపటి చరిత్ర కు శ్రీకారం చుట్టాలని, గౌరవ సభలో ప్రజలు దేవాలయంగా కొలిచే శాసనసభలో ఈ తీర్పు నివ్వాలని ఆయన కోరారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు ఈ నెల 22 లోపు ఈ అంశంపై స్పందించాలని స్పీకర్‌కు నోటీసులు జారి చేసినా స్పీకర్ నుండి ఎటువంటి స్పందన లేకపోవడం, నిండు సభలో ప్రభుత్వం పై తెలంగాణ ప్రజలు పడుతున్న గోసని , ప్రశ్నిస్తున్న శాసన సభ్యులను సస్పెండ్ చేసే వాటిపై ఉన్న అధికారం, ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకొనేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారాని , ఇటీవల కేరళ హైకోర్టు కూడా పార్టీ ఫిరాయింపులపై స్పందిస్తూ..పార్టీ మారాలనుకునే ఎమ్మెల్యేలు రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లాలని సూచించింది. ఇవన్నీ నిశితంగా గమనిస్తే..తెలంగాణలో 10 స్థానాలకు ఉప ఎన్నిక రావడం ఖాయామన్నవిషయం స్పష్టమవుతుందని , ఇక రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ కి గడ్డు కాలమే ఎదురైతుందిఅని తెలిసే ఈ నిర్ణయాన్ని తాత్సారం చేసున్నారని , అయన అన్నారు, ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ లంకెపల్లి నాగార్జున, బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుద్య శ్రీను నాయక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నేరేడుచర్ల చర్ల పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రాజేష్, బి. ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరి రాములు,మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఏటూరునాగారం(ములుగు) మార్చి24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ల ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మద్దుకూరి కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజున వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై అతని కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారి టీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మాజీ జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు అప్సర్ పాషా,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, మాజీ వార్డ్ మెంబెర్స్ పడిదాల హన్మంత్, కందుకూరి రతన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి....



మంగపేట,మార్చి24 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు ఈరోజు మంగపేట మండల రాజుపేట గ్రామం లో ఇటీవల రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క చొరవ తో మంగపేట మండలం కు 3.60 (మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు ) మంజూరు అవ్వగా రాజుపేట గ్రామానికి 25 లక్షల రూపాయల గ్రాంట్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ కార్యక్రమం లో.జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ధార్మిక చింతనకు వెల్లివిరిసే ఆధ్యాత్మిక పరిమళాలు కఠిన నియమనిష్టలతో ఉపవాస దీక్షలు





కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. మైనార్టీ భవన్ నందు. రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి. ఆధ్వర్యంలోఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం మైనార్టీ నాయకులు జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖమర్,,రంజాన్ అలీ, ఏ డబ్ల్యు ఎస్, అధ్యక్షులు,అమీర్ ఖాద్రి,షామీవుద్దిన్, సోషల్ ఆర్గనైజర్ ఎండి,అన్వర్, సయ్యద్ పైజుద్దీన్,ఎండి ఫరీద్, బాబు జాని ఖాన్, హుస్సేన్, సయ్యద్ తాజుద్దీన్, యాకుబ్ ఖాద్రి,ఎండి హమీద్,ఎండి జమాల్, తదితరులు పాల్గొన్నారు.


## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్



పినపాక,, మార్చి 24(తెలంగాణ పత్రిక) పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం పినపాక తహసీల్దార్ అద్దంకి నరేష్ పరిశీలించారు.

పరీక్షా గదులను తనిఖీ చేశారు. గదులలో వెంటిలేషన్, తాగు నీటి వసతి చక్కగా ఉండే విధంగా నిర్వాహకులు శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను సెంటర్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు విస్తృత ఏర్పాట్లు చేపట్టండి -అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం ఆర్‌సి మార్చి 24 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం: రంజాన్ పండుగ సందర్భంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సంబంధిత అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న అయన మున్సిపల్, పోలిసు, పంచాయతి రాజ్ శాఖల సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులకు సోమవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ సందర్భంగా మజీదులు, బస్తీలు, గ్రామాల్లో ఇఫ్తార్ విందులు, ప్రేత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయని ఈ ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టాలని, విధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గాలు, మజీదులు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. పండుగ రోజు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు వద్ద జరిగే ప్రార్థనల సందర్భంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పండుగ ఉత్సవాలు ప్రశాంతగా జరిగేలా చర్యలు తీసుకోవాల ఆదేశించారు.

# క్వింటాలకు 500 రూపాయల బోనస్ సద్వినియోగం చేసుకోవాలి

## - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన...మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి -జిల్లాకు 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- ధాన్యం కొనుగోలుకు ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 24:ధాన్యం కొనుగోలులో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రైతులు రబీ ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి తేమను పరీక్షించుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందని, అంతేకాక సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం సేకరణ, కొనుగోలులో రైతులు, పిఎసిఎస్ లు, ఐకెపి కేంద్రాలు ప్రభుత్వానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రబి లో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అవసరమైతే ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు ,ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని, తాటి మట్టలతో నీడను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు న్యాయంగా వ్యాపారం చేయాలని, తప్పులు చేయవద్దని, తేమ పేరుతో అనవసరంగా రైతులను ఇబ్బందులు చేయవద్దని,లేదంటే తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుండి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, గతంలో ధాన్యం రీసైకిలింగ్ అయ్యే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏ ఎం ఆర్ పి ఉదయ సముద్రం ద్వారా సాగు నీరు అందించామని, దీనివల్ల ఈ సంవత్సరం లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని, శ్రీశైలం హైడెల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్ఆర్పి నుండి నీరు తీసుకురానున్నామని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల పూర్తి చేయడం ద్వారా మర్రిగూడెం చెరువుకు నీళ్లు ఇస్తామని, కాలువల ద్వారా నీరు అందించేందుకు భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి, మునుగోడులో రానున్న మూడు, నాలుగు నెలల్లో కాలువలు పూర్తయితే లక్ష ఎకరాలకు నీరు రానుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తి చేస్తామని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యాన్ని ధృవీకరించాలని ,దొడ్డు,సన్న ధాన్యాన్ని వేరువేరుగా నింపాలని, ధాన్యం కొనుగోలుకు ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ స్క్వాడ్స్ ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి రెండు సీజన్లకు సాగునీరు అందించడం వలన లక్ష ఎకరాలయకట్టు పెరిగిందని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే కోనుగోలు కేంద్రాలు పెంచుతామన్నారు. గత సంవత్సరం సన్న బియ్యం 45 వేల మెట్రిక్ టన్నుల దాన్యం పండించిన రైతులకు 22 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువమంది సన్న ధాన్యం పండించడంపై దృష్టి సారించాలన్నారు.డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి హరీష్, తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డిసిఓ. పత్యా నాయక్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి పర్యటనలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 24 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. జుడియో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు, ఊకంటి గోపాల్ రావు లతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## నాలుగు మండలాల్లో నిలిచిన మిషన్ భగీరథ నీరు



కల్లూరు, మార్చి 24 (తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని పుల్లయ్య బంజరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద పెద్దబోయిన నరసింహారావు రైతు పొలంలో బారీ ఎత్తున పైపు పగిలి 700 ఎమ్. ఎమ్. బీడబ్ల్యుఎస్సి పైపు లైన్ పగిలి సుమారుగా నాలుగు మండలాలకు మిషన్ భగీరథ నీరు లిచిపోయాయి. నీరు నిలిచిపోయిన మండలాలు తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు ఇప్పటికే మిషన్ భగీరథ డీఈ , ఏఈ మరియు ఎల్ అండ్ టి కంపేనీ మేనేజర్ టి ఎల్ కె రెడ్డి పర్యవేక్షణలో సిబ్బంధి పూర్తి స్థాయిలో శ్రమిస్తున్నారని అక్కడ గ్రామస్తులు తెలిపారు. ఏది ఏమైనా ఇవ్వాళ రేపట్లో పూర్తి స్థాయిలో మరమ్మత్తులు అవుతాయని వెను వెంటనే నీళ్లు విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

## ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 24 వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2,దేవాదాయ శాఖ,సంక్షేమ , లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన హరీశ్ రావు

నంగునూరు, మార్చి 24 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గణపురం గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరెడ్ల లక్ష్మారెడ్డి, పద్మ దంపతుల పెద్ద కుమారుడు కరెడ్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి, రోహిణిలకు ఈ నెల ఆరవ తేదీన వివాహం జరిగింది. వివాహానికి హాజరు కాలేకపోయిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం రాత్రి ప్రత్యేకంగా కరెడ్ల లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్ళి వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, అల్లూరి విజయేందర్ రెడ్డి, నంగునూరు పీఏసీఎస్ఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, రంగు రాజు గౌడ్, పబ్బతి రాజిరెడ్డి, వేణు చక్రవర్తి, గోనెపల్లి సిద్దేశ్వర గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఇస్కాన్ సదాశివపేట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన గీతా ప్రవచనం

### -1500 మంది భక్తుల సందడి





సదాశివపేట, మార్చి 24, (తెలంగాణ పత్రిక) ఇస్కాన్ సదాశివపేట ఆధ్వర్యంలో నిర్వహించిన గీతా ప్రవచనం కార్యక్రమం అత్యద్భుత విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమానికి 1,500 మందికి పైగా భక్తులు హాజరై భగవద్గీత గీతామృతాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమానికి శ్రీమన్ ప్రణవానంద ప్రభుజీ వక్తగా హాజరై భగవద్గీత మహత్యాన్ని, ధార్మిక జీవన విధానాన్ని విశదీకరించారు. అలాగే, ఇస్కాన్ సదాశివపేట అధ్యక్షులు శ్రీమాన్ శ్రీరామ్ ప్రభుజీ హాజరై, సమాజ పరిమార్ధానికి ఆధ్యాత్మికత ఎంతో అవసరమని భక్తులకు బోధించారు. ఈ గీతా ప్రవచన కార్యక్రమంలో ఇస్కాన్ సదాశివపేట ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. భక్తి వేదాంత యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో "18 అధ్యాయాలు %-% 18 సెషన్లు" పూర్తి గీతా కోర్సు మార్చి 29, 2025 నుండి ప్రారంభమవుతుంది. ఈ కోర్సులో భాగంగా: భగవద్గీతలోని 18 అధ్యాయాల పూర్తి వివరణ ఆచార్యుల ద్వారా స్పష్టమైన దివ్య బోధనలు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు: ఈ మహోన్నత కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కింది నిర్వాహకులు కీలక పాత్ర పోషించారు: ప్రధాన నిర్వాహకుడు: ప్రవీణ్ (బొంబాయి జిరాక్స్ – ఆప్టికల్స్) వేణుగోపాల్ (సత్యసాయి ఫర్టిలైజర్స్) మెట్టు రామకృష్ణ (మురళీకృష్ణ ఇంజనీరింగ్ వర్క్స్) అభిరామ్, శివ రామ్ కృష్ణ, రాఘవేంద్ర యాదవ్ పట్లొల్ల కృష్ణ, శ్రవణ్ వీరి నిబద్ధత, కృషి వల్లే ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భక్తులు సత్సంగం, కీర్తన, ప్రవచనం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. సదాశివపేటలో ఇస్కాన్ నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాల ప్రభావం వృద్ధి చెందుతున్నదనికి ఈ భారీ హాజరు ఒక నిదర్శనం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్నీ శాఖల భక్తులకు, స్వచ్ఛంద సేవకులకు, ప్రధాన నిర్వాహకులకు ఇస్కాన్ సదాశివపేట టీమ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి నాలుగురోజుల జైలుశిక్ష

### - 11 మందికి రూ. 6,600 జరిమానా - గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి

గజ్వేల్ టౌన్, మార్చి 24,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మందికి రూ. 6,600 వేల జరిమానాతో పాటు ఒక వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష పడినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు. గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 11మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని, బ్రీత్ ఎనలైజర్తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి రూ. 6,600వేల జరిమాన, ఒక వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆయన పేర్కొన్నారు. జైలు శిక్ష పడిన వారి వివరాలు పంగ చంద్రయ్య తండ్రి యెల్లయ్య, గ్రామం బయ్యారం, మండలం గజ్వేల్ గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.




## చెరువుల పునరుద్దరణలో సెహగల్ ఫౌండేషన్





వెల్దుర్తి, మార్చి 24, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దామరంచ గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టింది. చెరువుల పునరుద్ధరణలో భాగంగా పేరుకుపోయిన మట్టి, పూటికను తీసి రైతుల పొలాల్లోకి తరలిస్తున్నారు. నల్ల మట్టి రైతుల పొలాలకు తరలించడం ద్వారా భూసారం పెరిగి రైతుకు లాభం చేకూరుతుందని, మరోవైపు మట్టిని రోడ్డు నిర్మాణానికి ఉపయోగిస్తున్నారు. అటు చెరువుల పునరుద్ధరణ ఇటు, రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. మరోవైపు చెరువుల పునరుద్ధరణలో భాగంగా కట్ట వెడల్పు పనులను చేపట్టారు. రైతుల పంటల రక్షణ కోసం చర్యలు చేపడుతున్నట్టు వారు తెలిపారు. చెరువులను 20వేల మిలియన్ లీటర్ల నీటి సామర్థ్యానికి పెంపొందిస్తున్నట్టు సెహగల్ ఫౌండేషన్ సంస్థ అధికారులు తెలిపారు.

## విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం



నంగునూరు, మార్చి 24 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల సమావేశం ఆదివారం జరిగింది. రెండు దశాబ్దాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని కుటుంబ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరూ సంతోషంగా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చిలుకల వెంకట్ రెడ్డి, బెదురు నర్సింలు, గంధం పరమేశ్వర్ రెడ్డి, గంపల భిక్షపతి, కత్తుల భాస్కర్ రెడ్డి, బొల్లు తిరుపతి, యంజాల రమేశ్, డాకూరి మహేందర్ రెడ్డి, గజ్జెల మధు, పి.పర్శరాములు, బండి రమేశ్ బాబు, బండి స్వప్న, జక్కుల సంపత్, జి.శ్యామల, బొల్లు సంజీవ్ కుమార్, కె.శ్రీశైలం, పరకాల వేణు, అరుణ, కె.స్వప్న, పి.స్వప్న, కె.శ్యామల, భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.25వేల విరాళం




నంగునూరు, మార్చి 24(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో మాదిగ కమ్యూనిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి యువ నాయకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.25 వేల విరాళం అందించారు. ఈ మేరకు సోమవారం మాదిగ కమ్యూనిటీ నేతలకు విరాళం అందించారు. విరాళం అందించిన రాజేశ్వర్ రెడ్డికి మాదిగ కమ్యూనిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి బాలరాజు, దేవులపల్లి బిక్షపతి, భూమయ్య, బాలయ్య, కనకరాజు, మహేందర్, చంద్రయ్య, రాజేల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు నింపి... రైతులను ఆదుకోండి.!

### - అసెంబ్లీలో జనగామ ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, మార్చి 24 (తెలంగాణ పత్రిక): తపాస్ పల్లి రిజర్వాయర్ కి దేవాదుల నుండి వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సోమవారం జరిగిన అసెంబ్లీలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా మల్లన్న సాగర్ నుండి నీటిని తపాస్ పల్లికి విడుదల చేయడానికి కాలువ పనులను కూడా చేపట్టి తపాస్ పల్లి ఆయకట్ట కింద ఉన్నటువంటి గ్రామాలను సస్యశ్యామలం చేయాలని కోరారు. చేర్యాల లోని సమీకృత కార్యాలయాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే చేర్యాల ఆసుపత్రులలో కావాల్సిన పరికరాలను తొందరగా అందుబాటులోకి తేవాలని, సిటీ స్కాన్ అందుబాటులోకి తేవాలన్నారు.



# ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం పంపిణీ

**- హుజూర్నగర్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యమాన్ని ప్రారంభించనున్నారు-రైతులు ప్రత్యామ్నాయ పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 24: రైతులు ఎల్లప్పుడూ వరినే వేయకుండా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.వరిలో సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని చెప్పారు.ఈ ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నదని, హుజూర్నగర్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం సన్నధాన్యాన్ని అధిక మొత్తంలో పండించాలని ఆయన రైతులకు సూచించారు.సోమవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం తిప్పర్తి పిఎసిఎస్ ద్వారా సుమారు 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం సన్న ధాన్యం పండించిన రైతులకు 2320 రూపాయల మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని చెప్పారు.కాలువలు మరమ్మతు చేయించడం, నాగార్జునసాగర్ తో పాటు, ఉదయ సముద్రం ద్వారా 2 పంటలకు నీరు విడుదల చేయడం వల్ల సాగునీటి విస్తీర్ణం పెరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిందని, ప్రత్యేకించి తిప్పర్తి జంక్షన్ ను అభివృద్ధి చేయడంతో పాటు, రోడ్లు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా, జిల్లా కలెక్టర్ ప్రత్యేకించి వయో వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నారని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తూర్పారబట్టే యంత్రాలు,తేమ కొలిచే యంత్రాలు,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలని రైతులకు సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగానికి తెలియజేయాలన్నారు.ధాన్యం కొనుగోలు లో అక్రమాలను అరికట్టేందుకు ఇంటిగ్రేటెడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు సన్నధాన్యం పండించడంపై దృష్టి పెట్టాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, తదితరులు మాట్లాడారు.డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీవితంలో ఒక్కసారైనా ప్రతి ఒక్కరు మాలాధారణ ధరించాలి



నార్సింగి మార్చ్ 24 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో తెలంగాణ పత్రిక రిపోర్టర్ అనిల్ గౌడ్ మాట్లాడుతూ భక్తి మార్గంలో నడవడం వల్ల ప్రశాంతతో పాటు ఆరోగ్యం ఐశ్వర్యం చేకూరుతుందని అన్నారు.దీక్ష చేపట్టిన ప్రతిసారి తనకి ఎంతో మంచి జరుగుతుందని అన్నారు.ప్రతిరోజు హనుమాన్ చాలీసా చదవడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, మాలాధారణతో అంతా మంచి జరుగుతుందని అన్నారు.ఈ దీక్ష తీసుకోవడం వల్ల చెడు అలవాట్లను నుంచి దూరం చేకూరుతుందిని,ఈ దీక్ష తీసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, కష్టాలను దూరం చేస్తుందని అందరి దీక్షపరుల నమ్మకమని అన్నారు. జీవితంలో ఒక్కసారైనా ప్రతి ఒక్కరు మాలాధారణ ధరించాలని సూచించారు.

# తపస్ పల్లి రిజర్వాయర్ నింపడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం.!

**- రైతుల పంటలకు నీళ్ళు అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం - ఎండిపోతున్న రైతుల పంటలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి - ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి. - నీళ్ళు నింపి చెరువులు కుంటలకు వదలక పోతే పోరాటం ఉధృతం చేస్తాం. - సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి.**



చేర్యాల, మార్చి 24 (తెలంగాణ పత్రిక): తపస్ పల్లి రిజర్వాయర్ ద్వారా నీళ్లను నింపకుండా నిర్లక్ష్యం వహించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈ ప్రాంత నాయకులు, ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో సిపిఎం ఆధ్వర్యంలో రైతాంగానికి మద్దతుగా రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఎండిపోతున్న రైతుల పంటలకు నష్టపరిహారం ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. తపస్ పల్లె రిజర్వాయర్ వెంటనే దేవాదుల నీటితో నింపి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట, మండలాల రైతాంగాన్ని ఆదుకోవాలని..., రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చేర్యాల ప్రాంత రైతాంగం పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలా లు భౌగోళికంగా సముద్ర మట్టానికి 5 వందల అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల రైతుల పంటలు ఎండిపోవడం జరుగుతున్న దృష్ట్యా గత ప్రభుత్వాలు ముందుచూపుతో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా తపస్ పల్లి రిజర్వాయర్ నిర్మించి... కాలువల ద్వారా నాలుగు మండలాలలో నీ చెరువులు, కుంటలను నింపేందుకు ప్రణాళిక బద్ధమైన ఏర్పాట్లు ఉన్నప్పటికీ ఈ సంవత్సరం అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు రైతుల పట్ల ముందు చూపు లేకుండా ఏమాత్రం చిత్తశుద్ధి చూపకుండా నీళ్లను నింపకుండా నిర్లక్ష్యం వహించారని, రాబోయే కరువులు గుర్తుచేస్తూ సిపిఎం పార్టీ గత రెండు నెలల నుండి అధికారులకు వినతి పత్రాలు, పత్రికా ప్రకటనలు, ఎండి పోతున్న చేనులను సందర్శించడం లాంటి కార్యక్రమాలు చేసినప్పటికీ ఏమాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోనందుకే నేడు చేర్యాల ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోయారని రైతుల పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీళ్లు తగ్గడంతో కొత్తగా రైతులు బోరు బావులను తవ్వకున్న నీళ్లు రాక పోగా రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు జరిగిన ఈ నష్టానికి కారణం అధికార పార్టీ ప్రభుత్వమని, ఇక్కడి ప్రాంత అధికార ప్రజా ప్రతినిధులే కారణమని ఆరోపించారు. రాబోయే రోజుల్లో చేర్యాల ప్రాంతంలో పశువులకు నీళ్లు తాగేందుకు కూడా కరువు వచ్చే పరిస్థితులు ఉన్నాయని, ఈ పరిస్థితుల దృష్ట్యా వెంటనే తపస్ పల్లి రిజర్వాయర్ ను దేవాదుల నీళ్లతో నింపి ఈ ప్రాంత చెరువులను, కుంటలను నింపాలని కోరారు. లేని పక్షంలో చేర్యాల ప్రాంత రైతాంగం పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వ తీరును మార్చేందుకు ప్రభుత్వంపై తిరుగుబాటు పోరాటాలు నిర్వహించాలని హెచ్చరించారు. రైతులంతా ఏకమై సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దతునిస్తూ పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, అలేటి యాదగిరి, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ మండల పట్టణ, కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయినీ మల్లేశం,రాళ్లబండి భాస్కర్, రాళ్లబండి చందు, ఎర్రబోస్ అశోక్, మోకు దేవేందర్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, గందాల బాలు, నాగపురి కనకయ్య, బుట్టి చందు, మోకు ఇంద్రం, స్వర్గం శ్రీకాంత్, తేలు ఇస్తారి, చక్రపాణి, బాలస్వామి, గుండ్ర రవీందర్, దండ్ల రమేశ్, నర్సింగ రావ్, గర్నపల్లి చంద్రం, పండుగ యాదగిరి, ఆముదాల రంజిత్ రెడ్డి, తాడూరి భరత్, బొడిగాం రాంరెడ్డి, బూరుగు సత్తయ్య, కొంగరి కృష్ణమూర్తి, నూర్ బి, దొనికల కనకవ్వ, ఉల్లంపల్లి సాయిలు,తదితరులు పాల్గొన్నారు.



## 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇలియాస్ షరీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం



సదాశివపేట,మార్చి 24,(తెలంగాణ పత్రిక ): ఆదివారం నాడు 18 వ వార్డులో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయవాది మన్ బిన్ వ్యవస్థాపకులు ఎంఏ ముకీం రావడం జరిగింది, ఈ సందర్భంగా ఎంఏ ముఖిం, ఇలియాస్ షరీఫ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు అతి ముఖ్యమైనదని రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు సోదరీమణులకు ఉపవాస దీక్షలు చేపట్టి వారి యొక్క భక్తిశ్రద్ధలతో ప్రార్థించడం జరుగుతుంది అని అన్నారు.

## అదనపు జిల్లా పీపీని సన్మానించిన జూనియర్ న్యాయవాదులు...



నంగునూరు, మార్చి 24 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది సాదుల ఆత్మ రాములును సోమవారం జూనియర్ న్యాయవాదుల సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మరాములు మాట్లాడుతూ ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలు స్వప్రయోజనాలకు వాడుకోకుండా న్యాయబద్ధంగా వ్యవహరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సయ్యద్ రియాజొద్దీన్, ఐరేని రాజ్ కుమార్, లక్ష్మీనారాయణ, పుణేందర్, నరేష్, అనురాధ, నాగపూజ, లావణ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామ పంచాయితీలో ఒక్కటీ, మేజర్ గ్రామ పంచాయితీలలో 3 నుండి 5 చలి వేంద్రాలు ఏర్పాటు:జిల్లా పంచాయతీ అధికారి డేవిడ్ రాజ్.

ఏటూరునాగారం(ములుగు) మార్చి24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్, ములుగు ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి గ్రామ పంచాయతీ లలో చలి వేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చెయ్యడం జరిగిందని జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మండుతున్న ఎండల సమయంలో ప్రజలు తమ అవసరాలు నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు తాగు నీటికి ఇబ్బంది ఏర్పడకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, ఆదేశాల మేరకు మూగజీవుల కోసం, పక్షులు కోసం, కోతుల కోసం ప్రత్యేకంగా నీటి తోట్లు, ప్లాస్టిక్ టబ్స్ కలిపి మొత్తం 360 త్రాగు నీటి తోట్ల ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు.




# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు




ఏటూరునాగారం(ములుగు) మార్చి24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ములుగు ప్రధానాస్పత్రి నుండి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు జిల్లా ప్రధాన ఆస్పత్రి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం, క్షయ వ్యాధి అంతంబి మన అందరి పంతం, క్షయరోగాన్ని ద్వేషించుబి రోగిని కాదు, క్షయ వ్యాధిని క్షమించడం తథ్యం క్షయరోగిని బ్రతికించడంబి మన ధర్మం, క్షయ వ్యాధి వ్యక్తిగత సమస్య కాదని, అది సామాజిక సమస్య అని, క్షయ వ్యాధికి సమగ్రమైన చికిత్స డాట్స్ అని లేనిచో అది ముదిరిన వ్యక్తికి పరాకాష్ట అని, నినాదాలతో ర్యాలీ ద్వారా ప్రజలను వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అటు తరువాత ములుగు ప్రధాన ఆస్పత్రి మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన మీటింగ్ ను ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, ప్రజలను చైతన్యవంతులను చేసేందుకే ఈ ర్యాలీ ఉద్దేశమని, గ్రామస్థాయిలో ప్రజలకు క్షయ వ్యాధి వ్యాప్తి, వ్యాధి నిర్ధారణ ,వ్యాధికి చికిత్స పట్ల అవగాహన కల్పించాలని, గ్రామాలలో గ్రామసభలు, విలేజ్ న్యూట్రిషన్ డే కమిటీ మీటింగ్లో ,శానిటేషన్ కమిటీ మీటింగ్లో ,విలేజ్ జాస్ మీటింగులు లలో మొదలు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించి, అటు తరువాతనే సభలను నిర్వహిస్తే గ్రామ ప్రజలకు టిబి వ్యాధి పట్ల అవగాహన ఏర్పడుతుందని వివరించారు. అప్పుడే" అవునుబి క్షయ యవ్యాధి అంతం చేయవచ్చు, కట్టుబడి పెట్టుబడి అందించండి" అనే ఈ సంవత్సరం తీమును మును సాకారం చేయవచ్చునని తెలిపారు . క్షయ వ్యాధి కలిగిన వ్యక్తి ఒక సంవత్సరానికి 10 మందికి క్షయ వ్యాధినీ వ్యాప్తి చేయగలడని, గాలి ద్వారా వ్యాపిస్తుందని, జ్వరము ,చాతి నొప్పితో కూడిన దగ్గు, తేమడ లో రక్తం పడటం, బరువు తగ్గడం, మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఉచితంగా తెమడ పరీక్షలు, మందులను పొందవచ్చునని తెలిపారు. తొందరగా వ్యాధి నిర్ధారణ మరియు చికిత్సను అందజేసినట్లయితే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునని , డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్. గోపాలరావు తెలిపారు. క్షయ వ్యాధి ఉన్న రోగి దగ్గినప్పుడు రుమాళ్లను గాని, చేతిని గాని అడ్డంగా పెట్టుకోవాలని, ధ్రోగ తాగడం ,ఆల్కహాలను సేవించడం లాంటివి కి దూరంగా ఉండాలని తెలిపారు. తర్వాత ములుగు డిస్టిక్ హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ .జగదీష్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ములుగు ప్రధాన ఆస్పత్రి డాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని, అప్పుడే ఈ జిల్లాలో క్షయ వ్యాధిని అరికట్టవచ్చునని తెలిపారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షకులు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు జిల్లా ప్రధాన ఆస్పత్రి నిపుణులు టీం వర్క్ స్ఫూర్తితో పని చేయాలని ,అప్పుడే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చునని తెలుపుతూ, క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తి వివరాలను , నిక్షయ్ పోర్టల్ నమోదు చేయాలని, అప్పుడే వారికి పోషకాహార నిమిత్తము వెయ్యి రూపాయలను ప్రభుత్వముచే అందజేయబడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన ఆస్పత్రి ఛాతి వైద్య నిపుణురాలు డాక్టర్. రాధిక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. అనిల్, జనరల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ .ఎం శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ .ప్రేమ్ సింగ్, రాయినిగూడెం డాక్టర్ ప్రసాద్ ,డెమో సంపత్ ,అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, సామాజిక హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ప్రోగ్రాం సూపర్వైజర్స్ సురేష్ బాబు, వెంకట్ రెడ్డి, క్షయ వ్యాధి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరి సమ్మయ్య, రాజు, రమేష్, చంద్రమౌళి సూపర్వైజర్స్ దేవేందర్ ,నిర్మల మేరీ, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కార్యకర్తలు మరియు వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



మెట్టుపల్లి, మార్చి, 24, ట తెలంగాణ పత్రిక ఊ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవనంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మెట్పల్లి పట్టణం, మెట్పల్లి మండలం కు చెందిన 30 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరంజువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ మెట్పల్లి పట్టణం కు చెందిన 11 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 3.85500. లక్షలరూపాయలు పంపిణీ జరిగిందని మెట్పల్లి మండలం కు చెందిన 19 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 8.55500. లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఈరోజు 30 మందికి కలిపి 12, లక్షల నలభై ఒక్క వెయ్యి రూపాయలు పంపిణీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పటి నుంచి కోరుట్ల నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దాదాపు రెండు కోట్ల 50 లక్షల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు అన్ని విధాల లబ్ధి చేకూర్చిందని ఆరోగ్య విషయంలో అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్సపొందుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద చేయూతనిస్తుందని గత ప్రభుత్వం కంటే అత్యధిక నిధులు కేటాయించిందని అలాగే నిరుద్యోగుల కోసం కొత్తగా సబ్సిడీతో రుణ సౌకర్యము కల్పిస్తుందని దీనిని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ ,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, ట్రస్ట్ చైర్మన్ సంతోష్ రెడ్డి ,మాజీ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్ ,మాజీ కోఆప్షన్ మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్ ,గంగ స్వామి, ముఖిమ్, జాకీర్ శంకర్, రామానుజ%శీ%, అమ్ముల రాహుల్ ,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు




మల్లాపూర్ మార్చి 24 (తెలంగాణ పత్రిక) మాల్లాపూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలను కార్యకర్తలను ముందుగానే అరెస్టు చేశారు.కరీంనగర్ జిల్లాలో కేటీఆర్ పర్యటనలో సందర్భంగా మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలు పెద్ద మొత్తంలో అక్కడికి చేరుకునే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి మండలంలోని ముఖ్యనాయకులు తోట శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కటి పెల్లి ఆదిరెడ్డి కొమ్ముల జీవన్ రెడ్డి, బద్దం అంజిరెడ్డి, వన తడుపుల నాగరాజు, లక్ష్మణ్ బి ఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం చేసే ఉద్యమాలను ఎవరు ఆపలేరని కాంగ్రెస్ పార్టీ చేసే మాయలను బయట పెడతామని ముందస్తు అరెస్టులు చేయడము చట్ట విరుద్ధమని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలను ప్రజలందరూ గమనిస్తున్నారని ముందటి రోజుల్లో వారే తగిన గుణపాఠం చెప్తారని మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ తెలిపారు.

# మల్లాపూర్‌లో హనుమాన్ అర్ధమండల దీక్షలు ప్రారంభం



మల్లాపూర్ మార్చి 24 2025 తెలంగాణ పత్రిక. సాదారణంగా హనుమాన్ మండల దీక్షను హనుమద్వ్రతమ్ లేదా హనుమజ్జయంతి నాటి పర్వదినములలో స్వీకరిస్తారు.దీక్షను హనుమాన్ మందిరంలో అర్చక స్వాముల సమక్షంలో స్వీకరించి 41 రోజుల పాటు కలశ ఆరాధన చేసి కఠినమైన మండలదీక్ష ను ప్రారంభిస్తారు. దీక్షాపరులు ఉదయం 4 గంటలకు లేని ప్రాతఃకాల ప్రార్థన చెసుకొని పీఠ పూజను చేసి అనంతరం పండ్లు పాలతో అల్పహారం తీసుకుంటారు. మధ్యాహ్నం 1 గంటలకు బిక్ష చేస్తారు. సాయంత్రం సూర్యుడు అస్తమించిన తరువాత రాత్రి పూట. పూజను నిర్వహిస్తారు. అనంతరం దీక్షాస్వాములు వారి వారి ఇండ్లలో పీఠ పూజను చేసుకొని భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు . దీక్ష విరమణ అయినంత వరకు కల్పంలోని కొబ్బరిని తీసుకొని గుమ్మానికి కట్టుతారు. పీఠం మీద ఉన్న బియ్యాన్ని వండుకొని బిక్ష చేస్తారు.హనుమాన్ స్వాములు భక్తితో ప్రార్థన, పీఠానికి హారతి, సన్నిదానంలో నిద్రించుట, ప్రతి నిత్యం మందిర దర్శనం, మాటిమాటికి 'జైహనుమాన్ జీ' అని పలుకరించి రామనామ స్మరణం చేయటం, దీని ద్వార ప్రతీ ఇంట్లో సుఖ శాంతులు ఏర్పడడం చెప్పుకొదగ్గ విషయం. దీనిని నిత్య జీవితంలో పాటిస్తే కుటుంబాలు బాగా ఉంటాని మనిషి జీవితంలో పురోగతి ఉ ంటుందని నమ్మకం.అంతేకాక రోగనివారణకు, శత్రునాశనముకు, ఆత్మస్థైర్యమునకు హనుమాన్ దీక్ష ఎంతగానో దోహదపడుతుంది.

# రాజన్నను దర్శించుకున్న జబర్దస్త్ ఫేమ్ ముక్కు అవినాష్





వేములవాడ,మార్చి,24, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం జబర్దస్త్ ఫేమ్ ముక్కు అవినాష్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.స్వామివారి దర్శనం బాగా జరిగిందని,ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుంటున్నట్లుచెప్పారు.

# ప్రతిష్టాత్మక యు.ఎస్ ఎం.ఎల్.ఈ కి అర్హత సాధించిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిడ్డ



సిరిసిల్ల టౌన్ మార్చి 24(తెలంగాణ పత్రిక ) అమెరికా దేశం నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామినేషన్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన తన్నీరు శ్రీజని అర్హత సాధించి అరుదైన ఘనత పొందారు. పోతుగల్ గ్రామానికి చెందిన న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి మాజీ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు వాణిశ్రీ ల చిన్న కూతురు శ్రీజని ఈ అరుదైన ఘనత సాధించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారు. రెండు విడతలుగా జరిగే సంబంధిత పరీక్షలో శ్రీజని ఉత్తీర్ణత సాధించారు. న్యూయార్క్ లోని పేరు ప్రఖ్యాతులు పొందిన బ్రూక్లిన్ హాస్పిటల్లో ఇంటర్నల్ మెడిసిన్ లో మూడు సంవత్సరాలు పాటు రెసిడెన్సి చేయడానికి సీటు సంపాదించారు. మూడేళ్ల తర్వాత పొందే ఆ దేశ పీజీ పట్టా తో ప్రపంచం లోని ఏ దేశంలో నైనా వైద్య సేవలు అందించడానికి అవకాశం ఉంటుంది. హైదరాబాదు లోనే ఒకటి నుండి 10వ తరగతి వరకు అలాగే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత మెడిసిన్ లో మంచి ర్యాంకు సాధించడం ద్వారా ఫ్రీ సీటు సంపాదించిన శ్రీజని, హైదరాబాదులోని భాస్కర వైద్య కళాశాలలో మెడిసిన్ చదివారు. ఈ అరుదైన ఘనత సాధించి తమ ఊరికి మంచి పేరు తీసుకువచ్చిన శ్రీజని ని కుటుంబ సభ్యులతో పాటు పోతుగల్ గ్రామస్తులు అభినందించారు.

# మొగిలిపేటలో వ్యవసాయ రైతు వేదిక...



మల్లాపూర్ మార్చ్ 24 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట మరియు ట్రైకోడెర్మా విరిడి యొక్క ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.వాన కాలంలో ఆయిల్ ఫామ్ పంటనుసాగు చేయాలని ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ గణేష్ వద్ద దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. క్రింద తెలిపిన డాక్యుమెంట్లు జిరాక్స్ కాపీలను ఇచ్చి దరఖాస్తు చేసుకోవలెను.

1. ఆధార్ కార్డు జీరాక్స్
2. బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్
3. పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీ లేదా 1-బి కాపీ జిరాక్స్
4 . పాస్ సైజు ఫోటో-2

ఆయిల్ పామ్ సాగు కు అందించు రాయితిలు:

ఒక మొక్క ఖరీదు 193 రూపాయలు దానిలో రైతు చెల్లించవలసినది 20 రూ||లు మాత్రమే. మిగిలినది ప్రభుత్వం రాయితి అందిస్తుందిఎకరానికి 57 మొక్కలు.( రైతు వాటా 20 ఐ 57 = 1140ఎకరానికి 1140 రూపాయలు ) 4 సంవత్సరాల వరకు ఆయిల్ పామ్ సాగు మరియు అంతర పంటల సాగు నిర్వహణ ఖర్చు ఇవ్వబడును. డ్రిప్ సేద్యం ద్వారా నీరు అందించుటకు 80% నుండి 100% వరకు రైతు కేటగిరినుసరించి రాయితీ యివ్వబడును.తోట నాటిన 3 సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమై 25 సంవత్సరాల వరకు కొనసాగును. మొదటి 3 సంవత్సరాల వరకు అన్ని రకాల కూరగాయలు, వేరుశనగ, సొయా, ప్రత్తి, పెసర, మినుములు, శనగ, కుసుమ, పసుపు, జొన్నలు, మక్కలు, సజ్జ, ఎర్ర జొన్నలు మొదలగు మెట్ట పంటలను అంతరపంటలుగా వేసుకోవచ్చు.నాలుగు సంవత్సరాల తర్వాత కూడా దుక్కి దున్నకుండా అంతర పంటలుగా కోకో, మిరియాలు, సాగు చేయవచ్చు.. అలాగే దేశీ కోళ్లు, పాడి పరిశ్రమ, మేకల పెంపకం చేయవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లావణ్య హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి వినీత హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ గణేష్, రైతులు జలపతి రెడ్డి, మహేష్ రెడ్డి, రమేష్ పోత రెడ్డి అంజయ్య, మల్లారెడ్డి మరియు గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు



**- అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్న సిఐటియు.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 24)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని గ్రామాల ఆశా వర్కర్లను ఈరోజు చలో హైదరాబాద్ ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నేపథ్యంలో ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి వెళ్తున్న సందర్భంలో మండలంలోని ఆశా వర్కర్లను బోయినిపల్లి పోలీస్ లు ముందస్తు అరెస్టు చేసి వారిని వెళ్లనీయకుండా అడ్డుకున్నందుకు జిల్లా సిఐటియు పక్షాన ప్రభుత్వ విధానాలను, పోలీస్ ల యొక్క అతి ఉత్సాహాన్ని తప్పుపడుతున్నాం. ప్రజాస్వామ్యంలో కార్మికులు తమ హక్కుల కోసం మాట్లాడే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఎండగడుతూ రాబోయే రోజుల్లో గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పినట్టు ఈ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరిస్తూ ఈ ముందస్తు అరెస్టులను సిఐటి యు పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురిజాల శ్రీధర్, ఆశా వర్కర్లు చంద్రకళ, లత, లక్ష్మి కాంత, సుజాత, మల్లమ్మ, నిరాజ, తదితరులు పాల్గొన్నారు.

# 27వ తేదీ చలో ఎమ్మార్వో ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**- మహిళా బీడీ కార్మికుల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ పిలుపు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 24)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈరోజు మహిళా బీడీ కార్మికులు,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యదర్శి,కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి,గ్రామ పంచాయతీ కార్యదర్శి ,కి మహిళా బీడీ కార్మికుల చే,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలో భాగంగా మహిళా బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, సాధారణ మహిళలకు 2500 పెన్షన్ ఇవ్వాలని, అలాగే సిలిండర్ సబ్సిడీ అమలు చేయాలని కార్యదర్శి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, బోయినిపల్లి మహిళా బీడీ కార్మికులు, సంభ గంగ జమున, సందరగిరి అనిత, సందరగిరి లావణ్య, పోతర్ల రాధా, బోజ్జ రేఖ, కదారి నిర్మల, ఎడపల్లి పవిత్ర, పర్లపల్లి లలిత, ఆకుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ అగ్రికల్చరల్ లో పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన గడ్డం సిద్ధార్థ



మల్లాపూర్ మార్చ్ 24 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన గడ్డం సిద్ధార్థ ఇండియన్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ న్యూఢిల్లీలో వాటర్ టెక్నాలజీ అనే అంశం పైన పరిశోధన చేసి డాక్టరేట్ పొందడం జరిగింది. డాక్టర్ గడ్డం సిద్ధార్థ చిన్ననాటి నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు గడ్డం చిన్నరాజం - అంజమ్మ మరియు ఢిల్లీ ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ప్రొఫెసర్స్ సహకారంతో న్యూఢిల్లీలో ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో గత నాలుగు సంవత్సరాలుగా వాటర్ సైన్స్ టెక్నాలజీ అనే అంశంపై అనేక పరిశోధనలు చేసి చివరికి ఉన్నతమైన చదువు పిహెచ్డి ని పూర్తి చేసి తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న సందర్భంగా యూనివర్సిటీ గడ్డం సిద్ధార్థ కు డాక్టరేట్ అందించడం జరిగింది.దీనితో గ్రామములో పలువురు గ్రామస్తులు, యువకులు అభినందలు తెలిపారు.

# ఎమ్మార్వో ని కలిసిన విలేకరులు హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు





వేములవాడ మార్చి 24 తెలంగాణ దినపత్రిక వేములవాడ విలేకరులు మరియు హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుని ఆధ్వర్యంలో సభ్యులందరూ కలిసి వేములవాడ ఎమ్మార్వో కె విజయ ప్రకాష్ రావు, రూలర్ ఎమ్మార్వో ఎండి అబూబక్కర్ కి బొకే ఇచ్చి శాలువాతో సన్మానం చేసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు కావల్ల మహేష్ (ప్రజా భూమి రిపోర్టర్) గౌరవ అధ్యక్షులు నిజాం నవీన్(గ్రామ సీమ రిపోర్టర్ ) మాట్లాడుతూ వారు ఇప్పటివరకు చేసిన మరియు చేయబోయే సేవా కార్యక్రమాల గురించి సవివరంగా ఎమ్మార్వో గారికి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక ఆర్సి మరియు యూత్ ఉపాధ్యక్షులు రేగురు లక్ష్మణ్ మన వార్త విలేఖరి ప్రవీణ్ పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ వేములవాడ ఆధ్వర్యంలో రాజన్న ఆలయానికి వీల్ చైర్స్ అందజేత

వేములవాడ,మార్చి,24, తెలంగాణ పత్రిక. వేములవాడ ఈరోజు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన 320%+% గవర్నర్ బృందం వారిని ఎన్నుకున్న క్లబ్ లకు కృతజ్ఞతలు తెలియచేసిన లయన్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్. మీటింగ్ వేములవాడ లో సత్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా లయన్ సభ్యుల బృందం లయన్ క్లబ్ సభ్యుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని. శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన ఆలయానికి వికలాంగులకు మరియు వృద్ధులకు దర్శనం సౌకర్యంగా ఉండాలని వీల్ చైర్స్ ఆలయ ఈవో వినోద్ రెడ్డికి అందించడం జరిగింది .ప్రతి కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు సహకారంతో చేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో,



తీగల వెంకటేశ్వరరావు, మారం కుమార్, తదితరులు ఉన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం

## - వీర్నపల్లి మండల శాంతినగర్ గ్రామ కమిటీ నియామకం

వీర్నపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,24)రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం శాంతినగర్ గ్రామ కమిటీ నియామకం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య,ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పరశురాం,సూచన మేరకు వీర్నపల్లి మండల శాంతినగర్ గ్రామ శాఖ ఎన్నిక జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్,ఆధ్వర్యంలో శాంతినగర్ గ్రామ శాఖ నియమిస్తూ అధ్యక్షులుగా కంటం రవి,ఉపాధ్యక్షులుగా కంఠం భాస్కర్, సాయిని మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా దాది రవి, కోశాధికారి మేల్కుల బావు, కమటం వేణు, ఆకుల రమేష్, మేల్కుల రాములు, కంఠం హనుమాన్లు, రసం తిరుపతి, గైశెట్టి అశోక్, కంఠం మైపాల్, లక్కు తిరుపతి, వన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కావేరి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి జోగినిపల్లి మల్లేశం, సలహాదారుడు దేశరాజ్ సత్తయ్య, గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు పరిమళ మల్లేశం యాదవ్, మాట్లాడుతూ బీసీలు నూటికి



60 శాతం ఉన్న విద్యా ఉద్యోగ రాజకీయాల్లో తమ వాట తమకు దక్కే వరకు పల్లె పల్లెనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు మన పిల్లల భావితరాలు బాగుపడాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం గ్రామ గ్రామాన బిసి ఉద్యమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ గణేష్

ముస్తాబాద్ మార్చ్ 24 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను ఎస్ఐ గణేష్ పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైన సంగతి తెలిసిందే. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలని పోలీసులకు ఆదేశించారు. విద్యార్థులు




పరీక్షలు బాగా రాయాలని, ఎస్ఐ గణేష్, సూచించారు. వారి వెంట కానిస్టేబుల్ భూమయ్య కాసిం మంజుల. సిబ్బంది ఉన్నారు.

# ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

ముస్తాబాద్ మార్చ్ 24 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల కేంద్రంలో మండలంలోని ఆశ వర్కర్లు చలో హైదరాబాద్ సచివాలయాన్ని ముట్టడికి పిలిపించిన ఆశ వర్కర్లను ముస్తాబాద్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని వాళ్లని అరెస్టు చేశారు .ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మాకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఉద్యోగ భద్రత. ప్రమాద బీమా. కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్ మంజుల. దేవిక. జ్యోతిలక్ష్మి. నవిత. లక్ష్మి. పాల్గొన్నారు.




# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి యువకుల అరెస్ట్...

జగిత్యాల మార్చ్ 24(తెలంగాణ ప్రతిక ప్రతినిధి) : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల శివారులోని ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ కట్లకుంట రోడ్డు మీదుగా గంజాయి తరలిస్తున్నరనే సమాచారం తెలియగానే వెంటనే మేడిపల్లి ఎస్.ఐ శ్యామ్ రాజ్ తన సిబ్బంది తో కలసి మేడిపల్లి శివారులోని ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ వద్ద కట్లకుంట రోడ్డుకు చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు, వెంటనే పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో యువకులు గంజాయి అమ్ముతున్నట్టు తేలింది. గోల్కొండ హరీష్ తండ్రి శంకర్ కులం ఎస్.సి మాల, నివాసం- మెట్ పల్లి పట్టణం జగిత్యాల జిల్లా, బొల్లంపల్లి అభిషేక్ విష్ణువర్ధన్ కులం గోసంగి, నివాసం-శాంతినగర్ , మెట్ పల్లి పట్టణం, జగిత్యాల జిల్లా ఇద్దరు వద్దనుండి సుమారు రెండు కిలోల రెండు వందల గ్రాముల గంజాయిని, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి విలువ సుమారు 1,00,000/-రూపాయలు కలదు అని పోలీస్ వారు తెలిపారు.వీరు ఇద్దరు ఒరిస్సాకు చెందిన దీపక్, సూరజ్ అనే వ్యక్తుల నుండి తక్కువ ధరకు గంజాయి కోనుగోలు చేసి వాటిని చిన్న చిన్న ప్యాకెట్ లు గా చేసి జగిత్యాల జిల్లా మెట్ పల్లి, కోరుట్ల, జగిత్యాల పరిసర ప్రాంతాల గ్రామాలలో అధిక ధరకు అమ్ముతున్నట్లు తెలిపానారు. వీరిపై గతంలో మెట్ పల్లి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ లలో



గంజాయి కేసులు నమోదు అయ్యాయి నిందితుడలపై మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు .ఈ కేసులో పరారిలో ఉన్న మరొక నిందితుడైన దీపక్, సూరజ్ ను త్వరలో పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తామని మెట్ పల్లి డి.ఎస్.పి. రాములు తెలిపినారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మేడిపల్లి ఎస్ఐ జి. శ్యామ్ రాజ్, సిబ్బంది అనిల్ కుమార్, చంద్ర శేఖర్, రాజశేఖర్, మహేశ్వర్, భగవాన్ లను మెట్ పల్లి డి.ఎస్.పి. రాములు నగదు బహుమతితో అభినందిచారు. అనంతరం మెట్ పల్లి డి.ఎస్.పి. రాములు మాట్లాడుతూ యువత ఎవరు కూడా మత్తు పదార్థాలు, గంజాయి సేవించ రాదని, ఒక వేళా ఇట్టి చట్ట వ్యతిరేక పనులు చేస్తే వారిపైన కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నూతన తహసీల్దార్ ను సన్మానించిన జాతీయ బిసి సంక్షేమ సంగం

వీర్నపల్లి (తెలంగాణ పత్రిక )మార్చ్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో మండల జాతీయ బిసి సంక్షేమ సంగం మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో నూతన తాసిల్దార్ ఇక్తర్ పాషా తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశారాజు సతయ్య ,మహేందర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభి వృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.



# గుంతలు పడిన రోడ్లను పూడ్చిన ముత్యంపేట యువకులు

మల్లాపూర్ మార్చ్ 24 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన యువకులు ముత్యంపేట సాయిబాబా ఆలయం అవతల చెక్పోస్ట్ దగ్గర ఉన్న గుంతలను స్వచ్ఛందంగా పూడ్చారు ఎందుకంటే రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ఎవరికి ఏమి కాకూడదు రోడ్డుపై ప్రయాణించే యువకులు క్షేమంగా ఇంటికి వెళ్లాలని అనుకున్నారని యువకులంతా కలిసి ఐకమత్యంతో గుంతలు పడ్డ రోడ్లన్నీ పూడ్చారు. వీరిలో దామ రాజేష్, ఉదయగిరి మనోజ్, చిట్యాల నవీన్, మద్రిపల్లి రాజిరెడ్డి అనే యువకులు గుంతలు పడ్డ రోడ్లన్నీ మరమ్మత్తు చేశారు.. వీరి సేవ భావాన్ని చూసి పలువురు యువకులు గ్రామస్తులు అభినందించారు.



# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 24 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల ఆశా వర్కర్స్ చలో హైదరాబాద్ ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నేపథ్యంలో ఆశ వర్కర్లను ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మా సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి వెళ్తున్న సందర్భంలో మండలంలోని ఆశా వర్కర్లను గంభీరావుపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి మమ్మల్ని వెళ్లనీయకుండా అడ్డుకున్నారు ప్రభుత్వ విధానాలను, పోలీసుల యొక్క అతి ఉత్సాహాన్ని తప్పు పడుతున్నామన్నారు ప్రజాస్వామ్యంలో కార్మికులు తమ హక్కుల కోసం మాట్లాడే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఎండగడుతమని మార్పు వస్తుందని కోటి ఆశలతో ఎదురుచూసిన మా ఆశ వర్కర్ ఫిక్స్ జీతం తో పాటు ఆరోగ్య భీమా ఉద్యోగాల రెగ్యులరిజేషన్ కోసమే హైదరాబాద్ లో చేపట్టిన కమిషనరేట్ ముట్టడికి తరలి వెళ్తున్నామని మమ్మల్ని అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం ఒక హీనమైన చర్యగా మేము పరిగణిస్తున్నాం అంటు హెచ్చరిస్తూ ఈ ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఈ ముందస్తు



అరెస్టులో గంభీరావుపేట ఆశా వర్కర్లు ఆర్వరాజు జ్యోతి ఆశయ్య గారి విజయ రోడ్డ లహరి యేల్లె రాణి జెల్ల రాణి రాజమల్లు గారి లత లక్కిరెడ్డి అరుణ జంగిటి జ్యోతి దమన్నపేట భూక్యా పద్మ అంకల శ్రీమతి సిరిగిరి విజయ గుగులోత్ మమత కోల సప్న ముస్తఫా నగర్ కాశ బోయిన సప్న మూల లత పంతం సుమలత మల్లరెడ్డిపేట టి శ్రీవాణి ఆవుల లత పోతుల అరుణ బొడ్డు రాజమణి ఏడబోయిన రజిత రాగుల శారద జె దేవలక్ష్మి తదితరులు ఉన్నారు

# కొత్తపల్లిలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ నారాయణరావు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 24 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ను సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు ప్రారంభించారు ట్రాన్స్ఫార్మర్ ను బిగించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేడం భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజాం సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలుక రాజు పెద్దూరు గణేష్ గౌడ్ తదితరులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు



# నిరుపేద మృతునికి 5 వేలు అందించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

ముస్తాబాద్ మార్చ్ 24 (తెలంగాణ పత్రిక ముస్తాబాద్ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన అన్నవేని సత్యం అకాల మరణం చెందాడు ఆ కుటుంబ పోషించే వ్యక్తి మృతి చెందడంతో భార్య పిల్లలు అనాధలయ్యారు వారి కుటుంబానికి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 5 వేలు రూపాయల ఆర్థిక సాయం అందజేసి ఎవరైనా దాతలు ఉంటే నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ముదిరాజ్ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ , ప్రధాన కార్యదర్శి పిట్ల విట్టల్, గొడుగు శంకర్, మాజీ ఎంపిటిసి గజ్జల రాజు, జాల బిక్షపతి, శ్రీకాంత్, నర్సింలు, రాజ మల్లయ్య, విద్యాధర్, బిక్షపతి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయికి ఎన్నికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని రవళిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 24 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్స్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు గత 21, 22 తేదీలలో జరిగిన జిల్లాస్థాయి కి ఐదుగురు ఎంపిక అయ్యారు అందులో ఒకరైన దేవ రవలిక 26 తారీకు జరగబోయే రాష్ట్రస్థాయిలో వన్ నేషన్,వన్ ఎలక్షన్




వికసిత్ భరత్, యూత్ పార్లమెంటరీ వారి సారథ్యంలో జరగబోయే ఉపన్యాసమునకు ఎంపిక కావడంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీమతి. విజయలక్ష్మి మరియు అధ్యాపక బృందం అభినందించి రాష్ట్ర స్థాయి నుంచి దేశస్థాయికి ఎంపిక కావాలని ఆశీర్వదించారు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు చాలా సంతోషంగాను ఆనందంగా ఉందని దేవ రవళిక వ్యక్తం చేశారు.

# అధికారికంగా గుర్తింపు కల్పించేలా శిక్షణ అందించాలి...





**- కోవిడ్ లో ప్రజలకు అందుబాటులో గ్రామీణ వైద్యులే**

**- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

రాయికల్ మార్చి 24(తెలంగాణ ప్రతిక ): వైద్యులకు అనుబంధంగా వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారికంగా ప్రభుత్వం శిక్షణ అందించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.మెరుగైన వైద్య సేవల కోసం పల్లెల్లో రోగులకు అవగాహన కల్పిస్తూ గ్రామీణ వైద్యులు దిశా నిర్దేశం చేయడంతో సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయి అన్నారు.కోవిడ్ సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేవని వారి త్యాగాలకు గుర్తింపుగా ఆర్ఎంపి పి.ఎం.పి లకు ఆటకం కలగకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి శిక్షణ అందించి సర్టిఫికెట్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్, ఆంజనేయులు,మురళి,రాజేష్,గుమ్మడి సంతోష్,అశోక్,ఆర్.ఎం.పి పిఎంపీల మండల అధ్యక్షులుగా చెలిమెల మల్లేష్,ప్రధాన కార్యదర్శి గా రొట్టె శ్రీధర్, కోశాధికారి యం. డి. సామీర్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలి

**- జిల్లాలో పటిష్టంగా కార్యాచరణ అమలు**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్**



సిరిసిల్ల, మార్చి 24,(తెలంగాణ పత్రిక)జిల్లాలో క్షయ (టీ.బీ.) నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ప్రపంచ టీ.బీ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ముందుగా టీబీ నియంత్రణ ప్రతిజ్ఞను ఉద్యోగుల అందరితో చేయించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. టీబీ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీబీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని, వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. టీబీ పేషెంట్ల పేషెంట్ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్యం, మందులు ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు.హా టీబీ రహిత గ్రామాలుగా శివంగాలపల్లె, అనంతపల్లి, రామన్నపేట, కంచర్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఇందుకు కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మిగతా వైద్యులు, సిబ్బంది వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్వల ప్రాజెక్ట్ తాత్కాలిక కట్టకు గండి.. ఆందోళనలో రైతన్నలు

**- ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని రైతుల వేడుకోలు..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 24. కల్వల ప్రాజెక్ట్ గత రెండు సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు తెగిపోగా, ప్రతి పసల్ కు అన్నదాతలు సొంత ఖర్చులతో తాత్కాలికంగా కట్ట ఏర్పాటు చేసుకొని వరి పంటలు పండించడం జరుగుతుంది. కానీ, రబీ సీజన్లో .. కల్వల ప్రాజెక్ట్ ఆధారిత గ్రామాలైన మల్లన్న పల్లి, బ్రాహ్మణపల్లి, వీణవంక, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల రైతులు సాగునీటి అవసరాలకు, ఎస్సారెస్పీ ఎస్కేప్ ను ఒకేసారి అధికంగా లేపడంతో.. ప్రాజెక్టులో తాత్కాలిక కట్టకు రెండు నెలల క్రితం గండిపడగా, రైతులు రెండు పర్యాయాలు తాత్కాలిక కట్ట మరమ్మత్తు చేసుకొని, సాగునీటిని వాడుకోవడం జరుగుతుంది. కానీ, ఇటీవల వారం రోజుల క్రితం కొందరి అత్యుత్సాహం కారణంగా, ఎస్సారెస్పీ ఎస్కేప్ ను ఎక్కువగా లేపడంతో, కల్వల ప్రాజెక్టులో నీటి ప్రవాహం అధికంగా పెరిగి, తాత్కాలిక కట్టకు గండిపడి, ప్రాజెక్టులో నీరు నిలవ లేకుండా పోతుందని, ఇప్పటికే రైతులందరూ రెండు పర్యాయాలు ఎకరానికి 1000 చొప్పున వసూలు చేసుకుని, తాత్కాలిక కట్ట నిర్మాణం చేయడం జరిగిందని, ప్రస్తుతం నోటి దాకా వచ్చిన పంట చేనులు.. ఎండ వేడిని తట్టుకోలేక విలవిలాడుతున్నాయని, ప్రభుత్వం వెంటనే మేల్కొని,ప్రాజెక్టుకు యుద్ధ ప్రతిపాదికన తాత్కాలికంగా కట్ట మరమ్మత్తులు చేపట్టి, అన్నదాతలను ఆదుకోవాలని, వీణవంక, కల్వల గ్రామ రైతులు వేడుకుంటున్నారు.

# రాజారాణి రెస్టారెంట్ ప్రారంభించిన వొడితల ప్రణవ్



హుజురాబాద్ మార్చి 24 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో సమీపంలో నాగండ్ల సంపత్ కు చెందిన రాజారాణి రెస్టారెంట్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు రుచికరమైన నాణ్యమైన ఆహార పదార్థాలను అందించి మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య,పత్తి కృష్ణారెడ్డి సుంకరి రమేష్, గుడెపు సారంగపాణి, సాయిని రవి, మొలుగూరి సదయ్య, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, ఎర్రం సతీష్ రెడ్డి, రావికంటి రాజ్ కుమార్, శ్రీపతి నరేష్ గౌడ్, పొనగంటి రాము, పొనగంటి సారంగం, ఎగ్గేటి సదానందం, పెద్ది కుమార్, పరుషరామారావు ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనగా రెస్టారెంట్ నిర్వాహకులు శాలువాలు కప్పి సన్మానించారు. బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, కొలగాని రాజు, పల్లపు రవి, మోడం రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



**- ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- 137 దరఖాస్తుల స్వీకరణ**

సిరిసిల్ల, మార్చి 24రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సోమవారం రోజున ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. మొత్తం 137 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 46, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 5, ఉపాధి కల్పన శాఖకు 6, సిరిసిల్ల మున్సిపల్ కు 11, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ ఆఫీస్ కు నాలుగు చొప్పున, విద్యాశాఖకు 5, ఎంపీడీవో గంభీరావుపేటకు 7, ఎంపీడీవో కోనరావుపేటకు 5, ఎంపీడీవో ఎల్లారెడ్డిపేటకు 1, ఎంపీడీఓ తంగళ్లపల్లికి 2, ఎంపీడీఓ ముస్తాబాద్ కు 3, ఎంపీడీఓ వేములవాడ రూరల్ కు 1, జిల్లా వైద్యాధికారికి 1, ఎస్సీ కార్పొరేషన్ కు 2, నీటి పారుదల శాఖకు 1, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం 7, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 4, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ కు 8, వ్యవసాయ అధికారికి 2, డీబీసీడీఓ కు 1, సెస్ కు 2, డీఆర్డీఓకు 2, సర్వే, ఎక్సైజ్ శాఖ, కో ఆపరేటివ్ శాఖ, ఈవో వేములవాడ ఆలయం, ఈడీఎం కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 8 మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్

**- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగాలు పొందిన వారు**



సిరిసిల్ల, మార్చి 24,(తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా 8 మందికి కారుణ్య నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా ప్రజా పరిషత్ పరిధిలోని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు సోమవారం అందజేశారు. కర్ర సాత్విక, తాటికొండ శ్రీజ, అనగందుల వెంకటేష్, ఆరుట్ల/ మధునాల స్నేహ, ఎస్ వెన్నెల, తీగల మంజులత, మల్లారపు సహజ, వోలాద్రి రక్షితకు నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేసి, అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపాలని సూచించారు. వారి విద్యా అర్హతలు, వృత్తి నైపుణ్యం ఆధారంగా నియామకాలు చేశారు. తమకు కొలువులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగాలు పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి రుణపడి ఉంటాం

**- కాంగ్రెస్ సోషల్ మీడియా మండల ఇన్చార్జి గౌరీనేని ప్రసాదరావు**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి సమస్య ఉండగా అట్టి విషయాన్ని కాంగ్రెస్ సోషల్ మీడియా మండల ఇన్చార్జి గౌరీనేని ప్రసాద్ రావు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి మండల అధ్యక్షుడు హమీద్ దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించి కేకే మహేందర్ రెడ్డి బోరు మంజూరు చేయడం జరిగింది ఈ సందర్భంగా గౌరవనీయుని ప్రసాదరావు మాట్లాడుతూ అడగగానే మా గ్రామంలోని నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని బోరు మంజూరు చేసిన కేకే మహేందర్ రెడ్డి కి మంజూరుకి సహకరించిన మండల అధ్యక్షులు హమీద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆప్టిట్యూడ్ రీజనింగ్ పై శిక్షణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 24 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో టాస్క్ అండ్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన డీగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కాంపిటీటివ్ ఎగ్జామ్ లో అపటిట్యూడ్ రీజనింగ్ పైన కొషన్స్ ఉంటాయని పెద్ద ప్రాబ్లెమ్ ను తక్కువ సమయంలో సాధించే టెక్నిక్స్ ని నేర్చుకోకావాలని కోరారు. రిసోర్స్ పర్సన్స్ నిశాంత్ కుమార్ విద్యార్థులకు ఆప్టిట్యూడ్ రీజనింగ్ పైన షార్ట్ కట్ మెథడ్స్, ప్రాబ్లమ్ సొలవింగ్ వంటి వాటి పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ అడివిష్ణు, వాణి, డాక్టర్ బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, మహేష్, శైలజ, దీపిక లు పాల్గొన్నారు

# కేటీఆర్ రాజకీయ అజ్ఞాని...

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులు లేరు.**

**- కేటీఆర్ మాట్లాడిన మాటలను చూసి ప్రజలను నవ్వుకుంటున్నారు.**

**- ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు**



హుజురాబాద్ మార్చి 24 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో బిజెపి లేదు అని కేటీఆర్ అనడం అతని రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. నిన్న కరీంనగర్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ మాట్లాడిన మాటలను చూసి ప్రజలను నవ్వుకుంటున్నారని సంపత్ రావు తెలిపారు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకుందని, కానీ బిఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదని, అనేక సీట్లలో డిపాజిట్ కూడా రాలేదనే విషయం కేటీఆర్ మర్చిపోయినట్టున్నాడని సంపత్ రావు చురకంటించ్చాడు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులు లేక ఎన్నికల నుండి తప్పుకున్నదని ఘాటుగా విమర్శించారు. అదే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పట్టభద్రులు, టీచర్స్ స్థానాలను రెండింటినీ గెలవడం జరిగిందని ఈ విషయాన్ని మర్చిపోయి కేటీఆర్ మాట్లాడడం దుర్మార్గం అని మండిపడ్డాడు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు ఉనికి కోల్పోతుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోయే పరిస్థితి కనబడుతుందని, అదే డిప్రెషన్లో కేటీఆర్ మాట్లాడుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన రైతు ఐక్యవేదిక నాయకుల అరెస్ట్

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 24 రైతు సమస్యల పరిష్కారం కోసం సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, మామిడి నారాయణరెడ్డి,బద్దం మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సంతోష్ రెడ్డి, లను హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేశారు గ్రామాల్లో పోలీసులు ఆదివారం సోమవారం తిరిగి రైతు ఐక్యవేదిక నాయకుల గురించి ఆరా తీశారు అయినప్పటికీ కొందరు రైతు ఐక్యవేదిక నాయకులు హైదరాబాద్ చేరుకున్నారు చేరుకున్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు




## గల్లీగల్లీలో.. మైనర్ డ్రైవర్ల జోరు..
## పట్టించుకోని పోలీస్, రవాణా అధికారులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 24. వీణవంక మండలంలో గ్రామ గ్రామాన మైనర్ల డ్రైవింగ్ ల జోరు.. గల్లీ గల్లీకి దర్శమిస్తుంది. ఇసుక ట్రాక్టర్ అయినా, ట్రాలీ, చివరకు బైక్ అయినా ప్రతి ఊరిలో ప్రతి గల్లీలో.. మైనర్ల జోరు.. వాహనదారులను, ప్రయాణికులను, గ్రామల ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తుంది. కనీసం 18 సంవత్సరాల నుండి యువతీ, యువకులు బైకు నడపడం ఫ్యాషన్ గా మారింది. మైనర్ డ్రైవింగ్ పై పోలీసులు, రవాణా శాఖ అధికారులు తల్లిదండ్రులకు, మండల ప్రజలకు అవగాహన కల్పించాలని, తల్లిదండ్రుల నిర్లక్ష్యం కారణంగా ఇల్లంద కుంట మండలంలో చిన్న కొమిటిపల్లి గ్రామంలో హెూలీ పండుగ రోజునే జరిగిన మైనర్ డ్రైవర్ యాక్సిడెంట్ నిదర్శనంగా కనబడుతుందని,తల్లిదండ్రులు తమ అవసరాల కొరకు, 18 సంవత్సరాల నిండని, పిల్లలకు బైకులు ఇచ్చి, పిల్లల భవిష్యత్తును పాడు చేయొద్దని, కుటుంబ జీవితాలను విచ్చిన్నం చేసుకోవద్దని, పోలీస్ శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, మండల ప్రజలు కోరుతున్నారు.



## మాకు రక్షణ కల్పించండి..





**- పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట...**

హుజురాబాద్ మార్చి 24 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన జంగం చందు (24) అని యువకుడు వరంగల్ మిల్స్ కాలనీకి చెందిన గుళ్ళ మహిత (23) అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకొని సోమవారం జమ్మికుంట పోలీసులను ఆశ్రయించారు. చందు, మహిత ల కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్కు పిలిపించిన సిఐ వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మేము ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నామని జీవితాంతం కలిసి ఉంటామని వారు ఇద్దరు ఇటు పోలీసులకు అటు కుటుంబ సభ్యులకు తెలపగా వారిద్దరూ మేజర్లు కాబట్టి చట్టపరంగా నేనేమి చేయలేనని మీరే కూర్చొని మాట్లాడుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు సిఐ తెలిపారు. అనంతరం నూతన దంపతులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీన తిరుపతిలో పెళ్లి చేసుకుందామని అనంతరం ఎవరి ఇండ్లకు వారు వెళ్లిపోయామని ఇరు వర్గాల కుటుంబ సభ్యులను ఒప్పించిన తర్వాత కలిసిందామని నిర్ణయించుకోగా అమ్మాయి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో సోమవారం జమ్మికుంట పోలీసులను ఆశ్రయించడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## తెలుగు వెలుగు ఉగాది పురస్కారం
## ఎంపికైన ఫిజికల్ డైరెక్టర్ రాజమల్లయ్య...

కొడిమ్యాల మార్చి 23.తెలంగాణ పత్రిక.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజ మల్లయ్య తెలుగు వెలుగు ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల భవన్లో నిర్వహించిన శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పురస్కారాలు -2025 వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారికి తెలుగు వెలుగు సాహితి వేదిక తెలంగాణ శాఖ ఉగాది పురస్కారాలను అందించగా,విద్యా సామాజిక సేవా రంగంలో ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్య ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.తెలుగు వెలుగు ఉగాది పురస్కారాన్ని హాస్య కిరీటి,సినీ నటులు ఆర్.ఎస్ నంద, సీతామహాలక్ష్మిలు రాజమల్లయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డును,ప్రశంసా పత్రాన్ని అందజేశారు..ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ రాజమల్లయ్యను మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు ఏ.విజయేంద్ర,ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీ రామ్ నాయక్,ఎస్ఎంసి కమిటీ,ఉపాధ్యాయ బృందం ఆయనను




అభినందించారు.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు గాను తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ ,తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పొడిశే ట్టి విష్ణువర్ధన్ లకు రాజమలయ్య ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పిడి రాజమల్లయ్య మాట్లాడుతూ విద్యా,,సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను తనకు ఈ అవార్డు లభించినట్లు ఆయన చెప్పారు.

## రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చేయడమే
## లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 24) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామం రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఇంచార్జి జాగిరి వెంకటేష్, మాట్లాడుతూ రాహుల్ గాంధీ, ని 2029లో ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ అభిమానులు గ్రౌండ్ లెవెల్ వర్కు మొదలు పెట్టడం జరిగింది ట్విట్టర్,ఫెస్ బుక్, వాట్సాప్ ద్వారా ప్రజలకు చేరవేయడం జరుగుతుందన్నారు బీజేపీ పార్టీ రాహుల్ గాంధీ,ని విమర్శించడం సరికాదని రాహుల్ గాంధీ ప్రజల పక్షాన ప్రజలు కోసం పనిచేసే నాయకుడని రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఇంచార్జి జాగిరి వెంకటేష్ అన్నారు.జై సమ్మీదాన్. జై బీమ్...



## విష్ణు పరమిత ఆసుపత్రిలో ఇంజెక్షన్ వికటించి ఐదు సంవత్సరాల బాలుడు మృతి...



**- అర్ధరాత్రి హైదరాబాద్ ముంబై జాతీయ రహదారి 65,పై బైఠాయించి ఆందోళన చేపట్టిన బాలుడి బంధువులు..**



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,మార్చ్ 24,(తెలంగాణ పత్రిక)వైద్యం వికటించి నాలుగేళ్ల బాలుడు మృతి చెందినా ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విష్ణు పారమిత హాస్పటల్ లో జరిగింది పూర్తి వివరాలకు వెళ్తే నల్లగొండ జిల్లాకు చెందిన రాజు, సిఫోరా దంపతుల కుమారుడు జాన్సన్ (5)తమ ముగ్గురు పిల్లలతో కలిసి రామచంద్ర పురంలో ఉంటూ కంప్రెషర్ డ్రిల్లింగ్ ట్రాక్టర్ కి లేబర్గా పనిచేస్తుహూ జీవనం కోనసాగిస్తున్నారు అయితే బాలుడు జాన్సన్ కు వాంతులు కావడంతో ఆదివారం సాయంత్రం 5 గంటల సమయం లో చందానగర్ లోని విష్ణు పారమిత ఆస్పత్రికిహూ చికిత్స నిమిత్తం తీసుకురాగ బాలుడిని పరిశీలించిహూందులుహూసి ఇచ్చిడు డ్యూటీ డాక్టర్ మందులు తెచ్చేందుకు బయటకు వెళ్లాడు బాలుడి తండ్రిహూజు, ఆలోపే డ్యూటీలో ఉన్న నర్సు మరో ఇంజెక్షన్ చేసిన కొద్ది సమయం లోనేహఇంజెక్షన్ వికటించి బాలుడు మృతి చెందాడని బంధువుల ఆరోపిస్తున్నారు అయితే వైద్యుల నిర్లక్షం వల్ల బాలుడు చనిపోవడం తోహూ బాలుడి కుటుంబ సభ్యులు బంధువులు అర్ధరాత్రిహైదరాబాద్, ముంబై జాతీయ రహదారి 65,పై బయటయించి అందోళనా చేపట్టరు, చందానగర్ సీఐ పాలవెల్లి, ద్వార సమాచారం అందుకున్న మియాపూర్ జోన్ ఏసిపి, శ్రీనివాస్ కుమార్, వెంటనే అక్కడికి చేరుకునీబాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడినచ్చజెప్పి ఆందోళనను విరమింప చేయించి,బాలుడు కుటుంబ సభ్యులు వివరించిన ధనిప్రకరం కేసు నమోదు చేసి బాలుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాము అని పోలీసులు హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది.ఈ ఘటన పై విష్ణు పరమిత ఆస్పత్రి నిర్లక్ష్య వైఖరి దారుణమని ఇలాంటి ఆసుపత్రి పై వైద్యశాఖ దర్యాప్తు జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని బాలుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు..

## శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి,పాలమాకుల జంగయ్య..






రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 24,(తెలంగాణ పత్రిక)శేర్లింగంపల్లి నియోజకవర్గంలో,డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు. ఆన్లైన్లో అప్లై చేసుకునిహూపిఐ పార్టీ ఆధ్వర్యంలో లిస్టు ద్వారా ఎమ్మార్వో గారికి అప్లై చేసుకున్న వారికిహూగత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లను ఇవ్వకుండా దాటవేసింది ఈ ప్రభుత్వమైనా ఇస్తుందనిహూ ఆశిస్తున్నాను,ఇయ్యని పక్షంలో, రాబోయే కాలంలో, మండల కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్యహూఅన్నారు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం లో ప్రభుత్వములు అన్యాక్రాంతం అవుతుంటే. అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. పేదవాడు గుడి చేసుకుంటే వెంటనే తీసేసి కేసులు పెడతారు. డబల్ బెడ్ రూమ్ ఎవరైతే అప్లై చేసుకున్నారో వారికి వెంటనే ఇండ్లను అలాట్మెంట్ చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు.. కామ్రేడ్ రామస్వామి గారు.. శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ రామకృష్ణ.. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్. కే సుధాకర్. తుపాకుల రాములు. ఏ ఐ టు సి అధ్యక్షులు...%య%.శ్రీనివాస్. బి నారాయణ. టి వరలక్ష్మి. కే లక్ష్మమ్మ. ఎస్ కొండలయ్య. చంద్రమ్మ. ఎమ్. వెంకటేష్హూరఘు. ఏఐఎస్ఎఫ్. టి.నితీష్. ధర్మ తేజ..

## శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్..






రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 24,(తెలంగాణ పత్రిక) హఫీజ్పేట్ డివిజన్ మదినగూడ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లన్న స్వామిని మల్లికార్జున స్వామి అని కూడా ప్రజలు భక్తితో పిలుచుకుంటారని మల్లన్న స్వామి శివుని అవతారం, భక్తుల కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి గాంచి భక్తుల కొంగుబంగారం,మల్లన్న స్వామి భక్తుల కోరికలు తీర్చే కరుణామయుడు. ఆయనను నమ్మినవారికి ఎల్లప్పుడూ అండగా ఉ ంటాడని,మల్లన్న స్వామికి కులమత భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూసే దేవుడు.ఆయన చల్లని చూపులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని తెలుపుతూ, ఆలయ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారునిర్వాహకులు లక్ష్మీనారాయణ గౌడ్, కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, రమేష్ యాదవ్ శివకుమార్,యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల సిబ్బంది కొరకు, కలెక్టర్ కి పత్రం ఇచ్చిన మేకల అశోక్ కుమార్ ముదిరాజ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 24,( తెలంగాణ పత్రిక)రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం యందు దివ్యాంగుల సెక్షన్ ఆఫీస్ లో దివ్యాంగుల పై పనిచేయుటకు తగిన సిబ్బంది లేక పోవడం వలన దివ్యాంగులు అనేక సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారని పనుల కోసం అంత దూరం వెళ్లినప్పటికీ సిబ్బంది లేకపోవడంతో ఎలాంటి సమాచారం ఇచ్చే వాళ్ళు లేక దివ్యాంగులకు సంబంధించి ఎలాంటి పనులు జరగడంలేదని దివ్యాంగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా తగిన సిబ్బందిని ఏర్పాటుచేసి దివ్యాంగుల సమస్యలు తీరేలా చూడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కీ వినతి పత్రం ఇచ్చిన మేకల అశోక్ కుమార్ ముదిరాజ్



తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు..

# రాజకీయానికి నవ నాయకులు పరిచయం

## వ్యాపారమే కాదు ప్రజాసేవ సైతం ముఖ్యమే! - మండలం అంతా పరిచయస్తులే!

### ప్రజానీకానికి పరిచయం అవసరం లేదంటున్న విశ్లేషకులు - కొత్తవారికి మండలం అవకాశం కల్పిస్తుంది ఓటర్లు..

### నవ నాయకులతో పాత పార్టీలో అలజడులు మొదలయ్యేనా! - అవకాశముంటే రాజకీయం రంగ ప్రవేశానికి సిద్ధమే...?

### నవ నాయకులు కోసం పాత పార్టీ తొంగి చూపులా ? - అశ్వరావుపేట పట్టణానికి నవ నాయకుడు రంగ ప్రవేశం..!



అశ్వరావుపేట మార్చి 24 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయాల పరిస్థితి పాత నీరు పోయి కొత్తనీరు వచ్చినట్లు కనిపిస్తుంది. ఎందరో నాయకులు అధికారం కోసం పార్టీలను సైతం వదులుకొని అధికార పార్టీ వైపు మొగ్గు చూపటం ప్రస్తుతం అటువంటి పార్టీ వైపు ప్రయాణం చేయటం సర్వసాధారణంగా మనం చూస్తూనే ఉంటాం. ఇటువంటి రాజకీయాలు కు ప్రజలు అలవాటు పడిపోయి ఇసుకపోయి ఉన్న తరుణంలో కొందరు నాయకులు రాజకీయ వైపు మొగ్గు చూపటం కూడా సర్వసాధనమే అనిపిస్తుంది.

ఏళ్ల తరబడి వ్యాపారాలు కొనసాగిస్తూ ప్రజలకు పరిచయాలు సైతం అక్కర లేకుండానే వ్యాపార సముదాయంలో ప్రజల మనసును దోచుకున్న వ్యక్తిగా నిలిచిన వారు ప్రజాసేవ వైపు అడుగులు వేసేందుకు సిద్ధపడటంతో పార్టీ నాయకులు సైతం తొంగి చూస్తున్నట్లు సమాచారం అటువంటి నాయకులకు మండలం మే కాకుండా జిల్లా స్థాయిలో సైతం కీలక వ్యక్తులతో పరిచయాలు ఓటర్లు లో పరిచయాలు ఏర్పాటు కొనసాగించడం వీరికి కొత్తేమీ కాదేమో! వృత్తిరీత్యా వ్యాపారం అయినప్పటికీ అనేక సందర్భాలలో వీరు పరిచయాలు అక్కరకు లేకుండానే కొనసాగుతూనే ఉంటాయి.

మరికొన్ని సందర్భాలలో సీనియర్ నాయకులే మా పార్టీలోకి రండి మా పార్టీలోకి రండి అంటూ ఆహ్వానాలను సైతం అందిస్తూ పార్టీ సీనియర్లతో చర్చలు జరుపుతున్నామని చెప్పటం మీరు పార్టీ లోకి వస్తే పూర్తిస్థాయిలో అంగీకరిస్తామని నాయకులు ఇస్తున్న సమాచారాలు ఇటువంటి వాటిని దృష్టిలో పెట్టుకొని అవకాశం ఉంటే రాజకీయం రంగప్రవేశానికైనా సిద్ధమే అన్నట్లుగా నవ యువకులు సిద్ధంగా ఉన్నారని అశ్వరావుపేట మండలానికి పరిచయమే అక్కర్లేని వ్యక్తులను ఓటర్లు సైతం ఇష్టపడుతుంటారు.

ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలకు నాంది పలికి ప్రజాసేవ ముఖ్యమని సంపాదనలో కొంత మొత్తాన్ని నిరుపేదలకు ఆకలి తీర్చే కార్యక్రమాలు ఎన్ని చేసినప్పటికీ స్వచ్ఛందంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇటువంటి వ్యక్తులను ప్రజలు పరిచయం అక్కర లేకుండానే రాజకీయాల్లోకి రావాలంటే అత్యుత్సాహం సైతం చూపిస్తున్న ప్రజానీకానికి యువ నాయకులు ఎంతో రుణపడి ఉంటారు. అటువంటి సందర్భంలోనే పట్టణానికి చెందిన ఓ నవ యువకుడు రాబోయే కాలానికి పరిచయం చేస్తుందా! ఓటర్ల మనసును దోసేస్తారా!


**అశ్వరావుపేట పట్టణానికి నవ నాయుకుడు రంగప్రవేశమా!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణానికి చెందిన సోమిశెట్టిలక్ష్మీ నరసింహారావు (అలియాస్ హనుమాన్ నరసింహారావు) గత 40 సంవత్సరాల నుండి అనేక వ్యాపారాలు కొనసాగిస్తున్న వ్యక్తి అటువంటి సందర్భంలోనే ప్రజానీకానికి పరిచయం కూడా అవసరం లేకుండా ప్రజల్లో నానుతున్న వ్యక్తి ఇటువంటివారు గతంలోనే అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా స్వతహాగా అమ్మ సేవా కేంద్రానికి అనేకమార్లు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు తెలుస్తుంది ఇటువంటి వారు ప్రస్తుతం ఎన్నికలు వచ్చిన అటువంటి వాటి వైపు ప్రయాణం చేస్తున్న ప్రజలు మాత్రం తమ అంగీకారాన్ని ఓటు ద్వారా పరిచయం చేస్తారని తెలుస్తుంది. వాసివీ క్లబ్ నుండి రెండు సంవత్సరాలు ప్రధాన అధ్యక్షులుగా కొనసాగుతూ ప్రజల సమస్యలను తీరుస్తూ ఇటు నాయకులకు అటు ప్రజానీకానికి వారధిగా పనిచేస్తూ ప్రజల మన్నలను సంపాదించుకున్న వ్యక్తిగా కొనసాగారు అంతేకాకుండా గ్రామాల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీలకు సంబంధం లేకుండానే కార్యక్రమాలను కొనసాగించారు

**గత 25 సంవత్సరాల నుండి ప్రధాన నాయుకులతో సంబంధాలు**

1990 సంవత్సరం నుండి అనేక కాంట్రాక్టు పనులే కాకుండా నియోజకవర్గం టిడిపి కాంగ్రెస్ బిజెపి పార్టీలతో కాకుండా 2014 సంవత్సరంలో వచ్చినటిఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకులతో కూడా నిత్యం రాజకీయసంబంధాలు కొనసాగుతూనే ఉన్నట్లు విశస్వీయ సమాచారం ఇటువంటి వ్యక్తి ప్రస్తుత పరిస్థితులలో పంచాయితీ ఎన్నికలు మాత మోగినప్పటికీ రాజకీయాల బలంతో కాకుండా స్వయశక్తితో నిలబడినప్పటికీ ప్రజలు బ్రహ్మరథం పడతారని అశ్వరావుపేట ప్రజల వాదన నిజానికి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల ఏ నాయకుడు ఎన్నో విధాలైన హామీలను ఇచ్చినప్పటికీ ప్రజలకి చేరువులో లేకపోవడం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోవడం తరుచుగా మనం చూస్తూనే ఉంటాం అయినప్పటికీగత 40సంవత్సరాలు నుండి అదే ఒక వ్యాపార రీచా సముదాయంలో పూర్తి స్థాయిలో ప్రజల నాడిని పసికట్ట గలిగిన వ్యక్తిగాఉన్నట్లు తేటతెల్లమవుతుంది ఏది ఏమైనా అశ్వరావుపేట రాజకీయంలో నవ నాయకులు రాజకీయరంగ ప్రవేశం చేస్తే ప్రజలు బ్రహ్మరథం పడతారే తప్ప వారిని నిరాకరించే పరిస్థితి ఉండదని నేటికీ అశ్వరావుపేట పట్టణానికి పరిచయమైన నవ నాయకులను అడిగితే తెలుస్తుంది రాబోయే పంచాయితీ మున్సిపాలిటీ ఎన్నికలకు అశ్వరావుపేట పట్టణం ఒక వేదికగా ఉన్నప్పటికీ ఈ వేదికపై నవ నాయకులు రంగ ప్రవేశం చేస్తున్న వారిని పరిచయం లేకుండానే ఓటు హక్కు ద్వారా రాజాధికారం కట్టబెడతారని మండలం మొత్తం కోడైకొస్తుంది నిజానికి ఇటువంటి వారికి ప్రజలు బ్రహ్మరథం పడతారా! వేచి చూడాలి మరి.





| S. No. | Head | Existing Rate (₹) w.e.f. 1.4.2018 | Revised Rate (₹) w.e.f. 1.4.2023 |
|---|---|---|---|
| 1. | Salary | 1,00,000/- per mensem | 1,24,000/- per mensem |
| 2. | Daily Allowance | 2,000/- | 2,500/- |
| 3. | Pension | 25,000/- per mensem | 31,000/-per mensem |
| 4. | Additional Pension for every year service in excess of five years | 2,000/- per mensem | 2,500/- per mensem |

## ఎంపీల జీతాలను పెంచిన కేంద్రం

(తెలంగాణ పత్రిక బ్యూరో ) మార్చి24 : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సభ్యులకు శుభవార్త తెలిపింది.ఎంపీలకు అందించే వేతనాలు,పెన్షన్లను కేంద్రం పెంచింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ఎంపీలకు నెలకు రూ.1 లక్ష 24 వేలు జీతం లభిస్తుంది.ఇది గతంలో రూ.1 లక్ష ఇది కాకుండా రోజువారీ భత్యాన్ని కూడా రూ.2 వేల నుంచి రూ.2500కు పెంచారు. మాజీ ఎంపీల పెన్షన్ కూడా పెంచారు.నెలకు రూ.25 వేల నుంచి రూ.31 వేలకు పెంచారు.ఈ కొత్త జీతాలు, పెన్షన్లు ఏప్రిల్ 1, 2023 నుంచి అమలులోకి వస్తాయని ఈ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ఎంపీల జీతాలు, భత్యాలు కేంద్రం పెంచింది. 2018 నుంచి అమలు చేయబడిన నియమం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎంపీల జీతం, భత్యాలను సమీక్షించడానికి వీలు కల్పిస్తుంది.2018 సవరణ ప్రకారం ఎంపీలు తమ కార్యాలయాల ఖర్చులను, వారి సంబంధిత జిల్లాల్లోని ఓటర్లతో సంభాషించడానికి నియోజకవర్గ భత్యంగా రూ. 70,000 భత్యం పొందుతారు. దీనితో పాటు,పార్లమెంటు సమావేశాల సమయంలో నెలకు రూ.60,000 ఆఫీస్ అలవెన్స్,రూ.2,000 డైలీ అలవెన్స్ లభిస్తాయి.ఈ భత్యాలను కూడా పెంచారు

## బీజేపీ అధ్యక్షుడు ఎంపిక ప్రక్రియ

# క్లైమాక్స్‌కు చేరుకుందా..?

### ఏ క్షణమైన ఢిల్లీ నాయకత్వం ప్రకటన చేసే అవకాశం..!

### అనేక అంశాలు పరిగణనలోకి తీసుకుని కొత్త చీఫ్ ఎంపిక

### హుటాహుటిన ఢిల్లీకి కిషన్ రెడ్డి .. రేసులో ఉన్నది వీరేనా..?



**(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి24: తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఇప్పుడు ఫుల్ జోష్ మీద ఉంది.గతంలో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఇటీవల జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 స్థానాలకుగానూ 2సీట్లును గెలుచుకుని తమ రాజకీయ బలాన్ని మరింతగా పెంచుకుంది.ఈ క్రమంలోనే చాలాకాలంగా పెండింగ్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి నియమాకాన్ని కూడా పూర్తి చేసి మరింత దూకు డుగా తెలంగాణ రాజకీయాల్లో దూసుకుపోవాలని కమలనాథులు కసరత్తు చేస్తున్నారు.**

**హుటాహుటిన ఢిల్లీకి కిషన్ రెడ్డి**

ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగానూ కొనసాగుతున్నారు.దీంతో ఆయన స్థానంలో కొత్తవారికి బాధ్యతలు అప్పగించాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. అయితే వివిధ కారణాల వల్ల ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోంది.కానీ కొత్త అధ్యక్షుడిని ప్రకటించే సమయం దగ్గరపడిందని, అతి త్వరలోనే దీనిపై ప్రకటన రావొచ్చనే చర్చ బీజేపీ వర్గాల్లో జరుగుతోంది.తాజాగా హైదరాబాద్ నుంచి హుటాహుటిన ఢిల్లీకి చేరుకున్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.ఆయన ఈ అంశంపైనే పార్టీ పెద్దలతో చర్చిస్తారని,కిషన్ రెడ్డితో చర్చించిన తరువాత కొత్త అధ్యక్షుడి ఎంపికపై ప్రకటన రావొచ్చనే ప్రచారం సాగుతోంది.

**అనేక అంశాలు పరిగణనలోకి తీసుకుని కొత్త చీఫ్ ఎంపిక..?**

తెలంగాణబీజేపీ కొత్తబాస్ ఎంపికపై ఇప్పటికే పలు దఫాలుగా నేతల అభిప్రాయాలను సేకరించింది బీజేపీ నాయకత్వం.రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఉన్న బీజేపీని మరింత దూసుకెళ్లేలా కొత్త నాయకత్వం ఎంపిక ఉండాలని అధిష్టానం భావిస్తోంది. పార్టీ కొత్త అధ్యక్షుడి ఎంపిక విషయంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రాంతాలు, సామాజిక సమీకరణాలు వంటి అంశాలను లెక్కలోకి తీసుకుంటూనే,రాష్ట్రంలోని నేతలందరినీ సమన్వ యం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లే విధంగా ఉండే నాయకుడికి కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది.

**క్లారిటీ ఇచ్చిన బండి సంజయ్..!**

బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ వంటి నేతల పేర్లు అధ్యక్ష రేసులో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే తాను పార్టీ అధ్యక్ష రేసులో లేనని బండి సంజయ్ క్లారిటీ ఇచ్చేశారు.ఈ అంశంలో పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని ఈటల రాజేందర్ చెబుతూ వస్తున్నారు.ఈసారి తెలంగాణలో కచ్చితంగా అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తోంది.

పరిస్థితులు కూడా అందుకు అనుకూలంగా ఉన్నాయని, వాటిని మరింత మెరుగుపరి చేలా కొత్త అధ్యక్షుడి ఎంపిక ఉండాలని కసరత్తుచేస్తోంది. అయితే కేవలం కొత్త అధ్యక్షుడి ఎంపికతో పార్టీ నాయకత్వం సరిపెడుతుందా ? పార్టీలో మరిన్ని మార్పులు చేర్పులు ఉంటాయా ? అనే అంశం కూడా ఆసక్తిరేపుతోంది.

**రేసులో ఉన్నది వీరేనా..?**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణతో పాటు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేరు షార్ట్ లిస్ట్ అయినట్టు సమాచారం అయితే,రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల పరిశీలకురాలుగాఉన్న శోభా కరంద్లాజే ఇప్పటికే రాష్ట్ర నేతల నుంచి అభిప్రాయాన్ని తీసుకుని అధిష్టానానికి రిపోర్ట్ ఇచ్చారు.

# భద్రత పథకం ద్వార పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా

### - మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత, ఎక్స్ గ్రేషియా చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ

### – ఇటీవల మరణించిన కుటుంబానికి భద్రత చెక్కులు అందజేసిన ఎస్పీ

**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 24 తెలంగాణ పత్రిక:** పోలీసు భద్రత పథకం పోలీసు కుటుంబాలలో కొత్త వెలుగులు నింపుతూ, ఆర్థిక భరోసా కల్పిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. వనపర్తి మార్చి-24: సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పిసి-508 కుటుంబానికి పోలీసు భద్రత నుండి మంజూ రైన 8,00000/- లక్షల చెక్కును, శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మి,కుమా ర్తె,సాహితి వారి కుటుంబసభ్యులకు కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ భద్రత చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు. అదే విధంగా భద్రత స్కీమ్ ద్వారా చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థికభరోసా కలుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమములో పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఉన్నారు.



## సవాలుగా జీఎస్టీ అక్రమాల కేసు..?

కరీంనగర్: జగిత్యాల కేంద్రంగా జరిగిన జీఎస్టీ మోసం కథ ఎటూ తేల డం లేదు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోని ఐటీసీ (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) రూపంలో జరిగిన అక్రమ బాగోతం తాలూకు విచారణ ఇంకా నడుస్తూనే ఉంది. సుమారు 9 నెలల కిందట జగిత్యాలకు చెందిన జీఎస్టీ ప్రాక్టీషనర్ తప్పుడు ధ్రువపత్రాలతో బోగస్ సంస్థలను ఏర్పాటు చేసి దాదాపుగా రూ.288 కోట్ల ఆర్థిక మోసానికి పాల్పడ్డారని అధికారులు గుర్తించారు. కాగితాలపైనే సృష్టించిన పలు బోగస్ కంపెనీలకు ఆ సొమ్మును బదలాయించారు. ఈ అడ్డగోలు వ్యవహారాన్ని ఆలస్యంగా గుర్తించిన వాణిజ్య పన్నుల అధికారులు మొదట విస్తుపోయారు. తీరిగ్గా తేరుకుని బాధ్యుడిగా గుర్తించిన వ్యక్తి కార్యాలయంలో సోదాలు చేపట్టారు. పలు పత్రాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేసి అరెస్ట్ చేయించారు. తరువాత ఈ విచారణను హైదరాబాద్ నుంచి వచ్చిన వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ అధికారులు చేపట్టారు. తమ సంస్థలను మూసివేయమని జీఎస్టీ ప్రాక్టిషనర్ వద్దకు వచ్చిన కొందరు వ్యాపారుల ఆధార్ కార్డులను ఉపయోగించి ఆన్‌లైన్‌లో ఈ కుంభకోణానికి తెరతీసినట్లు విచారణలో గుర్తించారు. ఇలా 32 బోగస్ కంపెనీలను ఏర్పాటు చేసి సిమెంట్, ఐరన్ వ్యాపారాలు చేస్తున్నట్లు కాగితాల్లోనే నమ్మించాడు. ఆ బోగస్ సంస్థలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో జమ అయిన మొత్తం డబ్బులను 302 మంది వ్యాపారులకు బదిలీ అ యినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. తెలంగాణలోని పలు ప్రాంతా లతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన సంస్థలకు ఈ నగదు వెళ్లినట్లు గమనించారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 24: మండలంలోని 35 పాఠశాలలకు మధ్యాహ్న భోజనం తయారీ కోసంస్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓ ఎ.రాందాస్ వంట పాత్రలను సోమవారం ఆయా హెచ్ఎం ల సమక్షంలో వంట కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు భోజనం కూరలు వండేందుకు సరిపోయే పాత్రలను ప్రభుత్వం అందించడంతో సామాగ్రి సమస్య తీరినట్లయిందన్నారు.పాత్రలను పరిశుభ్రంగా ఉంచుతూ కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం హెచ్చు నరేంద్ర కుమార్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్,పిఆర్పి వీరస్వామి ఆయా పాఠశాలల హెచ్ఎంలు వంట, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గురువారం వాహనాల వేలం




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, తేదీ 27.03.2025 అనగా గురువారం రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు, వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం వేయబడును. ఈ వాహనాలు వివిధ కేసులలో నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడిన, ఒక ఆటో, 15 ద్విచక్ర వాహనాలు వేల వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు ఉండబడున వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనగలరు. ద్విచక్ర వాహనాలకు వేలంలో పాల్గొనే వారు, రూపాయలు20 వేలు ఈ ఎం డి గా, ఒక్కొక్క వాహనానికి విడివిడిగా, గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ, ఎన్. బిక్షపతి తెలిపారు.

## చెక్ పోస్ట్ రిజిస్టర్లను అకస్మిక తనిఖీ చేసిన మార్కెట్ కమిటీ చైరన్ ఇర్పా శ్రీనివాసరావు



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) మార్చి 24 ములుగు జిల్లా వాజేడు మండలం పూసూరు చెక్పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించిన నూగూరు చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ రావు వైస్ చైర్మన్ పూనెం రాంబాబు వెంకటాపురం మార్కెట్ డైరెక్టర్ యాలం సాయి ములుగు జిల్లా లీగల్ సెల్ చైర్మన్ కిరణ్ వర్మ పాల్గొనడం జరిగింది. ప్రతిరోజు వాహన తనఖి సమాచారాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కి తెలియజేయాలని. చెక్ పోస్ట్ సిబ్బంది కీ సలహాలు సూచనలు ఇచ్చారు.

## ఆశా వర్కర్లను అరెస్టు చేసిన పోలీసులు

తొగుట, మార్చి 24, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్ ల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ కమీషనరేట్ కార్యాలయ ముట్టడికి వెళ్తున్న పలువురు ఆశా వర్కర్లను సోమవారం తెల్లవారుజామున తొగుట పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హైదరాబాద్ కోటి ప్రాంతంలో గల ఆరోగ్యశాఖ కమీషనర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి, కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించి తమ సమస్యలపై వినతి పత్రం సమర్పించేందుకు సిద్ధపడుతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆశావర్కర్లను అరెస్టు చేస్తున్న క్రమంలో తొగుట పోలీసులు కూడా వారిని అరెస్టు చేసినట్లు తొగుట పోలీస్ స్టేషన్ జందార్ మల్లేశం తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వెంకట్రావుపేట సబ్ సెంటర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు జూపల్లి భాగ్యలక్ష్మి, వడ్డే వినోద, కొయ్యడ యాదమ్మ, చేపూరి శారద, జిల్ల పద్మలతో పాటు తొగుట పిహెచ్సి పరిధిలోని కాన్వల్ ఆశా వర్కర్ పుష్పలతన్ పుష్పలత ఉన్నారు.




## తెలంగాణలో మైనారిటీల

# సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి

- కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీలకు ఏం జరుగుతుందో నాకంటే మీకే బాగా తెలుసు- రంజాన్ నెలలో పేద ముస్లిం సోదరులకు కుటుంబాలకు రంజాన్ తోఫా ఇచ్చాం -మాజీ మంత్రి హరీష్ రావు - గజ్వేల్ మదీనా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీమంత్రి హరీశ్ రావు



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని, 16 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీలకు ఏం జరుగుతుందో నాకంటే మీకే బాగా తెలుసు అని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. సోమవారం రాత్రి గజ్వేల్ మదీనా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులందరికీ కేసీఆర్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మీ అందరికీ తెలుసు నేను మంత్రిగా ఉన్నా, ఎమ్మెల్యేగా ఉన్నా కూడా గత



12 - 13 ఏండ్లుగా ప్రతి సంవత్సరం ఇక్కడ ఇఫ్తార్ విందులో పాల్గొంటున్నానని గుర్తు చేశారు.ఇది మీకు నాకు మధ్య ఉన్న విడదీయరాని బంధమని స్పష్టం చేశారు. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్ అయిపోయిందని విమర్శించారు. మైనారిటీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్కూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విలీనం చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటివరకు ఈ స్కూళ్లకు ఉన్న మైనారిటీ గుర్తింపు లేకుండా పోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని, కేసీఆర్ బిఆర్ఎస్ పాలనలో హోంమంత్రిగా మైనారిటీ వర్గానికి చెందిన మహమూద్ అలీని నియమించి గౌరవం ఇచ్చారన్నారు.ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులను నియమించినా అందులో మైనారిటీ మంత్రి ఉన్నారు, కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 మంది మంత్రులను నియమించినా అందులో ఒక్క మైనారిటీ మంత్రికి కూడా చోటు లేదన్నారు. మైనారిటీ వారు మంత్రిగా ఉండాలని, ఆ వర్గం ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు.కేసీఆర్ పాలనలో ఎక్కడా గొడవలు లేవని, కానీ ఇవాళ చాలాచోట్ల గొడవలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది బడ్జెట్లో మైనారిటీల కోసం 3 వేల కోట్లు పెట్టింది కానీ, వెయ్యి కోట్లు మాత్రమే విడుదల చేసిందని, అవి కూడా ఖర్చు చేయలేదని, దీనిపై నేను అసెంబ్లీలో ప్రశ్నించానన్నారు. 40 ఏండ్ల నుంచి అడుగుతున్నా ఇక్కడ మదీనా మసీదు మరమ్మత్తులు చేయలేదని, కేసీఆర్ హయాంలోనే పనులు చేపట్టారని, స్థలం సరిపోకపోతే 10 కోట్ల రూపాయలతో సేకరించామని కేసీఆర్ చెప్పారన్నారు. 4 కోట్ల రూపాయలతో మదీనా ఫంక్షన్ హాల్ షాదీఖానా నిర్మాణం చేపట్టారని,ప్రజ్ఞాపూర్, తూప్రాన్ తో పాటు, జిల్లాలో అంతటా ఖబరస్తాన్ పనులు చేపట్టారని పేర్కొన్నారు. కేసీఆర్ మంజూరు చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని,ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పనులను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ ఇఫ్తార్ విందులో ఫారూఖ్ హుస్సేన్ తో పాటు పలువురు ముస్లిం పెద్దలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి.!

### - జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , మార్చి 24 (తెలంగాణ పత్రిక): ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 71 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కేబినెట్ విస్తరణపై అధిష్టానం దృష్టి


### - ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24, (తెలంగాణ పత్రిక): తెలంగాణ కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఉగాది పండుగ తర్వాత కేబినెట్ విస్తరణ చేపట్టనున్నారని, ఆ మేరకు తమకు సంకేతాలు వచ్చాయని ఇటీవల అసెంబ్లీలో ఆశావాకులు ధీమా వ్యక్తం చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ వార్తలను నిజం చేసేలా తాజాగా కాంగ్రెస్ హైకమాండ్ నుంచి రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలకు పిలుపు వచ్చింది. సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీకి వెళ్లారు. ఢిల్లీలో సాయంత్రం కేసి వేణుగోపాల్ తో బేటి కాబోతున్నారు. మరోవైపు ఈ ఢిల్లీ పర్యటనలోనే కేబినెట్ విస్తరణకు ముహూర్తం, జాబితా ఖరారు చేసుకుని వస్తారని తెలుస్తోంది. విస్తరణ ఇప్పటికే ఆలస్యమైందని, సాధ్యమైనంత త్వరగా చేపట్టేందుకు అధిష్టానం సైతం రెడీగా ఉన్నదని విశ్వసనీయ సమాచారం. అన్ని వర్గాలు, జిల్లాలు, హామీలను దృష్టిలో పెట్టుకుని మంత్రి పదవుల పంపకం ఉంటుందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్ మంత్రి పదవులను ఆశిస్తున్న జాబితాలో ఉన్నారు. వీరంతా ఎవరికి వారే మంత్రి పదవి తమకే వస్తుందని ధీమాతో ఉన్నారు. ఇటీవల మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే రాజీనామాకు సైతం వెనుకాడ బోనని సంచలన ప్రకటన కూడా చేశారు. దీంతో పదవులు పంపకం కాంగ్రెస్ అధిష్టానానికి పెద్ద టాస్క్ గా మారిందని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చర్చ నడుస్తోంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మంత్రి వర్గ విస్తరణలో మంత్రిగా జాక్పాట్ కొట్టే నేతలు ఎవరో కొద్ది రోజుల్లోనే తేలిపోనుంది.

## ఆరోగ్య సంరక్షణ "ప్రథమ చికిత్స"అంశంపై అవగాహనా

గజ్వేల్ టౌన్, మార్చి 24, (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల గజ్వేల్ నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 విభాగం వారు సోమవారం" ఆరోగ్య సంరక్షణ ప్రథమ చికిత్స" అను అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ నరేష్ బాబు, డాక్టర్ శ్రీధర్,డాక్టర్ సునీత్ కుమార్,డాక్టర్ సమీక్ష లు హాజరయ్యారు. వారు తమ తమ ఉపన్యాసంలో విద్యార్థినులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ముందుగా డాక్టర్ సమీక్ష తమ సందేశంలో విద్యార్థి దశలో బిపి, షుగర్, హార్ట్ ఎటాక్ ఎందుకు వస్తాయి, ఒకవేళ వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. తదుపరి డాక్టర్ సునీత్ కుమార్ విద్యార్థినులు పౌష్టికాహారాన్ని తీసుకొని రక్తహీనతకు లోను కాకుండా చూసుకోవాలని సూచించారు. మరొక అతిథి డాక్టర్ శ్రీధర్ తమ సందేశంలో రోడ్డు భద్రత, రహదారులపై ఏ విధంగా ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు వహించాలో విద్యార్థినులకు తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన, కళాశాల ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, అధ్యాపకులు విద్యార్థులు వచ్చిన అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి బి కస్తూరి బాయ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి జయరాజులు నిర్వహించారు. అంతేకాక కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె సరోజ, జేవిఆర్ అర్చన, సరోజన, ఉమారాణి, శ్యామ్ ,శ్రీధర్, సంపత్, నరసయ్య మొదలగు అధ్యాపకేతరులు పాల్గొని విజయవంతం చేశారు.

## సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావాణి




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక: మండలంలోని వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మొగుళ్ళపల్లి తహసీల్దార్ జాలీ సునీత తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన 2 అర్జీల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తహసిల్దార్ సునీత తెలిపారు.

## కేసీఆర్ ను బర్తరఫ్ చేయాలని గవర్నర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 24,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ జీత భత్యాలు పొందుతూ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం రాజ్ భవన్, గవర్నర్ కార్యాలయంలో గజ్వేల్ కాంగ్రెస్ నేతలు పాదయాత్రగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. గత 15 నెలలుగా కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు కనిపించడం లేదని, ఇక్కడి సమస్యలు పరిష్కరించడం లేదని, సుమారు రూ 58 లక్షల జీతభత్యాలు పొంది తమను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయనను బర్తరఫ్ చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయగా,మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, న్యాయవాది సాజిద్ బేగ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన మల్లేశం కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 24)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరనించిన సురకాని మల్లేశం,కుటుంబానికి శ్రీనగర్ కాలనీ మరియు స్కూల్ అడ్డా మరియు బోయినిపల్లి గ్రామస్థుల తరుపున ఆర్థిక సహాయంగా 50000 రూపాయలు సురకాని మల్లేశం, బిడ్డ (గీతిక )పేరు మీద బ్యాంకు లో ఫిక్సిడ్ డిపాసిట్ చేయడం జరిగింది ఆపదలో సహకారం అందించిన మెరుపుల గంగాధర్,అనంతుల అంజయ్య, బొజ్జ ప్రభాకర్, పత్రి సంపత్, మెరుపుల జలందర్, గుంటి జలందర్, మొగుళోజి శ్రీకాంత్, ఆనంతుల సాయికృష్ణ, నక్క ప్రశాంత్, ఆనంతుల పవన్ కళ్యాణ్, దుద్దెల నవీన్, మరియు నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న గ్రామ పెద్దలకు గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## కష్ట పడ్డ కార్యకర్తలకు గుర్తింపు

### ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్

కొండపాక, మార్చి 24,(తెలంగాణ పత్రిక):కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నికైన ముగ్గురిని పబ్బోజు వీర బ్రహ్మం, దుంపలపల్లి శ్రావణ్, ఆకారం సరోజ శ్రీనులను సోమవారం ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఆత్మ కమిటీ డైరెక్టర్లు మాట్లాడుతు మా నియమానికి సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, దామోదర రాజానర్సింహా, మైనంపల్లి హనుమంతరావు, కొమ్ము విజయ్ కుమార్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఉపసర్పంచ్ నర్సింగారావు, నాగరాజు, కుంచెం రవి తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్షల కీలక ఘట్టంలో నిజ నిర్ధారణ

## ర్యాంకులు పంట కోసం అనుకూల టీచర్లు - అనుకూలంగా ఉన్న టీచర్ల కే విధి నిర్వహణలా..!?

## ప్రైవేట్ మరియు ప్రభుత్వం పాఠశాల యాజమాన్యం భాయ్ భాయ్ - కష్టపడి చదివే విద్యార్థులకు న్యాయం జరిగేనా?

## పాఠశాలలో ర్యాంకులు పంట కోసం అష్ట కష్టాలు పడుతున్న యాజమాన్యం....

అశ్వరావుపేట మార్చి 24 (తెలంగాణ పత్రిక): చదువును అభ్యసిస్తున్న విద్యార్థులలో మొదటి ఘటం పదో తరగతి ఇటువంటి ఘటాన్ని దాటేందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు అనేక రకాలుగా శిక్షణలు మరియు ప్రత్యేక క్లాసులను నిర్వహించి పరీక్షల్లో విజయాలు సాధించేందుకు కృషి చేసేందుకు వెనకాడరు ప్రైవేటు పాఠశాల యాజమాన్యం అయితే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు వారు తీసుకుంటున్న జాగ్రత్తలు విద్యాభ్యాసాలు చేస్తున్న ఉపాధ్యాయుల పని దినాలు రెట్టింపు కలగటం ఎంతో శ్రమతో కూడుకున్నదని చెప్పుకోవచ్చు వారి కష్టాన్ని కి విలువ కట్టలేదని పదవ తరగతి ర్యాంకులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను అడిగితే చెబుతారు ఉపాధ్యాయులు ఎంత కష్టపడితే అంత ర్యాంకుల పంట పండిందని అలాగే ప్రభుత్వ పాఠశాలలు సైతం విద్యార్థులకు ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించేందుకు ప్రభుత్వం బడ్జెట్ సైతం ప్రవేశపెడుతూ విద్యార్థులకు అన్ని వసతులను సమకూర్చటంలో ఆయా స్కూల్ ప్రధానోపాధ్యాయులు పడుతున్న కష్టాలు ఎంత అంతా కావని ప్రభుత్వం సైతం మెచ్చుకుంటుంది ఇదంతా ఒక ఎత్తైతే ర్యాంకులు పంట పండించేందుకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు మరియు ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం వంకర బాటలు పడుతున్నాయా నిజానికి ర్యాంకు పంటల కోసం ఇన్విజిలేటర్ సైతం సంతోషపెడుతున్నారా!

వారి ఆనందాలకు ఆశ్రమ గురుకులం రెసిడెన్షియల్ వంటి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బడ్జెట్ను సైతం సొంతంగా కేటాయిస్తున్నారా! నిజానికి విద్యార్థులు ర్యాంకులు పంట పండిస్తే ఉపాధ్యాయులు పడిన కష్టానికి గుర్తింపు ఇస్తుందని వంకర బాటను పడుతున్నారా! ఏది నిజం నిర్ధారణ తెలుసుకోలేని పరిస్థితిలో ప్రజానీకం ఉందా! విద్యార్థుల తల్లిదండ్రులు అలజడలకు ఉపాధ్యాయులు వేసే మంత్రాలు పలుస్తాయా! ఒక్కటి కాదు అనేక అనుమానాలకు సుస్థి చెప్పే విధానమే పదవ తరగతి పరీక్ష ఫలితాలు

**పదవ తరగతి కు అనుకూలంగా స్పందించే టీచర్ల కే డ్యూటీలు**

పదవ తరగతి పరీక్ష కీలకంగా రాసే విద్యార్థులకు ఉపాధ్యాయులు సైతం సహకారాలు ఉండాల్సిందే ఉదాహరణకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల పరిధిలోని సున్నం బట్టి, మావుళ్ళవారి గూడెం, నారాయణపురం, అశ్వరావుపేట. వంటి పట్టణాలలో విద్యార్థులు 596 మంది పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారు. ఇటువంటి విద్యార్థులకు పరీక్ష సమయం నందు అనుకూలంగా స్పందించే ఉపాధ్యాయులకు మాత్రమే పరీక్షా కేంద్రంలో విధినిర్వహణలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం ఒక్క అశ్వరావుపేట పట్టణంలో కేవలం మూడు సెంటర్లు మాత్రమే పరీక్షా కేంద్రాలనిర్వహించడం జరుగుతుంది. ఇటువంటి కేంద్రాలలో అశ్వరావుపేట బాయ్స్హై స్కూల్ అశ్వరావుపేట గర్ల్స్ హై స్కూల్ అ శ్వరావుపేట కేంద్రలలో నిర్వహించగా నారాయణపురం, మామిళ్ళ వారి గూడెం, గుమ్మడవెల్లి,ప్రాజెక్టు హైస్కూల్. విద్యార్థులు మండల పరిధిలోని సున్నం బట్టి గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది.

**ఒక సెంటర్లో పని చేసే ఉపాధ్యాయులను**
**మరో పరీక్ష కేంద్రాల్లో విధినిర్వహణలు**

ఒక్క అశ్వరావుపేట పట్టణంలోని 596 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరవుతున్నట్లు అధికారకంగా లెక్కలు కనిపిస్తున్నాయి ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కేవలం మూడు కేంద్రాల్లో ఉన్న ఏదో ఒక సెంటర్లో పరీక్ష కు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టారు ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం గుమ్మడవల్లి, నారాయణపురం, సున్నం బట్టి, ప్రాజెక్ట్ హై స్కూల్. వంటి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అశ్వరావుపేట పరీక్ష కేంద్రాలలో విధులకు హాజరయ్యేందుకు కొందరు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం అలాగే అశ్వరావుపేట బాయ్స్ హై స్కూల్ మరియు గర్ల్స్ హై స్కూల్ నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులు సున్నం బట్టి పరీక్ష కేంద్రంలో విధులకు హాజరయ్యేందుకు కొందరు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లు విశ్వసనీయ సమాచారం

**చదువులో ముందుండే విద్యార్థులకు గట్టి కాలమే!**

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువులో ముందుండి కష్టపడే విద్యార్థులకు నిజంగా గట్టి కాలమే అని చెప్పుకోవచ్చు కొందరు వల్ల మంచిర్యాంకులను సైతం కోల్పోయే ప్రమాదం కూడా పొంచి ఉందని తల్లిదండ్రుల్లో ఆవేదన కలగక మానదు నిజానికి చిన్నతనం నుండి అన్ని తరగతులలో మంచి నైపుణ్యాన్ని చాటే విద్యార్థులకు పదోతరగతి ఘటం పెద్దగా కష్టం కాదని దేమాగా ఉన్నప్పటికీ కొందరు ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మాత్రం మా పాఠశాలలో పదవ తరగతి పాస్ ఉత్తీర్ణత పూర్తి స్థాయిలో ఉండాలని వారు చేస్తున్న పనుల వల్ల కష్టపడే విద్యార్థులకు కష్ట కాలమే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను స్థానిక పరీక్షా కేంద్రంలోని విధులను నిర్వహించడం వల్ల కష్టపడే విద్యార్థికి కష్టపడని విద్యార్థికి కూడా ఒకే న్యాయం జరుగుతుందని తల్లిదండ్రుల ఆవేదన.

**పరీక్ష కేంద్రాలలో ఇన్విజిలేటర్ ప్రధాన పాత్ర**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది పదో తరగతి చదువుతున్న విద్యార్థుల పరీక్ష కేంద్రాలలో ఇన్విజిలేటర్ దే ప్రత్యేక పాత్ర ముందుగా

1. వీరు పరీక్ష కేంద్రానికి ఎనిమిది గంటల8. 30 నిమిషాల కు సెంటర్ హాజరు కావాలి.
2. పరీక్షా కేంద్రంలోని అమ్మాయిలను మహిళ ఉపాధ్యాయులు తనిఖీలు నిర్వహించాలి.3. ఇన్విజిలేటర్ల ని లాటరీ ద్వారా రూమ్ కేటాయించడం జరుగుతుంది.
4. ఇన్విజి లెటర్ అందరూ కూడా 9 గంటల్లో గా వీరికి కేటాయించిన పరీక్ష హాలుకు వెళ్ళిపోవాలి.
5 . ఎగ్జామ్స్ సెంటర్ లోకి వెళ్లే ముందు తప్పకుండా ఐడెంటిటీ కార్డు ధరించాలి.
6. విద్యార్థులు దగ్గర ఇతర ఇతర పేపర్లు ఏమీ లేకుండా చూసుకోవాలి.
7. ఓఎంఆర్ షీట్లను విద్యార్థులకు ఇచ్చేటప్పుడు వారి పేర్లు బెగ్గరంగా చదువుతూ ఇవ్వాలి తమదే అని సరి చేసుకోవాలి.8. మెయిన్ ఆన్సర్ షీట్ పై ఎస్ ఎన్ ఓ ఉందా! లేదా !చెక్ చేసుకోవాలి.
9. అలాగే మెయిన్ షీట్ పైన నెంబర్లు ఉన్నాయా! లేదా! సీరియల్ గా ఉన్నాయా చూసుకోవాలి.10. విద్యార్థులు ఓఎంఆర్ పై సంతకం చేసిన తర్వాతనే వీరు నిర్ధారించుకొని సంతకం చేయాలి మెయిన్ ఆన్సర్ సీటుపై సంతకం చేయాలి
11.9.25 %ఖ.ఎ% స్టిక్కర్స్ వెయ్యటం సంతకం చేయటం అయిపోవాలి
12. అకౌంట్ చేసే ముందు వారి హాల్ టికెట్లను చెక్ చేయాలి
13. ఓఎంఆర్ షీట్లపై బిట్ పేపర్ గ్రాఫ్ పైన మెయిన్ ఆన్సర్ సీటు నెంబర్ వేయించాలి
14. ఎక్కడా కూడా హాల్ టికెట్ నెంబర్ రాయవద్దు క్వశ్చన్ పేపర్ పైన మాత్రమే ప్రతి పేజీలో హాల్ టికెట్ నెంబర్ వేయమని సూచించాలి
15. విద్యార్థుల దగ్గర ఎలక్ట్రానిక్ పరికరాలు క్యాలిక్యులేటర్లు చరవాణిలు లేకుండా చూసుకోవాలి
16. పార్ట్– బి పైన మ్యాపు గ్రాఫ్ పైన ఇన్విజిలేటర్ సంతకం చేయాలి
18. ఒక్కో విద్యార్థిని కి మేయన్ ఆన్సర్ షీట్ గ్రాఫ్లు ఎన్ని సప్లై చేయబడ్డాయో పూర్తి సమాచారం ఉండాలి
19. ఎగ్జామ్ రాయటం పూర్తి అయిన తర్వాత చివరి పేజీలో విద్యార్థుల చేత దా ఇండ్ అని రాయించి ఇన్విజిలేటర్ సంతకం చేయాలి
20. విద్యార్థులను బయటకు మాటిమాటికి పంపరాదు ఒకవేళ టాయిలెట్ పంపించగలిగితే వారిని అబ్జర్వేషన్ లో ఉంచాలి
21. ఎగ్జామ్ అయిపోయే వరకు విద్యార్థులను బయటకు పంపించకుండా చూసుకోవాలి
22. టైం పూర్తి అయిపోయాక విద్యార్థుల నుంచి ఆన్సర్ షీట్ అందరి వద్ద నుండి తీసుకొని ఒకసారి నెంబర్ చెక్ చేసుకుని విద్యార్థులందరినీ ఒకేసారి బయటకు పంపించాలి
23. ప్రతిరోజు 24 పేజీల ఆన్సర్ బుక్లెట్ ఇవ్వాలి
24. విద్యార్థుల ఆన్సర్ పేపర్ కి ట్యాగ్ చేసేటప్పుడు బిట్ పేపర్ చివరగా ట్యాగ్ చేయమని చెప్పాలి కొంతమంది విద్యార్థులు పొరపాటున పార్టు బి బదులు క్వశ్చన్ పేపర్లు ట్యాగ్ చేసి బిట్ పేపర్ ను ఇంటికి తీసుకెళ్లే ప్రమాదం ఉంది దీనిని తప్పకుండా గమనించాలి
25. విద్యార్థులు దగ్గర నుండి ఆన్సర్ షీటు తీసుకున్నాక అవి వరుస క్రమంలో పెట్టాలి
26. ఆన్సర్ సీట్లను సంబంధిత వ్యక్తులకు మాత్రమే ఇవ్వాలి
27. ఆన్సర్ సీట్లు బండి ప్యాక్ అయ్యేంతవరకు సహకరించాలి
28. ఇతర వ్యక్తులకు ఎగ్జామ్ హాల్ లోనికి అనుమతులు ఇవ్వరాదు
29. ఇన్విజి లేటర్ ఎగ్జామ్ హాలును మరవకూడదు
30. ఏదైనా అవసరమైన బయటకు వెళ్లాల్సి ఉంటే రిలీవర్ని పెట్టి వెళ్ళాలి
31. ఇన్విజిలెటర్ దగ్గర చరవాణి లు ఉండరాదు
32. గ్రౌండ్ లెవెల్ లోని ఇన్విజిలేటర్ మెయిన్ కాబట్టి ఎగ్జామ్ సంతృప్తికరంగా నడపగలిగితే సెంటర్ మంచిగా ఉంటుందని ప్రభుత్వం గుర్తిస్తుంది
33. మెయిన్ ఆన్సర్ బుక్ లేట్ ని సీరియల్ గా ఉండేలా చూసుకోవాలి
34. పత్రాలు అదే రోజున కు సంబంధించినవా! కావా! సబ్జెక్టు డినామిషన్స్, మీడియం, కోడ్ లను చూసుకోవాలి
35. రాంగ్ క్యూస్షన్ పేపర్ వస్తే సిఎస్ లేదా డి ఓ లకు రిటర్న్ చేయాలి
36. ఇన్విజిలేటర్ సెట్టింగ్ అరేంజ్మెంట్ ను మార్చకూడదు
37. ఒకే స్కూల్ పిల్లలను వరుసగా లేటుగా వస్తే సిఎస్ లేదా డిఓ కి తెలియజేయాలి
38. ఫోటో అటెండెన్స్ షీట్ పై విద్యార్థులు సంతకం చేయాలి తర్వాత పేజీలో ఇన్విజిలేటర్ సంతకం చేయాలి
39. ఎవరైనా విద్యార్థులు ఒకరు బదులు మరొకరు పరీక్ష రాసినట్లు గమనిస్తే సీఎస్ మరియు డివోలకు తెలియజేయాలి ఇది చాలా కీలకమైనది
40. దారములు కట్టేటప్పుడు జారుడు ముడి లేకుండా చూసుకోవాలి
41. ఎవరైనా విద్యార్థి మెయిన్ ఆన్సర్ బుక్ లేట్ కి కట్టాల్సిన వాటిని ట్యాగ్ చేయకపోతే ఒక రిటర్న్ రిపోర్టును సి ఎస్ కు ఇవ్వాలి
42. మాల్ ప్రాక్టీస్ విషయంలో అడిగిన వివరాలు ఇన్విజి లెటర్ ఇవ్వాల్సి ఉంటుంది
43. పరీక్ష ముగియటానికి పది నిమిషాలు ముందే విద్యార్థుల చేత ట్యాగ్ వేయించాలి
44. ఓఎంఆర్ పై బార్ కోడ్ డిస్టర్బ్ చేయకుండా చూడాలి
45. ఆబ్సెంట్ విద్యార్థుల విషయంలో ఓఎంఆర్ ను రెడ్డి ఇంకుతో క్యాన్సిల్ చేసి కొట్టు వేయాలి బార్ కోడ్ డిస్టుబ్ చేయరాదు
46. ఇన్విజిలేటర్ మెయిన్ ఆన్సర్ బుక్ లేట్ లోని వెట్ స్పేస్ ను లేదా మిగిలిన పేజీలను స్టిక్ చేయాలి
47. సమాధాన పత్రాలు తీసుకునే ముందు అన్ని వివరాలు అన్ని వివరాలు రాయబడినవా! లేదా! అని పరిశీలించాలి
48. ఆన్సర్ సీటును పరస్పరం మార్చుకోకుండా చూడాలి. ఈ పరిస్థితులలో మాల్ ప్రాక్టీస్ వర్తిస్తుంది
49. ఇన్విజిలేటర్ మెయిన్ ఆన్సర్ బుక్ లైట్ గ్రాఫ్ మ్యాప్ పార్ట్ బి ల పై పూర్తి సంతకాలు






ఇటువంటి సూచనలను తప్పక పరిశీలించాలి. కానీ కొందరు ప్రవేట్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెంచుకునేందుకు అనేక అడ్డదారులను ఎంచుకొనడంతో కష్టపడే విద్యార్థులకు న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వం నియమించిన

ఇన్విజిలెటర్ కొందరు కాఖాలు పట్టి వారి కి విందులు సైతం ఏర్పాట్లు చేసినట్లు మండలమే కాకుండా నియోజకవర్గం లో సైతం గట్టిగానే విమర్శలు కొనసాగుతున్నాయి పరీక్షా కేంద్రాలకు హాజరు కాకుండా ఉండేందుకే వీరికి కొన్ని ప్రత్యేకమైన నిధులను సైతం ఏర్పాట్లు చేశారని ప్రచారం సైతం కొనసాగుతుంది. ఏది ఏమైనా 2024 25 సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మండలంలోని కాకుండా నియోజకవర్గం లోని ఎంత మంది ఉత్తీర్ణశాతం తో పాటు ర్యాంకులు పంట పండిస్తారు వేచి చూడాలి మరి...

# ట్రిపుల్ ఐటీపై కోటి ఆశలు..!



ఖమ్మం: రాష్ట్రంలో మరో రెండు ట్రిపుల్ ఐటీ కళాశాలలను నెలకొల్పాలని సర్కారు యోచిస్తోంది. మరోవైపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాంకేతిక విశ్వవిద్యాలయం కొలువుదీరాలని వేలాది మంది విద్యార్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఏజెన్సీ జిల్లాగా పేరొందిన ప్రాంతంలో సంప్రదాయ ఇంజినీరింగ్ కోర్సులతో పాటు మరికొన్ని కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తే నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు పడనున్నాయి. బాసరలోని రాజీవ్గాంధీ సాంకేతిక, వైజ్ఞానిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూ కేటీ)కి అనుబంధంగా మరో రెండు కొత్త ప్రాంగణాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే విద్యాసంవత్సరం నుంచే ఒక్కటైనా అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. సంప్రదాయ ఇంజినీరింగ్ కోర్సులతో పాటు అదనంగా బయోటెక్నాలజీ, ఫార్మా టెక్నాలజీ వంటి ఇంజినీరింగ్, బయో సైన్స్ సమ్మేళనంతో కూడిన మల్టీ డిసిప్లినరీ కోర్సులను అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటికే ఉత్తర తెలంగాణలో ట్రిపుల్ ఐటీ కళాశాల ఉన్నందున ఈసారి దక్షిణ తెలంగాణలో ఏర్పాటుచేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పేరు ప్రధానంగా తెరపైకి వస్తుండటంతో ఇక్కడి విద్యార్థి లోకం కోటి ఆశలతో ట్రిపుల్ ఐటీ కోసం ఎదురుచూస్తోంది. ఇప్పటికే ఖమ్మం మినహా మిగతా ఉమ్మడి జిల్లాల్లో విశ్వవిద్యాలయాలు కొలువుదీరా యి. ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం నెలకొల్పాలని విద్యార్థులు, వి ద్యావేత్తలు, మేధావులు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారు. రాజకీయ పరంగానూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్కు కంచుకోటగా ఉంది. గడిచిన శాసనసభ ఎన్నికల్లో హస్తం పార్టీకి అత్యధిక అసెంబ్లీ స్థానాలు కట్టబెట్టింది. గతంలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడి ప్రజలు ఏమి కోరినా కాంగ్రెస్ ప్రభుత్వం కాదనబోదని హామీ ఇచ్చారు. ఈనేపథ్యంలో ట్రిపుల్ఐటీ కళాశాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నెలకొల్పేలా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్టుబట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

హైదరాబాద్ తర్వాత విద్యాహబ్గా విరాజిల్లు తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు ఆస్థాయిలో విద్యాసంస్థలు కొలువుదీరలేదన్న నిరాశ విద్యార్థి లోకాన్ని వెంటాడుతోంది. ఖమ్మం జిల్లాలో 1,211, భద్రాద్రిజిల్లాలో 1,299 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లలున్నాయి. ఏటా దాదాపు 35 వేల మంది విద్యార్థులు పదోతరగతి పూర్తిచేసుకుంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ట్రిపుల్ ఐటీ కళాశాల నెలకొల్పితే విద్యాపరంగా అద్భుతమైన ప్రగతి సాధించే అవకాశాలుఉన్నాయి. ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పాటైతే ఇంటర్ రెండేళ్లు, బీటెక్ నాలుగేళ్ల మొత్తం ఆరేళ్ల కోర్సు అందుబాటులోకి రానుంది. ఫలితంగా వేలాది మంది ఏజెన్సీ విద్యార్థులకు నాణ్యమైనసాంకేతిక విద్య అందనుంది. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల నుంచి బాసర దూరంగా ఉండటం, ట్రిపుల్ ఐటీ కోర్సులపై పెద్దగా అవగాహన లేకపోవటంతో ఇప్పటివరకు ఉభయ జిల్లాల నుంచి విద్యార్థుల ప్రాతినిధ్యం సరైన స్థాయిలో లేదు.

# గ్రామ రెవెన్యూ ఉద్యోగులతో ప్రజలకు ఎంతో మేలు

## తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి

పినపాక,మార్చి 24(తెలంగాణ పత్రిక): గ్రామీణ ప్రజలకు గ్రామ రెవెన్యూ అధికారులతో ఎంతో మేలు జరుగుతుందని పినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధించేందుకు రెవిన్యూ ఉద్యోగుల వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ గ్రామసమస్యలను ఉన్నతాధికారులచే పరిష్కరించే విధంగా గ్రామ రెవెన్యూ ఉద్యోగులకు కృషి చేస్తున్నారన్నారు గ్రామాలలో ప్రజల వివరాలు కుల ఆదాయ విద్యా ధృవీకరణ పత్రాల ఎంపికలో ప్రధాన భూమిక పోషించడం జరుగుతున్నదని పేదప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అర్హుల ఎంపికకు గ్రామ రెవెన్యూ ఉద్యోగులు ఎంతోదో హదపడతారని అన్నారు గ్రామాలలో ఉన్నభూసర్వేల విపత్తుల సమాచారం ప్రభుత్వ భూములను గుర్తించడం అధికారులకు తెలియ జేయడం జరుగుతుంది అన్నారు ప్రభుత్వంలో గతంలో వీఆర్ఏ వీఆర్వో లుగా పని చేసే వారికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది అ న్నారు.



గ్రామాలలో రెవిన్యూ అధికారులు లేకజిల్లా మండల అధికా రులు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి ప్రజలకు మేలు చేయాలని శుభసంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పలనా అధికారులు పోస్టులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు.

# పంట బీమా.. అరకొరగా పరిహారం?

కొత్తగూడెం: ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోతున్న రైతులను ఆదుకునే మార్గాలు కనిపించటం లేదు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫసల్బీమా పథకం రాష్ట్రంలో అమలుకు నోచుకోవటం లేదు. కొన్నేళ్లగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పంటలు నష్టపోతున్న రైతులకు అరకొరగా పరిహారం చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకొంటోంది. ఫసల్బీమా పథకంతో అనుసంధానమై సమగ్ర పంటల బీమా పథకాన్నిరూ పొందించి అన్నదాతలను ఆదుకుంటామని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించినా మార్గదర్శకాలు వెలువడలేదు. ఉభయ జిల్లాల్లో సెప్టెంబర్ మొదటి వారంలో అతిభారీ వర్షాలు, వరదలు అన్నదాతలకు గుండెకోత మిగిల్చాయి. ఖమ్మం జిల్లాలో 68,345, భద్రాద్రి జిల్లాలో 2,982 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. జిల్లా అధికారులు పంట నష్టం వివరాలను ఉన్నతాధి కారులకు నివేదించినా ప్రభుత్వం నుంచి పరిహారం అందలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పంటల బీమా పథకానికి సంబంధించిన మార్గద ర్శకాలను ప్రభుత్వం ముందే విడుదల చేసి ఉంటే ఎంతోకొంత ఉపశమనం లభించేదని వాపోతున్నారు. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు రైతులకు వేదన మిగిల్చాయి.

## డ్యాన్స్ స్టూడియోను ప్రారంభించిన టీఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 24) ఆదివారం రోజు రాత్రి జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిస్టి డ్యాన్స్ స్టూడియోను టి ఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై.నరోత్తం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మోహన్ గోవింద్ మహేష్ మధు విశాను సంతోష్ పొల్లసింగ్ రూప్ సింగ్ గణేష్ రాజు ప్రేమ్ మరి జాగు సంజీవ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## కలాన్ శెట్టిపల్లిలో రైతు ఆత్మహత్య



వెల్దుర్తి మార్చ్ 24 తెలంగాణ పత్రికకలానుశెట్టిపల్లిఓ రైతుమృతి సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన పడిగేవెంకట్ స్వరూప దంపతుల కుమారుడు పడేగే అనిల్ కుమార్ 30శుక్రవారం మధ్యాహ్నం తన పోలం వద్దే పురుగుల మందు సేవించారు.గమనించిన రైతులు చుట్టుపక్కలవారు కుటుంబసభ్యులకుసమాచారంఅందించడంతో చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ తరలించారు.అనిల్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యంఅందించేదుకు నగరంలోని గాంధీ హాస్పిటల్ కుతరలించారు.చికిత్స పొందుతూఅనిల్ సోమవారం మృతి చెందారు.మృతునికి వివాహం జరుగాగాభార్యదీప కూతురు ఉన్నారు.అప్పుల బాధతోనే అనిల్ ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. చేతికొచ్చినకొడుకుఆత్మహత్య చేసుకకోని విగత జీవి కావడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి గ్రామంలో విషాదం నెలకొంది.

## విశ్రాంత మండల విద్యాశాఖాధికారికి ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,24 (తెలంగాణ పత్రిక):భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్(టీ) గ్రామానికి చెందిన విశ్రాంత మండల విద్యాశాఖాధికారి పోలాల తిరుపతి రెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, హన్మకొండ లోని వారి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారి ఇంటికి వెళ్లి తిరుపతి రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుటపడేవరకు డాక్టర్ల సూచనల మేరకు విశ్రాంతి పొందాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం అక్కడి నుండి ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలకు తన వాహనంలో హైదరాబాద్ పయనమయ్యారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో అధిక వడ్డీ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలను అరికట్టాలి

### బిజేపి (బిజెఎంసి) రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి



సత్తుపల్లి, మార్చి 24 (తెలంగాణ పత్రిక)ఏజెన్సీ ప్రాంతాల్లో అధిక వడ్డీ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలను అరికట్టాలని బిజెపి (బిజెఎంసి) రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గంజాయి, ఆన్లైన్, బెట్టింగ్ ముఠాలు ఫైనాన్స్, ఈఎంఐ మాఫియా తదితర వాటిని అరికట్టాలని ఆయన తెలిపారు. యువత అధిక వడ్డీల ప్రభావంతో భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు అధిక వడ్డీలు వసూలు చేస్తూ సామాన్య ప్రజల జీవితాలను అంధకారంలోకి నెడుతున్నారని ఆరోపించారు. సామాన్య, పేద మధ్యల తరగతి ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వారు అధిక వడ్డీలకు ఇచ్చి ముక్కు పిండి వసూలు చేస్తుండటంతో వారి పరిస్థితి దయనీయంగా మారుతోంది. దీంతో కొందరు అప్పులు చెల్లించ లేక, వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలను అరికట్టాలని ఏజెన్సీ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ముందు నిరసన కార్యక్రమం

### - క్రిమిలేయర్ బిల్లును కూడా చట్టం చేయాలని. డిమాండ్- కార్యక్రమంలో పాల్గొన్న. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్




కొత్తగూడెం ఆర్ సి మార్చి 24 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మాలమహానాడు జాతీయ అధ్యక్షులు, ఎర్రమళ్ళ.రాములు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు నాలుగు అంశాలపై నిరసన కార్యక్రమం నిర్వహించి తదనంతరం క్రింది నాలుగు డిమాండ్లతో జిల్లా కలెక్టర్ కి, మెమొరండం ఇవ్వడం జరిగింది . 1. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేసినందుకు వ్యతిరేకంగా. 2. ఏకసభ్య కమిషన్ చెప్పినట్టు క్రిమిలేయర్ విధానాన్ని కూడా చట్టం చేయాలి. 3. కొత్తగూడెం నియోజకవర్గం లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని వచ్చే నెల మహనీయుల జయంతులు ఉన్న కారణంగా ఆ భవనాన్ని మనుగడ లోకి తీసుకువచ్చి మరమ్మతులు మరియు పెయింటింగ్ వేయించాలని. 4. ఇళ్ల స్థలాల కొరకు కొత్తగూడెంలో నీ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విలేకరుల న్యాయమైన సమస్యపై పరిష్కారం చూపించాలి. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ తెలంగాణలో పర్యటించిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ఎస్సీ వర్గీకరణతో పాటు క్రిమినర్ విధానాన్ని కూడా చేయాలని సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎస్సీ వర్గీకరణ చేసి క్రిమిలేయర్ విధానాన్ని ఎందుకు ఆపినట్టు ఆ లోగుట్టు ఏంటో తెలియజెప్పాలని ఎస్సీ వర్గీకరణ చేయడం వలన పేద మాల సామాజిక వర్గానికి నష్టం జరుగుతుందని, పేదలు ఎటైనా పోనీ ధనిక వర్గానికి చెందినటువంటి మాల ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని, క్రిమిలేయర్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో లోపాయికార ఒప్పందం ప్రకారం చట్టం చేయలేదని, దీనికంతటికి కారణం మాల ఎమ్మెల్యేలు ఎంపీ లేనని తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తానన్నప్పుడు కనీసం రాజీనామాలు చేస్తామని బెదిరింపు కూడా బెదిరించలేని,చాతగాని చవట దద్దమ్మలు మాల ఎమ్మెల్యేలు ఎంపీలు అని తీవ్రంగా విమర్శించారు. ఈ చేతగాని కొజ్జా మాల ఎంపీ, ఎమ్మెల్యేల తో మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కొట్లాడి ఎస్సీ వర్గీకరణ చేశారని గొప్పలు చెప్తూ ప్రభుత్వాలు పద్మశ్రీ అవార్డులు కూడా ఇచ్చాయి. అదే మందకృష్ణ మాదిగ కి సవాల్ విసురుతున్నాం చాతనైతే క్రిమిలేయర్ విధానాన్ని కూడా చట్టం చేయించి ఇవ్వాలని పోరాటం చేయాలి ఒకవేళ క్రిమిలేయర్ విధానం చట్టం అయితే గనక మందకృష్ణ మాదిగకు భారతరత్న ఇచ్చేవరకు మాలలందరం ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి తన ఆర్థిక బలం అధికారబలం ఉపయోగించి ఎస్సీ వర్గీకరణ కొరకు సుప్రీంకోర్టులో కొట్లాడి ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేశానని మురిసిపోతున్నాడు. మేము డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులం మేము రోడ్లమీద పడి కొట్లాడం పిరికిపందల్లాగా అమరులం కాము మాకు ఆయన ఇచ్చిన రెండు ఆయుధాలు ఉన్నాయి ఒకటి పెన్ను, రెండవది ఓటు, పెన్ను పేపర్ ద్వారా సుప్రీంకోర్టులను ఆశ్రయిస్తాం . ఓటు ద్వారా వచ్చే ఎన్నికలలో మాలలకు వ్యతిరేకంగా పనిచేసిన పార్టీలకు తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించినారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు క్రిమిలేయర్ ని కూడా అమలు చేయాలి లేదంటే రెండిటిని విరమించాలి అని మాల ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసినారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజకవర్గం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని మనుగడలోనికి తీసుకురావాలని, చెప్పి మరమ్మతులు పెయింటింగ్ చేయించాలని రెండు సంవత్సరాల నుండి చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని వచ్చే నెల మహనీయుల జయంతులు ఉన్న కారణంగా ఇప్పటికైనా చేయాలని డిమాండ్ చేసినారు. మరొక అంశం ఇళ్ల స్థలాల కొరకు కొత్తగూడెంలో విలేకరులు చేస్తున్న న్యాయపోరాటాన్ని త్వరితగతిన పరిష్కరించాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష కూర్చుంటామని హెచ్చరించడం జరిగింది. జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి.పాల్ రాజ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల. రామారావు, సీనియర్ నాయకులు నవతన్, దామల. సత్యం, తుమ్మల. కిరణ్, రాయి. రాజా, చల్లా.పుల్లయ్య, ప్రభాకర్ రామా రావు ,కొట్టే.అనిల్ కుమార్, గంధం. కల్పన, స్వర్ణలత, భాగ్య, లీల, దేవా, ప్రేమ్, పి.ఎన్.మూర్తి, ఈశ్వరయ్య, తాడి. శ్రీకాంత్, ప్రణీత్, గుణ, అభిషేక్, కార్తీక్, ధీరజ్, సంతోష్,సాయి, ప్రవీణ్, బాలకృష్ణ,వంశీకృష్ణ,పవన్ కళ్యాణ్,ప్రభాస్,వేణు, క్రాంతి తదితర మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా యువజన విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానం పత్రికను విడుదల చేసిన దేవాలయం ప్రతిష్ట పూజారి వేద పండితులు భాస్కర చారి



వర్ధన్నపేట, మార్చి 24 (తెలంగాణ పత్రిక):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో నూతనముగా వడ్లకొండ గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం లో శ్రీ హనుమాన్ లక్ష్మణ, గణపతి, శివలింగ నందిశ్వర,నాగేంద్రస్వామి, నవగ్రహ, కీర్తిధ్వజ శిఖర కళాశ ప్రతిష్ట మహోత్సవం తేది. 02.04.2025 బుధవారం నుండి 04.04.2025 శుక్రవారం జరుగు ఆహ్వానం పత్రిక ను నూతనముగా నిర్మాణం చేపట్టిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆలయంలో ఆలయ నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానం పత్రికను ఆలయ ప్రతిష్ట పూజారి వేద పండితులు విడుదల చేసారు.ఆలయ దేవాలయం ప్రతిష్ట, పూజారి వేద పండితులు బాష్కారచారి ప్రతిష్ట కార్యక్రమములు తెలుపుతూ.శ్రీమత్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర మాస శుద్ధ సప్తమి శుక్రవారం సరియగు తేది. 02.04.2025 బుధవారం రోజున ఉదయం. 09.00 గంటల నుండి మంగళవాయిద్యములచే శ్రీ మహా గణధిపతి పూజ, వైదిక పుణ్యహావచనము, షోడా శామాతృక పూజలు, పంచాంగవ్య ప్రశాన యాగశాల ప్రవేశం, ద్వారాతోరణ పూజ స్తంభపూజ, ఆకాండ స్థాపన,అంకురార్పణ, ప్రధాన కళస్థాపన, ఏకశితి పదవాస్తు భైరవ హోగిని, క్షేత్రపాల నవగ్రహ సర్వతో భద్ర మండల అవగాహన ప్రతిష్ట మూర్తుల అవగాహన ప్రతుష్టయాగరంభం వాస్తు హోమధులు మహనీవేదన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణలు సాయంత్రం 5.00 గంటల నుండి పూజలు, జాలధి వాసము జరుపబడును.తేది. 03.04.2025 గురువారం రోజున ఉదయం 8.00 గంటల నుండి వేద పారాయణ ఉపనిషత్ పారాయణ, శ్రీ మహా గణపతి పూజ, వరుణ యనం, పంచామృతా, నవనీతది వాసములు, మూల మంత్రనుస్థాన వాహనం లు, ఉదయం. 11.00 నుండి ప్రతిష్ట మూర్తుల ఊరేగింపు, గ్రామోత్సవంవైభవముగా జరుగుతుంది.,తేదీ. 04.04.2025 న ఉదయం 07.42 నిముషాలకు మృగశిర నక్షత్రయుక్త మేష లగ్న సుముహూర్తం న శ్రీ సీతారామచంద్ర స్వామి మరియు పరివార దేవత యంత్ర విగ్రహ ప్రతిష్టపనలు చేయుటకు శుభం శ్రీ మాతదేవి ఉపసకులు కోటి డిపోస్తావప్రధాన ఆధ్వర్యులు చతుర్షతదిక ప్రతిష్ట చార్యులు శ్రీ శ్రీ శ్రీ రేవల్లి రాజు శర్మ గారి కరకములచే యంత్ర స్థాపన జరుగునని ఆలయ ప్రతిష్ట పూజారి భాస్కరచారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులు ఆమడగాని రాజు యాదవ్ మాజీ సర్పంచ్, అత్తి రేవతి కుమార్ మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ వడ్లకొండలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రారంభ ఉత్సవాలలో ఆలయ నిర్మాణం నకు విరాళాలు ఇచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు, మండల ప్రజలు అందరు పాలుగోని విజయవంతం చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు,చందసాని సమ్మయ్య, జుట్టుకొండ రమేష్, కరిమిళ్ల దేవేందర్ రావు, జుట్టుకొండ రాజు,తక్కళ్లపెల్లి సంపత్ రావు, దాడి లింగయ్య, కరిమిళ్ల దుర్గారావు, దాడి సాదనందం, దాడి మురళి,దాడి వినయ్, కోదాటి. కుమార్ రావు, అలుగునురి రాజు,తదితరులు పాలుగోన్నారు.

# ఒకే దేశం - ఒకే ఎన్నిక



సత్తుపల్లి, మార్చి 24 (తెలంగాణ పత్రిక)బిజెపి సత్తుపల్లి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామం పమ్మి నరసింహారావు ఇంటి వద్ద ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్ పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతోందన్నారు. నిరంతర ఎన్నికల వల్ల దేశంపై ఆర్థికంగా భారం పడుతోంది అని 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనేది కేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాదు, అనే కార్యక్రమం భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో "ఒకే దేశం ఒకే ఎన్నిక"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మరింత ప్రభావవంతంగా, సజావుగా మార్చే దిశగా కీలక ముందడుగు కూడా అని ఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది భారత ప్రభుత్వం పరిశీలనలో ఉన్న ఒక ప్రతిపాదన, ఇది దేశంలోని అన్ని ఎన్నికలను ఒకే రోజు లేదా నిర్దిష్ట సమయ వ్యవధిలో నిర్వహించాలని, ఎన్నికల ఖర్చును తగ్గించి ఇది ప్రజా ధన వృధాను తగ్గిస్తుందని మరియు అభివృద్ధి పనులు సజావుగా సాగేలా చూస్తుందని. "ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే కార్యక్రమం భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో "ఒకే దేశం ఒకే ఎన్నిక"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్ధ వంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా సమర్ధవంతమైన నాయకులు గాగెలిచి, గెలిచిన తర్వాత 5 సంవత్సరాలు ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పూర్తి స్థాయిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఆంక్షలు లేకుండా ఇబ్బందులు రాకుండా దేశం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకువెళుతుందని, ఆర్థిక మరియు పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులుసైతం పనుల మీద దృష్టి పెట్టడానికి సమయం ఉంటుందని దీని వలన అనేక ప్రయోజనాలు ఉంటాయి కావున మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికలను స్వాగతించి మండల స్థాయి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం పార్టీ లకు అతీతంగా యువకులు, మేధావులు బాగస్వామ్యం చేసి వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని ఇది ఒక మంచి కార్యక్రమం కావున ప్రజలందరికి వివరిస్తూ మనమందరం బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించబడ్డ జొన్నల గడ్డ నరేష్, మండల ప్రధాన కార్యదర్శి సాలి శివకృష్ణ, మండల కార్యదర్శి చీకటి వసంతరావు, షేక్ సుభాని, తెనాలి అశోక్, కోమటి జమలయ్య, పాల్గొన్నారు.

## వాసవి స్వచ్ఛంద సంస్థ ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్‌ను ప్రారంభించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24, (తెలంగాణ పత్రిక):సంగారెడ్డి పట్టణంలో వేసవి కాలంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీకి అందజేసిన ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ప్రారంభించారు. వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఎండాకాలంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపాలిటీకి ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు మంచినీటి సరఫరాను వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తుందని తెలిపారు. చలికాలంలో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు చలి నుండి కాపాడడం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాసవి స్వచ్ఛంద సంస్థజిల్లాలోమంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోపాజి అనంత కిషన్, మున్సిపల్ కమిషనర్ ఎస్సివికె చవాన్, వాసవి స్వచ్ఛంద సంస్థ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 40 బస్తాల నల్ల బెల్లం పట్టివేత

### బొలెరో స్వాధీనం,వ్యక్తి పై కేసు

### నమోదు:ఎస్సై రమేష్ బాబు

( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు మార్చి 24: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం కేంద్రం సమీపం రామకృష్ణ క్రాస్ రోడ్డు వద్ద బొలెరో వాహనంలో తరలిస్తున్న నల్ల బెల్లం,పటిక ను పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. బీదర్ నుండి మహబూబాబాద్ కు సోమవారం నల్ల బెల్లం పట్టికతో బొలెరో వాహనం వస్తున్నట్లు నమ్మదగిన సమాచారం వచ్చింది.దీంతో రామకృష్ణ క్రాస్ రోడ్ వద్ద మాటు వేసి బొలెరో వాహనం పట్టుకున్నాము.బొలెరోలో 40 బస్తాల నల్ల బెల్లం,4 బస్తాల పటిక లభించింది. డ్రైవర్ను విచారించగా హేమ్ల తండ పరిధి ఇస్రా తండ కు చెందిన బానోతు శంకర్ సంబంధిత బెల్లం పటికను బీదర్ లో ఖరీదు చేసి కురవి మండలం బద్రు నాయక్ తండాకు చెందిన మూడ్ జగన్ కు తీసుకు వెళుతుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.వీటి విలువ రూ.2,22,000 ఉంటుందన్నారు. పహనంతో పాటు నిందితుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు చెప్పారు.



## బాధితులకు న్యాయం చేస్తా...!

# ఏ పార్టీ వారైనా ఉపేక్షించేది లేదు..

### - అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొద్దెం వీరయ్య...
### - పార్టీకి మచ్చ తేవాలని చూస్తే చర్యలు తప్పవు..

నూగూర్ వెంకటాపురం మార్చి 24 (తెలంగాణ పత్రిక) కార్పొరేట్ కంపెనీల ఒప్పంద వ్యవసాయం లో మారుమూల ఏజెన్సీ ప్రాంతా ఆదివాసీ రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు. బాండ్ మొక్కజొన్న సాగులో తీవ్రంగా నష్టపోయి నలభై రోజుల నుండి ఆందోళన చేస్తున్న నేపథ్యంలో కచ్చులపు చందర్ రావు , లేకం మధు కృష్ణ అను ఇద్దరు ఆదివాసీ రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యం లో మల్టి నేషనల్ కంపెనీల భారిన పడి అప్పుల పాలు అయి నష్టపోయి గత్యంతరం లేక బలవన్మరణాలకు రైతులు సిద్ధపడుతున్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బాధితులను పరామర్శించక పోవడం తో మీడియా లో పెద్ద ఎత్తున ప్రకటనలు వస్తున్నాయి. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే పొద్దెం వీరయ్య వెంకటాపురం మండలం లోని చిరుతపల్లి గ్రామానికిసోమవారం వచ్చి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. రైతుల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పైన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులుగా మొక్కజొన్న రైతులు నష్టపరిహారం కోసం కొట్లడుతూ ఉన్నారని అన్నారు. రైతుల పైన , రైతుల పక్షాన పోరాటం చేస్తున్న కొర్స నరసింహమూర్తి పైన, వార్తలు రాస్తున్న వాసం నాగరాజు పైన అక్రమ కేసులు పెట్టించాలని ఆర్గనైజర్లు కుట్ర చేస్తున్నారని పొందెం వీరయ్య దృష్టికి తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బాధితులను పరామర్శించక పోగా,రైతులే కంపెనీలను, ఆర్గనైజర్ లను మోసం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ను తప్పు పట్టించడం పై రైతులు మండిపడ్డారు. ఆర్గనైజర్ లకు కొమ్ముకాసేది ఎమ్మెల్యే అని అన్నారు. అన్నదాతలు ఎవరూ ఆందోళన చెందొద్దు అని ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొందెం వీరయ్య రైతులు అందరికీ విజ్ఞప్తి చేశారు. అండగా ఉంటానని చెప్పారు. రైతులు ఎవరూ



బలవన్మరణాలకు పాల్పడొద్దు అని సూచించారు . అన్నదాతలకు న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. పార్టీకి మచ్చ తేవాలని చూస్తే చర్యలు తప్పవని మీడియా ముఖంగా స్పష్టం చేశారు. ఆర్గనైజర్ లు ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. చనిపోయిన ఇద్దరు రైతులకు కంపెనీ నుండి ఎక్స్ గ్రేసియా అందేలా చేస్తానని చెప్పారు. రైతులను అప్పులు కట్టాలని బెదిరించాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చనిపోయిన మధు కృష్ణ భార్య ప్రసన్నకు మూడు లక్షలు రూపాయలు చెక్కు పొందెం వీరయ్య, కోర్స నరసింహ మార్తి చేతుల మీదిగా అందజేశారు .చందర్ కుటుంబానికి కూడా ఆర్గనైజర్ నుండి కంపెనీ నుండి ఎక్స్ గ్రేసియా వచ్చేలా చేస్తానని తెలిపారు .ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,ఎస్సి సెల్ అధ్యక్షులు రావుల నాని, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస రావు, వైస్ చైర్మన్ పూనెం శ్రీనివాస రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడం సాంబశివరావు, లీగల్ సెల్ అధ్యక్షులు కిరణ్ కుమార్ వర్మ,మాజీ సర్పంచ్ మిచ్చా వెంకటరమణ, ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, రైతులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఉంచకపోవడం లంబాడి జాతిని అవమానించడమే

### - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐ టి డి ఏ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న నూతన ట్రైబల్ మ్యూజియంలో లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మరియు లంబాడీల కళాకృతులు ఉంచకపోవడం లంబాడి జాతిని అవమానించడమే- భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభాన్ని అడ్డుకుంటాం లంబాడి ప్రజా సంఘాల ఐక్యవేదిక- లంబాడి గిరిజన ఆధ్వర్యంలోభద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం



కొత్తగూడెం టౌన్ మార్చి 24 ( తెలంగాణ పత్రిక):భద్రాచలం ట్రైబల్ మ్యూజియంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని లంబాడీల జీవనశైలిని ప్రతిబింబించే విధంగా, వారు వాడే గృహో ఉపకరణ పరికరాలు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే కళాకృతులను ఉంచకపోవడం లంబాడి జాతిని అవమానించడమేనని అన్ని గిరిజన తెగల కళాకృతులను మ్యూజియంలో ఏర్పాటు చేసి కేవలం లంబాడీల సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన కళాకృతులను మ్యూజియంలో పెట్టకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం లంబాడీలపై వివక్షతగదని భద్రాద్రి జిల్లాలో అత్యధిక జనాభా కలిగి ఉన్న లంబాడీల చరిత్రను భద్రాచలం ఐ టి డి ఏ ప్రాంగణంలో నూతనంగా ప్రారంభించబోతున్న ట్రైబల్ మ్యూజియంలో వెంటనే ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా కలెక్టర్, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సమాధానం చెప్పాలని లేనిపక్షంలో శ్రీరామ నవమి రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించే ట్రైబల్ మ్యూజియం ప్రారంభ వేడుకలను అడ్డుకుంటామని లంబాడీ సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో న్యాయవాది– ఎల్‌హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ బానోత్ హుస్సేన్ నాయక్,సేవాలాల్ బంజార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు భట్టు హుస్సేన్ నాయక్సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి,ఘంసి బాయి ,భారతీయ గోర్ బంజారా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గ ప్రసాద్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు ధరావత్ కృష్ణ నాయక్, సేవాలాల్ సేన టేకులపల్లి మండల అధ్యక్షులు దేవ్ సింగ్ నాయక్,సేవాలాల్ బంజార సంఘం జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, లు పాల్గొన్నాను.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) మార్చి 24 ములుగు జిల్లా ప్రజా దర్బార్ లో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు పలు భూ సమస్యలపై ములుగు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం (జడ్) సర్వేనెం. 69,4/1గల ప్రభుత్వ భూమిని రెవెన్యూ ఉద్యోగి కబ్జా చేసి యదేచ్ఛగా భూ అక్రమన చేసిన రెవెన్యూ ఉద్యోగి పై గతంలో పలుమార్లు పిర్యాదు చేసిన రెవెన్యూ ఉద్యోగిపై నిగ్గు తేల్చక పోవడంలో ఉన్నత అధికారుల ఆంతర్యం ఏమిటీ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సమగ్రమైన విచారణ జరిపి అక్రమ పట్టాలను రద్దు పరచి ఆ రెవెన్యూ ఉద్యోగి కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీనం పరుచుకోని అక్రమణ పట్టాదారులపై



క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం వెంకటాపురం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు,పూనెం పవన్ కుమార్,పోడెం రాజేష్,కోరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం

### - రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి మార్చి 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర – గంగాదేవిగుప్ప లో యూత్ ఆధ్వర్యంలో,5 మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు, నిర్వహించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ నేటి యువత చెడువ్యసనాలకు లోనై, తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారనీ, కుటుంబాలు వీడిన పడుతున్నాయని అన్నారు. వారు క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం అవుతారన్నారు. క్రీడలు యువతకు ఎంతో స్ఫూర్తినిస్తాయనీ, ఆరోగ్యవంతమైన క్రీడలు నేటి యువతకు ఎంతో అవసరం అని కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో,టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఆర్టిఏ, మెంబెర్ బాదార్ల జోషి, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, పైడిపల్లి మహేష్, బోధా శ్రీలతా రెడ్డి, పలిబోయిన నాగరాజు, కోండ్రు ప్రసాద్, ఉండేటి శాంతివర్ధన్, వెంకట్, బానోత్ బాలాజీ, అరుణా రెడ్డి, మదార్, బోధా నర్సిరెడ్డి, తదితరులుహాపాల్గొన్నారు.

## సింగరేణి మహిళ కాంట్రాక్ట్

# కార్మికుల మహిళా దినోత్సవ వేడుకలు

### - ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింగరేణి సేవ ఇంచార్జ్ అధ్యక్షురాలు పద్మజా కోటిరెడ్డి - మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి- సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ ఫాతిమా రజాక్





పినపాక,, మార్చి 24(తెలంగాణ పత్రిక) కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ మహిళ కార్మికులకి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు సభలను ఆదివారం రుద్రంపూర్ క్లబ్ లో ఎంతో అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా 300 మంది ఈ ముగింపు సభలు పాల్గొని వారు ఆటలు పాటలు పాటల పోటీలు



ఆనందంగా ఈ రోజంతా గడపడం జరిగింది తర్వాత ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతలక్ష్మి ఇంచార్జ్ సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా అధ్యక్షురాలు పద్మజా కోటిరెడ్డి నేషనల్ హ్యూమన్ రైట్స్ మెంబెర్ అయేషా సుల్తానా ఫాతిమా రజాక్ ప్రముఖ లాయర్ మల్లెల ఉష రాణి అనిత పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించినారు. ఈ సందర్భంగా విచ్చేసినటువంటి అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధాన ఉత్సవాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ హక్కుల నిరక్షణ సంఘం వారు ముఖ్య అతిథులను శాలువగప్పి జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గూడలి యాకయ్య ట్రెజరర్ అనిల్ కుమార్ సెక్రెటరీ సాదిక్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వరదల సమ్మయ్య డ్రైవర్ల విభాగం ఇంచార్జ్ భాష బోయిన రవికుమార్ సూపర్వైజర్ షకీల్ తదితరులు అన్ని ఏరియాల నుండి పాల్గొనడం జరిగింది

## అంగన్వాడీ లకు ఇచ్చిన

# ప్రభుత్వ హామీ అమలు చెయ్యాలి

కొత్తగూడెం టౌన్ మార్చి 24 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అనుబంధం ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా ఈరోజు భద్రాద్రి కలెక్టర్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వేణుగోపాల్ కి సమస్య లపై వినతిపత్రం అందించారు. భారతదేశంలో ఐసిడిఎస్ సంస్థ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఆయాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు దీని కారణంగా అంగన్వాడి కేంద్రాలు సరిగ్గా నడిపే పరిస్థితి లేదు కావున ఈ సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తున్నాం ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారము అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు రూపాయలు 18 వేతనం అమలు చేయాలి రెండోది పాఠశాలలతో సమానంగా వేసవి సెలవులు అమలు చేయాలి .2024 జులై నెలలో అంగన్వాడి టీచర్ ఆయాలను రిటైర్మెంట్ చేసి ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వలేదు వీరికి ప్రభుత్వము ఒప్పుకున్న ప్రకారము రెండు లక్షలు టీచర్ కి ఒక చెల్లించాలి వాలంటరీ రిటైర్మెంట్ అంగన్వాడీలకు ఆమోదించాలి మినీ అంగన్వాడి లకు మెయిన్ అంగన్వాడి గా ప్రమోషన్ ఇచ్చిన తర్వాత కూడా వారికి మెయిన్ అంగన్వాడి వేతనాలు చెల్లించడం లేదు వారికి వెంటనే బకాయిలు చెల్లించి మెయిన్ అంగన్వాడి ల హోదా కల్పించి జీతాలు చెల్లించాలని .పాత మొబైల్ స్థానం లోకొత్త మొబైల్ ఇవ్వాలి ప్రింటెడ్ రిజిస్టర్ లు సప్లై చేయాలి



,జిరాక్స్ ఖర్చులు చెల్లించాలి ,గుడ్లను.ప్రభుత్వమే సరఫరా చేయాలి సెంటర్ అద్దెలు నెలల తరబడి బకాయిలుఉంటున్నాయి కావున ప్రతినెల అద్దెలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు టీచర్ పోస్టులు ఆయా పోస్టుల తో సహా సిడిపిఓ సూపర్వైజర్ ఎల్డిసి యూడిసి పోస్టులు కూడా భర్తీ చేయాలివ అంగన్వాడిల జీతము ప్రతినెల1వ తేదీన చెల్లించాలి,సమ్మె కాలపు జీతాలు చెల్లించాలి, సమ్మె కాలంలో పెట్టినటువంటి కేసులు ఎత్తివేయాలి తదితర డిమాండ్తో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించినము, ప్రభుత్వానికి నివేదించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు గోనే మణి, ప్రమీల, సరోజ, కృష్ణవేణి, లక్ష్మి, సత్యవతి, రమాదేవి, నాగమణి, రమ లక్ష్మి, దన లక్ష్మి, సుశీల,నాయకులు హాజరైనారు.

## ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ని అభినందించిన సిఆర్పిఎఫ్ అధికారులు

### సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారుసిన్హా ఐపిఎస్ చేతుల మీదుగా డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం టౌన్ మార్చి 24 ( తెలంగాణ పత్రిక)జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ గడచిన పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేలా కృషిచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కి ఈ రోజు సిఆర్పిఎఫ్ ఐజిపి చారుసిన్హా ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపి డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ రోజు హైదరాబాదులోని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వీటిని స్వీకరించారు. నిషేధిత మావోయిస్టు ప్రభావిత జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి సమర్థవంతంగా పార్లమెంట్ ఎన్నికలను పూర్తి చేసినందులకు గాను ఈ గుర్తింపు లభించింది. జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు,సిబ్బంది సమిష్టి కృషి వల్లనే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా పూర్తి చేయగలిగామని ఎస్పీ తెలిపారు.



## అంబేద్కర్‌కు దండ వెయ్యకుండా అడ్డుపడిన

# పెండాల ఎస్సై ఎస్సీ సంఘాల అగ్రహం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 24): దళితులపై ఇంకా కుల వ్యవస్థ సాగుతుంది దండం వేయటానికి వెళ్తుంటే అడ్డుకున్న పోలీసులు ఈ నేపథ్యంలో పడిన ఎస్సై సత్యనారాయణ తీరుపై దళిత సంఘాలు తీవ్ర అగ్రహం చేశారు ఆయన చార్జి తీసుకున్నప్పటి నుండి దళితులపై దాడులు పెరిగాయి దాడి చేసిన వారికి అండగా నిలుస్తున్నారు ఆరోపణలు ఎక్కువయ్యాయి చిన్నూరు వినాయక నిమజ్జనంలో అంబేద్కర్ పాట ప్లే చేశారని కారణంగా అగ్ర వర్ణానికి చెందిన కొందరు యువకులపై విచక్షణ రహితంగా దాడి చేశారు ఈ ఘటన లో బాధితులపై అదనపు ఒత్తిడి తెచ్చా లా పోలీసుల వ్యవహరించాలని ఆరోపణలు ఉన్నాయి దళితుల పై దాడులు జరిగిన ప్రతిసారి నిందితులకు అండగా ఉండటమే కాకుండా ఈ అంశాలపై ఉన్నతాధికారులు చేపట్టకపోవడం గమనారం దళితులపై జరిగిన దాడులను కేసులను తిరిగి పరిశీలించాలని బాధ్యులపై చట్టపరువైన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రతాప్ జాకో ముదుసు జిల్లా ప్రధాన కార్యదర్శపేరం మల్లయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి నగర అధ్యక్షుడు తల రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి



దౌతుల వెంకన్న జిల్లా ప్రచార కార్యదర్శి పాగాయోనా జిల్లా యువజన నాయకుడు పోతురాజు కమలాకర్ కో ట్టే నాగేందర్ జెట్టి నవీన్ బాబు కొరివి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం.జయరాజు

## సమస్త జీవకోటికి ఆధారం నీరు! అది తరిగిపోతే సృష్టికే భారం!!

### కవితత్వం కవిత్వమేగా జంపాల శ్రీనివాస్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 24 మార్చ్ ( తెలంగాణ పత్రిక)

మేఘాల యుద్ధం,
మెరుపుల శబ్దం తో జల ధారగా
ఇల చేరుతుంది నీరు
పంచభూతాల్లో ఒకటి నీరు
ప్రపంచ భూ యుభాగంలో
మూడవంతు నీరు
భూ దాహం తీర్చుతుంది నీరు
ఆనకట్టలలో జలహోరు
గలగల పారుతుంది నీరు
పచ్చగా పండుతుంది పైరు
కళకళలాడుతుంది ఊరు
కర్మ గారాల వ్యర్థాలతో కలుషితమవుతుంది నదులలో నీరు
మారాలి పాలకుల తీరు
అందించాలి స్వచ్ఛమైన నీరు
గుక్కెడు నీళ్లు లేకపోతేనే పొలమారు
నీటికి కోపం వస్తే ప్రళయం
కొరత వస్తే విలయం
జలమయం జీవితం
విస్మరిస్తే అంతమే
నీటి పొదుపు
నిజమైన నీలో మార్పు.

హృదయ భావాలలో జలజల పారే జలపాతమే కవిత్వం ఆశ నిరాశల సమ్మేళనమే కవిత్వం స్పందించే మానవత్వ పరిమళమే కవిత్వం అలసిపోయిన ఆలోచనల తీర్యే కవిత్వం సమాజంలో ఎవరికి పోయిన అసమాన తలపై ఎక్కుపెట్టిన తుపాకి తోట కవిత్వం అన్యాయాలను ప్రశ్నించే అక్షర యుద్ధమే ప్రభుత్వం నిజమైన జీవితానికి మంచి చెడుల న్యాయం నిర్ణయం కవిత్వం అమ్మ నాన్నల ఆప్యాయతను రాగల బంధమే కవిత్వం ఏ భేదాలు లేని జీతమే కవిత్వం ఊహల్లో విహరించిన స్వప్నమే కవిత్వం పకృతి సోయగాల పరవశమే కవిత్వం కులమతాల ఐక్యత రాగమే కవిత్వం ప్రపంచ దేశాల శాంతి బంధమే కవిత్వం పశుపక్షాల ప్రాణహితమే కవిత్వం ఆకలి కడుపులతో పేగులు అరుపులే కవిత్వం మానవి వికాస చై తన్య సాధనమే కవిత్వం ప్రముఖుల మధ్య కవిత్వం ఆదరణ కోల్పోతున్న సాహిత్య సమరమే కవిత్వం దోపిడి పీడన విముక్తి విప్లవ కెరటమే కవిత్వం పకృతి ఒడిలో అలుపెరుగనిపైనమే కవిత్వం!

## నిరుద్యోగులకు ఆర్మీ రిక్రూట్మెంట్ ప్రకటన విడుదల

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్24 మార్చ్ ( తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువకులకు తెలియచేయునది ఏమనగా, ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసర్, సికింద్రాబాద్, తెలంగాణాకు చెందిన అవివాహిత పురుష అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఇది 2025-2026 నియామకసంవత్సరానికి “అగ్నివీర్” ఎంపిక పరీక్ష కోసం జరుగుతుంది. ఆన్ లైన్ నమోదు 12 మార్చ్ 2025 నుండి 10 ఏప్రియల్ 2025 వరకు తిరచి వుంటుంది. నమోదు కోసం అధికారిక వెట్ సైట్ www.joinindianarmy.nic.in సందర్శిం చండి. కావున ఈ సదావకాశాన్ని నిరుద్యోగ అవివాహిత యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పన శాఖాధికారి శ్రీ కొండపల్లి శ్రీరామ్ తెలియచేయు చున్నారు.

## అటవీప్రాంతంలో పేకాట ఆడుతున్న 6 గురు వ్యక్తులను పట్టుకున్న ఎస్ఐ



పినపాక, మార్చి 24(తెలంగాణ పత్రిక) కరకగూడెం:మండల పరిధిలోని బుర్దారం అటవీ ప్రాంతంలోగల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ సమీపంలోని పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తన సిబ్బందితో రైడ్ చేసి పట్టుకున్నారు. వారి దగ్గర నుండి రెండు సెల్ ఫోన్లు 7000 రూపాయల నగదును స్వాధీన పరుచుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ విప్ బీర్లను కలిసిన గోపాలమిత్రలు

గుండాల, తెలంగాణ పత్రిక: గోపాల మిత్రల సమస్యలను పరిష్కరించాలని గత 24 సంవత్సరాలుగా వారు అందిస్తున్న సేవలకు గాను నెలసరి వేతనం24,000/- ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 1530పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అసెంబ్లీలో గోపాలమిత్రల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రస్తావించిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు, నాలుగు రోజుల్లో ముఖ్యమంత్రితో మాట్లాడి అతి త్వరలో తమ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారని యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు వంగూరి గోవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల కిషన్, సలహాదారులు రామచందర్ కుమారస్వామి, శ్రీకాంత్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



---

కొత్తగూడెం మార్చి మార్చి 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం నుండే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి –ఆరోగ్య ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామని ప్రముఖ ప్రకృతి కవి, ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు జయరాజు అన్నారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కొత్తగూడెం క్లబ్లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభల్లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రజల్లో ప్రకృతి పైన, ఆరోగ్యం పైన అవగాహనను పెంచడం లక్ష్యంగా ఇది సాగుతుందని తెలిపారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. కనిపించే మొక్కలే ప్రత్యక్ష దైవాలని అన్నారు. ప్రతి ఒక్కళ్ళు మొక్కలను పంచి, పెంచితే ఆరోగ్యం, ఆర్థికం అదే వస్తుందన్నారు. ప్రపంచం మొత్తానికి ఏమైనా, మన గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం సేఫ్ గా ఉంటుందన్నారు. మన జిల్లాలో సగం భూభాగం అడవులతో నిండిపోయి ఉందని, అదే మనకు రక్షణగా నిలుస్తుంది అన్నారు. ఈరోజు దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆయన లాంటి త్యాగాలు ఎవరూ చేయాల్సిన అవసరం అంత లేదని, కేవలం ఒక్కొక్కరు ఒక మొక్క నాటితే దేశ ప్రజలు అందరూ చల్లగా ఉంటారన్నారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ.. ఆరోగ్యం మహాభాగ్యంగా జీవించాలంటే విద్యార్థులు తల్లిదండ్రులు మొదటి మార్పు రావాలని ఆయన సూచించారు. శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత నివ్వాలని పనికివచ్చే వాటికి వాడితే మానసిక ఆరోగ్యం దానంతట అదే వస్తుందని తెలిపారు.అనంతరం సింగరేణి లో ఉద్యమ నాయకుడిగా పనిచేసి ఇటీవల రిటైర్మెంట్ పొందిన ఆశ్రమ వ్యవస్థాపకులు జయరాజుని ప్రకృతి ఆశ్రమం సభ్యులు, వచ్చిన అతిథులు ఘనంగా సత్కరించి సన్మానించారు.ఇంతమంచి కార్యక్రమాన్ని గత పది సంవత్సరాలుగా నిర్వహించి, పదో మహాసభను విజయవంతం చేసినందుకు కో ఆర్డినేటర్ సుగుణా రావు –శోభారాణి వారి కుటుంబ సభ్యులను అతిథులు ఘనంగా సన్మానించి, సత్కరించారుఈ కార్యక్రమంలో జల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు దుశర్ల సత్యనారాయణ, తెలంగాణ ఆక్యుపంచర్ ఆకు ప్రెషర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ (తాపా )సహాయ కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్తెంబరేణి, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, మహమ్మద్ ముస్తఫా, పర్వీన్ ముస్తాఫా, దయానంద సాగర్, బంగారు శంకర్, కేహెచ్ ప్రసాద్, కమల రాణి, ఆవుల శ్రీకాంత్, ఎల్దండి పూర్ణచంద్రరావు, నంది శశి కుమార్, శ్రీరంగం సంపత్ కుమార్, కొండ జంపన్న తదితరులు పాల్గొన్నారు. కాగా మహాసభల్లో ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ గా సుగుణా రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా 50 మందిని ఎన్నుకున్నారు.

### మొక్కలే కనిపించే దేవుళ్ళు -జిల్లా కలెక్టర్ జితేష్ వి.పటేల్ -ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం -డాక్టర్ సుబ్బారావు



## కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం

### - అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు- పట్టుబట్టి కార్పొరేషన్ సాధించిన కూనంనేని- సహకరించిన మంత్రులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 24 మార్చ్ ( తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీతోపాటు సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈమేరకు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు. కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు ఆమోదం తెలపడంతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆనందం వ్యక్తం చేశారు.

కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వర్రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటిల్కు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఆమోదం లభించడంతో గవర్నర్ ఆమోదంతో త్వరలో గెజిట్ విడుదల కానుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి సాధించానని, కొద్ది రోజుల్లోనే కొత్తగూడెం ప్రాంతం నగరాలకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో అవృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజల ఆస్తులకు సరైన విలువ పెరుగుతుందన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్న కొత్తగూడెం ప్రాంతం



మరిన్ని పరిశ్రమల ఏర్పాటు దారులు ఏర్పడతాయని తద్వారా ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగుపడతా యని, జిల్లాలో విస్తారంగా ఉన్న బొగ్గు, విద్యుత్, అటవీ, ఖనిజ సంపద ఆదారిత పరిశ్రమల ఏర్పాటు వేగవంతం కానుందన్నారు. ఎప్పటినుంచో నిలిచిపోయిన పాల్వంచ ఎన్నికలకు అడ్డంకులు తొలిగిపోయాయని తెలిపారు.

గెలిసిన 15 నెలల కాలంలోనే కార్పొరేషన్ సాధించి నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందించడం పట్ల అన్నివర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు నిరంతరం కృషి చేసిన శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యల సాధనకై ఈ నెల 27న జరిగే సీపీఎం పాదయాత్ర ను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 24 : ఆలేరు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం సీనియర్ నాయకులు సత్య రాజయ్య అధ్యక్షతన సోమవారం రోజున నిర్వహించనైనది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం హాజరై,మాట్లాడుతూ..ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న టువంటి సమస్యల సాధనకై ఆలేరు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర ను జయప్రదం చేయండి అని అన్నారు.ఆలేరు నుండి శ్రీనివాసపురం కు వెళ్లే పాత జనగామ హైవే దారిలో గుండ్ల గూడెం దగ్గర ఉన్నటువంటి రైల్వే గేటు దగ్గర అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటుచేసి నాలుగు గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులు తొలగించాలని,అలాగే పాత హైవే దారి పూర్తిగా గుంతల మాయమై అనేక ప్రమాదాలకు కారణం అవుతూ ప్రయాణికులు మృత్యువాత పడిన పరిస్థితులు కూడా ఉన్నవి,అట్టి పాత హైవే దారిని పూర్తిగా బీటీ రోడ్డు వేసి మరమ్మతులు చేయాలని,అలాగే దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఆలేరు మండలానికి వచ్చే కాలువలను 2006లో త్రవ్విన,ఇంతవరకు అట్టి కాలువలలో నీరు ప్రవహించిన పరిస్థితి లేదు,అట్టి కాలువలలో దేవాదుల ద్వారా నీరు వదిలితే సోమవారం రోజు పటేల్ గూడెం శ్రీనివాసపురం కొలను పాక



గ్రామాలలో అత్యధిక వరి విస్తీర్ణం ఎండిపోకుండా ఉండేది.అందుకే అట్టి కాలువల లో దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని వదలా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.అలాగే యాసంగి సీజన్లో ఎండిన వరి పంటకు ప్రతి ఎకరాకు 30000 నష్ట పరిహారాన్ని ఇవ్వాలని,ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని,నూతన పెన్షన్లు ఇవ్వాలని,ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య,పిక్క గణేష్,మండల కమిటీ సభ్యులు మిట్టశంకరయ్య,అందే అంజయ్య,బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,గ్యార భాస్కర్, గ్యార అశోక్,దండు ఐలయ్య పాల్గొన్నారు.

## స్క్రైబ్ సాయంతో పరీక్ష రాస్తున్న గంధమల్ల అనన్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 24 ఎస్ఎస్సి2024-25 వార్షిక పరీక్షలు ఈనెల 21వ,తేదీ శుక్రవారం నుండి ప్రారంభ0 కాగా రాజపేట మండలం పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన గంధమల్ల అనన్య స్క్రైబ్ ద్వారా ఎస్ఎస్సి పరీక్షలకు హాజరవుతున్నారు.అదే పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి శ్రీరామ్ గంధమల్ల అనన్య కు బదులుగా పరీక్షలు రాస్తున్నారు. చేతులు సరిగ్గా పనిచేయని కారణంగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహ సహకారంతో స్క్రైబ్ ద్వారా పరీక్షలకు హాజరవుతోంది.ఇప్పటివరకు జరిగిన పరీక్షలన్నీ చక్కగా రాసినట్లు అనన్య తెలిపారు సోమవారం ఇంగ్లీషు పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగింది.రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ మూడు పరీక్ష కేంద్రాలను పరిశీలించి వివరాలు తెలిపారు. రాజపేటకు చెందిన రాము అనే సి.డబ్ల్యూ.ఎస్. ఎన్.విద్యార్థి గైర్హాజరైనట్లు చెప్పారు.ఆయన వివరాలు చెబుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాల లో రాజాపేట బాలుర పరీక్ష కేంద్రం లో 163 మంది, చీఫ్ సూపరిండెంట్ గా పారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్, డిపార్ట్ మెంట్ ఆఫీసర్ గా దూదివేంకటాపురం ఎస్. విజయలక్ష్మీ, రెండవ సెంటర్ రాజాపేట బాలికల ఉన్నత పాఠశాలలో 170 మంది సి.ఎస్ గా మూడవ కేంద్రం రఘునాతపురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 96 మంది కె. మనోజ్ కుమార్, డి. ఓ. గా చల్లూరు వున్నత పాఠశాల బి.వసంత, రఘునాథ పురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం లో సి.ఎస్.గా కుర్రారం హై స్కూల్ హెచ్. ఎం. జి. కోటి రెడ్డి,డి. ఓ.గా బొందుగుల జి. హెచ్. ఎం. జె. ప్రభాకర్ లు వ్యవహరిస్తు0 డగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు చందా రమేష్ చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. రాజపేట ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## పరిహారం అందించాలంటూ కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 24 ఆరు సంవత్సరాలుగా పరిహారం కోసం వేచి చూస్తున్న బేగంపేట గ్రామ రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో సిపిఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.కాలేశ్వరం ప్రాజెక్టు గంధమల్ల రిజర్వాయర్ కింద బేగంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారు 80 ఎకరాల భూమిని పరిహారం ఇవ్వకుండానే రైతుల నుండి ప్రభుత్వ ఖాతాలో తీసుకున్నదన్నారు.ఆరు సంవత్సరాల నుండి 12 సార్లు రైతుబంధు డబ్బులు కూడా రైతులకు రాలేదని దీనిపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజపేట మండల సిపిఐ కార్యదర్శి చిగుర్ల లింగం రైతులతో కలిసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తూ వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి రాజపేట మండల కార్యదర్శి మూల పోచయ్య,రాజపేట మండలం రైతు సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు కరుణాకర్,మూల మల్లేశం, రైతులు బిచ్చాల ప్రభాకర్,నీల ఉప్పలయ్య, రాగుల బిక్షపతి, ఓరుగంటి యాదగిరి, నగరం కలమ్మ, ఓరుగంటి సత్తమ్మ, గోనె అంజమ్మ,గోనె కొమురెల్లి, ఓరుగంటి బాల నరసయ్య, ఆకుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి పై అవగాహన కార్యక్రమం




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 24 నవభారత్ యూత్ అసోసియేషన్ నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో టీబీ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో కిరణ్ మాట్లాడుతూ..టీబీ వ్యాధి సోకిన వాళ్ళు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదు.ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవాళ్లు టీబీ పరీక్ష చేయించుకోవాలి వ్యాధి నిర్ధారణ అయినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇస్తున్న మందులతో పాటు ప్రతి నెల 1000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు మందులతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వ్యాధి విముక్తులు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు.అనంతరం రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ కిరణ్ గారు, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, టీబీ సూపర్వైజర్ గిరి,డ్యూటీ డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది యూత్ సభ్యులు అనిల్,శివ తదితరులు పాల్గొన్నారు

## చలో హైదరాబాద్ ధర్నా జయప్రదం చేయాలి

తుర్కపల్లి, మార్చ్ 24 (తెలంగాణ పత్రిక)మార్చి 25న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,769 మంది గ్రామపంచాయతీలో పని చేస్తున్నారని, పంచాయతీ కార్మికులు గత ఐదు, ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ, సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశం, ఉపాధ్యక్షుడు ఎరుకల స్వామి, కార్యదర్శి కసర బోయిన శ్రీశైలం, కోశాధికారి తుటి కృష్ణ, ప్రచార కార్యదర్శి భూషి శేఖర్, కార్యవర్గ సభ్యులు దిరావత్ మల్లేష్, కరుణాకర్, బాల నరసయ్య, మాలోతు బాత్యానాయక్, తూటి గణేష్, కోట లావణ్య,సుగుణమ్మ, మల్లయ్య నరసయ్య

# సిఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్




శంషాబాద్ ప్రతినిధి, మార్చి 24 తెలంగాణ పత్రిక. ఆశ వర్కర్ల డిమాండ్ల కోసం ఇంతవరకు అయినా పోరాడుతామని సిఐటియు నాయకులు అన్నారు. సోమవారం నాడు శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు నీరటి మల్లేష్ ను ముట్టడికి చేరకుండా ఆపడానికి ప్రభుత్వం పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది అందులో భాగంగా ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌస్ అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ అన్నారు. ఆశ వర్కర్లు ప్రభుత్వాన్ని తన పదవిని గాని తన ఆస్తిని గాని బంగారాలు గాని భూములు గాని అడగలేదు తాము చేస్తున్న పనికి వేతనం 18000 ఇవ్వాలని అడిగారు. కానీ కనీస సౌకర్యం ఈఎస్ఐ పీ ఎఫ్ ఉద్యోగ భద్రత ఇన్సూరెన్స్ పర్మెంటు చేయాలని చిన్న చిన్న కోరికలు మాత్రమే కోరారు కనీసం వాళ్లను ఆశ వర్కర్లుగా చూడకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యక్తి చాకిరి చేయించుకుంటూ బానిసలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అరెస్టులు ప్రభుత్వం ఎన్ని చేసినా అరెస్టులు చేసిన జైల్లో పెట్టిన లాటి చార్జి చేసిన భయపడకుండా ఆశాలు ఉద్యమాలు పోరాటాలు చేయడానికి వెనకాడరని అన్నారు. ఇదేరకంగా ప్రభుత్వం ఉంటే ఆశాలు తలుచుకుంటే ఎటువంటి ప్రభుత్వమునైనా తలవంచి రావాల్సిందే అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆశాల డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-24తెలంగాణ ప్రగతిశీలభవన, ఇతర నిర్మాణరంగ కార్మిక సంఘం (టీయూసీఐ) రాష్ట్ర 3వ మహాసభ పోస్టర్లను టీయూసీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులందరికీ లేబర్ కార్డులు అందించాలన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను పెంచాలన్నారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలను రాష్ట్ర మహాసభలో చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటామన్నారు. ఈనెల 25న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణరంగ కార్మిక సంఘం (టీయూసీఐ) రాష్ట్ర 3 మహాసభను జయప్రదం చేయాలని జిల్లాలోనిభవన నిర్మాణ కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, నాయకులు పి.రవి, డి. కిరణ్, సాయన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అభిషేక్ గౌడ్




శంషాబాద్ ప్రతినిధి,మార్చి 24,తెలంగాణ పత్రిక.. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసన కార్యక్రమంలో సోమవారం నాడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. బ్లాక్ విద్యార్థి సంస్థలు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెమోరాండం సమర్పించాయి. ఎన్ఎస్యుఐ ఇతర విద్యార్థి సంస్థలు జంతర్ మంతర్ వీధుల్లో క్యాంపస్లలో పోరాటానికి నాయకత్వం వహించాయి. పార్లమెంట్ మార్చ్ ప్రోగ్రాం లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో శంషాబాద్ ఎన్ఎస్యుఐ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అభిషేక్ గౌడ్ పాల్గొనే నిరసన తెలిపారు. విద్యార్థుల సమస్యల పట్ల ఎంతవరకైనా పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ప్రజావాణికి 82 ఫిర్యాదులు..



నిజామాబాద్,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చి 24 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్ష రాయాలంటే రూ.5 వేలు ఇవ్వాల్సిందే




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-24 ధర్పల్లి మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అక్రమాలకు తెరలేపినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. పదో తరగతి పరీక్షల్లో కాపీ చేయాలంటే ఒక్కో విద్యార్థి రూ.5 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారని, తక్కువ ఇస్తే ఒప్పుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోయారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు మామూళ్లు ఇవ్వాలని పాఠశాల యాజమాన్యం డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు పాటుపడదాం




నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) మార్చ్ 2క్షయ వ్యాధి నిర్మూలనకు పాటుపడదామని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా టీ బీ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రినుంచి చేపట్టిన ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.నర్సింగ్ విద్యార్థినులు, వైద్యాధికారులు,సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. టీబీ అంతం మనందరి పంతం..అని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.క్షయ వ్యాధి నిర్మూలనకు చేపడుతున్న చర్యలను,వ్యాధి లక్షణాలు, పాటించాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానాలను టీబీ నియంత్రణ విభాగం అధికారులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ వో తుకారాం,జిల్లా టీ బీ నియంత్రణ విభాగం కో ఆర్డినేటర్ రవిగౌడ్,నర్సింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు,వైద్య సిబ్బంది,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం 1:30కు ట్రాఫిక్ జామ్ కిలోమీటర్ పాటు వాహనాల క్యూ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-24పులాంగ్ వర్ని రోడ్ ఆర్ఆర్ చౌరస్తా మీదుగా మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాలకు గంటపాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎక్కడ ట్రాఫిక్ పోలీసులు కనిపించిన దాఖలాలు లేవు. వందలాది వాహనాలు స్కూల్ బస్సులు, విద్యార్థులను చేరవేసే ఆటోలు టూ వీలర్స్ త్రీ వీలర్స్ ఫోర్ వీలర్స్ వాహన చోదకులు ఇలా గంటపాటు ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోయారు క్లియర్ చేసే నాదుడే లేడు. ఇకనైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుల్ లను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు వాహన చోదకులు సాధారణ ప్రజలు దుకాణదారులు డిమాండ్ చేస్తున్నారు.

# గిరిరాజ్ కళాశాల ఎస్సీ హాస్టల్ కు నూతన భవనం నిర్మించాలి- పిడిఎస్ యు



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) మార్చ్ 24నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ కళాశాల ఎస్సి హాస్టల్ కు నూతన భవన నిర్మించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిరాజ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఎస్సీ హాస్టల్ చాలా సంవత్సరాల క్రితం కట్టిందని, శిథిల వ్యవస్థకు చేరుకొని పైఉచ్చులు ఉడుతూ విద్యార్థులపై పడుతున్నటువంటి పరిస్థితి నెలకొందని,విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పరిస్థితి ఉంది, వెంటనే నూతన బిల్డింగ్ మంజూరు చేసి సమ్మర్ లో పనులు ప్రారంభించాలని, అదేవిధంగా నిజామాబాద్ నగరంలో వేలమంది ఎస్సీ విద్యార్థులు వివిధ రకాల చదువులు చదువుతున్నారని, ప్రస్తుతం ఎస్సీ పోస్ట్ మెట్రిక్ బాయ్స్ విద్యార్థులకు రెండు హాస్టల్ మాత్రం ఉన్నాయని, హాస్టల్ సౌకర్యం లేనందువలన విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్స్ మరియు రూములలో ఉంటున్నారని కావున మరొక ఎస్సీ హాస్టల్ ఎస్సి(సి ) కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్,సాయికిరణ్,గౌతం, చరణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి యువకుడు మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-24 సాలూర మండలం జాడి జమాల్పూర్ గ్రామానికి చెందిన మోతేవార్ రమేశ్(26) చెరువులో పడి మృతి చెందాడు. బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి వివరాలు.. రమేశ్ పొలానికి వెళ్లి తిరిగి ఇంటికెళుతుండగా మార్గమధ్యంలో కాలకృత్యాలు చేసుకొని స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. మృతుడి తండ్రి నాగనాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏప్రిల్ 11న




నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) మార్చ్ 24నిజామాబాద్ బార్ అసోసియేషన్ (2025 - 26) ఎన్నికల ప్రక్రియను రీ షెడ్యూల్ చేశారు.ఏప్రిల్ 11వ తేదీన ఎన్నికలను నిర్వహించనున్నారు.ముఖ్య ఎన్నికల అధికారిగా ఎర్రం విఘ్నేశ్,ఎన్నికల అధికారులుగా జి. మధుసూదన్ గౌడ్,బిట్ల రవిని నియమిస్తూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ బార్ అసోసియేషన్ హాలులో నియామక పత్రాలు అందజేశారు.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి,వైస్ చైర్మన్ సునీల్ గౌడ్ ఇతర సభ్యుల సమక్షంలో శుక్రవారం హైదరాబాద్ లో అసోసియేషన్ అధ్యక్షుడితో నిర్వహించిన సమావేశంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారులను నియమిస్తూ నిర్ణయించారు.బార్ కౌన్సిల్, నిజామాబాద్ అసోసియేషన్ మధ్య సమాచార లోపంతో అడ్ హక్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిసింది.ఎన్నికలు పూర్తిగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించాలని ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గం వివరాలను అందించాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ కోరింది.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంతరావు,ఉపాధ్యక్షులు పెండెం రాజు,కోశాధికారి ఏ దీపక్, గ్రంథాలయ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్,సీనియర్ న్యాయవాదులు పడిగెల వెంకటేశ్వర్,శివాజీ భోస్లే,రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న “నారాయణ స్కూలు”పై కఠిన చర్యలు తీసుకోవాలి




నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 24: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ స్కూలుపై కఠిన చర్యలు తీసుకోవాలని విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నారాయణ స్కూలు యజమాన్యం పాఠశాలలను నడుపుతుండడంతో వెంటనే ఏబీవీపీ కార్యకర్తలతో కలిసి పాఠశాలలను మూసి వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అందరూ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ వేసవికాలంలో ఒంటిపూట బడులు ఉన్నప్పటికీ ఒక నిజాం రాజు పరిపాలన లాగా నారాయణ పాఠశాలలో కొనసాగుతుందన్నారు. విద్యార్థులని ఇబ్బందులకు గురి చేస్తూ అనారోగ్యం పాలు చేస్తూ ఆరోగ్య సమస్యలను తీసుకొస్తున్నటువంటి నారాయణ స్కూల్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రశ్నిస్తే మాకు పర్మిషన్ ఉందని డీఈఓ పర్మిషన్ ఇచ్చారని సమాధానం ఇస్తున్నారని తెలిపారు. కాబట్టి జిల్లా విద్యా శాఖ అధికారి వెంటనే నారాయణ స్కూల్ నీ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వైఖరి ఇలాగే కొనసాగితే నారాయణ పాఠశాలతో కుమ్మక్కైన డీఈవో దిష్టిబొమ్మ దహనం చేయడానికి కూడా వెనకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, అభినవ్, తేజ, సుశాంత్, ఇంద్రసేన, వేణు, రంజిత్, రాకేష్, నవీన్, దినేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన పి.డి.ఎస్ రైస్ షాపుపై టాస్క్ ఫోర్స్ దాడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-24నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అడిషనల్ డీ.సీ.పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు ఎస్సై గోవింద్ ,స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీక్లీ మార్కెట్, సాయి కిరణ్ షాప్ పై రైడ్ చేయడం జరిగింది.ఈ దాడిలో స్వాధీనం చేసుకున్నవి ఈ దిగువ విధముగా గలవు.20 క్వింటళ్ళు పి.డి.ఎస్ రైస్దీని విలువ సుమారు గా 1,00,000/-రూపాయలుతదుపరి చర్య నిమిత్తం నిజామాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించనైనది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి, మార్చి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంఅంబర్పేట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు సిరికొండ శంకర్ తండ్రి మరణ వార్త తెలుసుకునికామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సోమవారం సిరికొండ శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మన మాజీ సర్పంచ్ ఎండి సలీమ్ దోమకొండ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కులమద్ది రాజేందర్ మన సొసైటీ వైస్ చైర్మన్ అయినటువంటి రంగోలి శ్రీనివాస్ గౌడ్ సిహెచ్ మల్లయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన డీసీసీ





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 24 :-గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, 55000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానిదని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ లో ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి ,నవీన్ రెడ్డి , రాజు , రాములు , వడ్డేపల్లి రాజు , పవన్ ,మహేందర్ , లింగారెడ్డి ,పోతారెడ్డి ,భోజనం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెనువెంటనే పరిష్కరించాలి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్





కామారెడ్డి , మార్చి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల విజ్ఞాపనలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ రోజు పలు సమస్యలపై (131) అర్జీలు రావడం జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , ప్రజావాణిలో వచ్చిన అర్జీల పెండెన్సీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు 20,370 అర్జీలు రాగా, ఆయా అధికారులు పరిశీలించి 19,567 అర్జీలను పరిష్కరించడం, చర్యలు తీసుకోవడం జరిగిందని, 803 అర్జీలు పెండింగులో ఉన్నాయని, వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ధరణీ దరఖాస్తులను పరిశీలించి డిస్పోజ్ చేయాలని తహసీల్దార్లు, ఆర్డీఓ లను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉంటే వెంటనే మార్క అవుట్ ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు పర్యవేక్షించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వాటిని ఎంపీడీఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ లు విచారణ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం గుండాయిజం...

### - ఎలమంచిలి శ్రీనివాసరావు రౌడీయిజాన్ని పెంచి పోషిస్తున్నారు

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణ పత్రిక మార్చి 24ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని బద్నాం చేయడం సిగ్గుచేటుఎలమంచిలి శ్రీనివాసరావు గుండాయిజం చేసి ఆయన అనుచరులతో తమపై రోజా ఉన్న చూడకుండా దాడి చేయించాడుకోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలువర్నిబాన్సువాడ నియోజకవర్గంలో ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం గుండాయిజం రౌడీయిజం చేస్తున్నారని ఎలమంచిలి శ్రీనివాసరావు గుండాయిజాన్ని పెంచి పోషిస్తున్నారని, కోటగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు జుబేర్ తో పాటు ఇతరులు ఆరోపించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిన్న రాత్రి అనగా ఆదివారం నాడు రాత్రి మేం పని మీద నిజాంబాద్ వెళ్లి తిరిగి వచ్చి వర్నిలో చాయ్ తాగడానికి సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో చాయి బండి దగ్గర ఆగిన సందర్భంలో చాయ్ తాగుతూ మేము మాట్లాడుకుంటుంటే ఎలమంచిలి శీను అంట ఆయన మనుషులు కోటగిరి లో మా శీనన్నకు వ్యతిరేకంగా రాజకీయాలు చేస్తున్నారు మీకు ఎంత ధైర్యం రా మా శీనన్న మీద రాజకీయాలు చేయటానికి మిమ్మల్ని బతకనీయం రా అని వర్ని మండల కేంద్రానికి చెందిన దత్తు మాకు ఆయన పేరు తెలిసింది, మేస్త్రి శ్రీను శ్రీనివాస కాలనీ, ఈదరహర్ష టిల్లు మమ్మల్ని కర్రలు, రాళ్లు కత్తుల తో మారణాయుధాలు తో దాడి చేయడానికి ప్రయత్నం చేస్తే మేము ప్రాణభయంతో పారిపోగా ఈ విషయం తెలిసిన మా బంధువులు హితులు సన్నిహితులు మిత్రులు కోటగిరి నుండి వచ్చేటప్పటికి ఈ ఎలమంచిలి శీను మనుషులు వాళ్ళ వర్గాన్ని జమచేసి ఉల్టా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మనుషులు మీరు మిమ్మల్ని బతకనీయం మీ సంగతి చూస్తాం మాకు అడ్డు లేదు అనే ఒక భయానక వాతావరణం సృష్టించి ఉల్టా సోషల్ మీడియాలో వాళ్లకు అనుకూలంగా ప్రచారం చేసుకోవడం చాలా సిగ్గుచేటు. మా గ్రామంలో గాని బయట గాని మేము చాలా మర్యాదపూర్వకంగా బతికే మనుషులం, మా సార్ ఎప్పుడు మమ్మల్ని మర్యాదగానే బతకమని చెప్పారు ఎలమంచిలి శీను నువ్వు నీ నీ అనుచరులతో ఎందుకు దాడి చేయించావో చెప్పాలి ఈ గుండాలతో నువ్వు గుండా రాజ్యం నెలకొల్పాలనుకుంటున్నావా, మేము రంజాన్ ఉపవాస దీక్షలో ఉండి దారిలో ఇఫ్తార్ టైం అయినా తర్వాత మేము చాయ్ తాగుతూ ఉంటే నీ గుండాలు ఇంత దారుణానికి ఒడిగడతారా మిమ్మల్ని మీ గుండాలని భగవంతుడు మిమ్మల్ని ఎన్నటికీ క్షమించడు.

# ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

### - కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, మార్చి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) క్రికెట్ మ్యాచ్ పై బెట్టింగులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అనికామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాలామంది యువకులు క్రికెట్ మ్యాచ్ గెలుపు పోవడంల విషయంలో పెద్ద మొత్తంలో బెట్టింగ్ చేసే అవకాశం ఉందన్నారు ఇలా చేయడం వలన కూలికోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగి చివరికి ఆజ్ఞతలు చేసుకునే ప్రమాదం ఉందన్నారు తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు ఉన్నాయేమో గమనించి వారితో తరచూ మాట్లాడాలని ఆయన సూచించారు లేదంటే డబ్బులు ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. కన్న బిడ్డల ను బెట్టింగ్ విషయంలో కోల్పోవద్దని ఆయన సూచించారు సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ సైబర్ మోసగాళ్ల చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి చేసిన అప్పులను తీర్చలేక తనను చాలిస్తున్నారన్నారు ప్రతి ఒక్కరూ వీటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఎవరైనా క్రికెట్ మ్యాచ్ల బెట్టింగ్ కు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన సూచించారు.

# అటు టెలిఫోన్ లోనూ.. మరోవైపు ప్రత్యక్షంగానూ పిర్యాదులను స్వీకరించిన-కలెక్టర్ అభిలాష అభినవ్

### - ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్










నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 24:-సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా అధికారులందరూ సమయానికి ప్రజావాణి కి హాజరుకావాలని ఆదేశించారు. ప్రజావాణి రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రజలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలని, ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

### టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో సైతం అర్జీలను స్వీకరిస్తూ జిల్లా...

అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం టెలిఫోన్ ప్రజావాణి ద్వారా 8 మంది దరఖాస్తుదారులు వివిధ ప్రాంతాలనుండి తమ అర్జీలను సమర్పించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. దూరప్రాంత ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పలువురు టెలిఫోన్ ప్రజావాణి అర్జి దారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు-జై భీమ్-జై సంవిధాన్..
# అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి జాగృతం చేయాలి

### - బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని మార్చే కుట్రను తిప్పికొట్టాలి-తాహెర్ బిన్
### - కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి పునాదులుగా భావించి ప్రజల్లో చైతన్యం కల్పిస్తాం-శ్రీహరి రావు డీసీసీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 24:- నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హెూటల్లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అధ్యక్షత వహించారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అమ్దాన్, నిర్మల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ అఫ్సర్ యూసుఫ్ జాహి, ఖానాపూర్ ముధోల్ కో ఆర్డినేటర్ రాంభూపాల్, రుద్ర భాస్కర్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ, హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతుందని, దీంతో 145 కోట్ల మంది ప్రజలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు జరుగుతున్న కుట్రపై గ్రామ గ్రామాన తిరుగుతూ వివరించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీసీసీ






అధ్యక్షులు శ్రీహరిరావు జిల్లా కాంగ్రెస్ నాయకులతో రాజ్యాంగాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఏఐసీసీ కార్యక్రమం నిర్మించిన 20 నిమిషాల నిడివి గల వీడియోలు నాయకులు కార్యకర్తలకు చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమభీమ్ రెడ్డి ,ఆనంద్ రావు పాటిల్ ,అబ్దుల్ హాది,పడిగెల భూషణ్ ,ఆలయ కమిటీ చైర్మన్ గంగోని బూరజ్,కొండ శ్రీనివాస్ రెడ్డి,జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ,యువజన ,మహిళా ,సేవాదళ్ నాయకులు కృష్ణ వేణి అల్లూరి ,ఎంబడి రాజేశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ ఉద్యమంలో రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి



### -బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 24 :- నిర్మల్ జిల్లా దిలవార్ పూర్ మండల కేంద్రంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల గ్రామంలో ప్రజలకు, పంటపొలాలకు ఇబ్బందులు తలెత్తుతాయని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేసారు. రైతు ఉద్యమానికి ప్రభుత్వం దిగివచ్చి ఫ్యాక్టరీని రద్దు చేస్తామని ప్రకటించింది. కానీ ఈ ఉద్యమంలో అనేక మంది మహిళలు, రైతులు, గ్రామ ప్రజలపై పోలీసులు కేసులు నమోదుచేశారు. తక్షణమే నమోదైన కేసులన్నీ కొట్టివేయాల్సిందిగా అసెంబ్లీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రస్తావించారు. అమాయక ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 24 (తెలంగాణ పత్రిక): ఇటీవల పలు అనారోగ్య కారణాలతో మృతి చెందిన లోకేశ్వరం మండలంలోని వట్టోలి గ్రామానికి చెందిన క్యాస్తూ సురేష్ మరియు మముల్ల పోశెట్టిల కుటుంబ సభ్యులను సోమవారం బారాస నియోజకవర్గ సమన్వయకర్త, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు బారాస మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, జోహర్పూర్ మాజీ సర్పంచ్ దిగంబర్, బారాస సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్,మాజీ సర్పంచ్ సాయన్న ,ప్రకాష్, యునుస్,రమణరెడ్డి,సాయన్న, యోగేష్ తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి...

### - విధుల్లో ఉన్నప్పుడు తినడానికై వెలుతున్న సమయంలో ఘటన

నిర్మల్ జిల్లా ప్రతినిధి-(బాసర)తెలంగాణ పత్రిక-మార్చి 24:- రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన బాసర మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాసర సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేసే ప్రమోద్ కుమార్ (31) ఎప్పటిలాగే మధ్యాహ్నం సమయంలో టిఫిన్ చేసేందుకై తన ద్విచక్ర వాహనంపై సబ్ స్టేషన్ నుండి బయలుదేరాడు. కానీ అతని మృత్యువు ఆయన వెంటే ఉంది అనే సంగతి తెలియలేదు కాబోలు.. అందుకే ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో కాస్త సమయం అటు ఇటుగా అయినప్పటికీ సమయానికి భోం చేసి మళ్లీ తిరిగి విధుల్లో ఉంటూ ఆపరేటర్ గా తన సేవలను అందించేవాడు. కానీ సోమవారం అలా జరగలేదు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్న భోజనం కొరకై తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో బాసర ఆలయానికి సమీపంలో ఉన్న రెండవ మూలమలుపు వద్ద ద్విచక్రం అదుపుతప్పి డివైడర్ ని ఢీకొనడంతో ప్రమోద్ కుమార్ అప్పటికప్పుడే ప్రాణాలొదిలాడు. గమనించిన స్థానికులు, పోలీసులకు సమాచారం






అందించడంతో వారు చేరుకునే లోపే ప్రమోద్ కుమార్ అచైతనంగా పని ఉండడం గమనించారు. దీంతో ప్రమోద్ కుమార్ వివరాలను సేకరించే పనిలో భాగంగా ఆయన వద్ద ఉన్న ఐడి కార్డ్ ద్వారా వివరాలను తెలుసుకొని సంబంధికులకు మరియు బాసర సబ్ స్టేషన్ అధికారులకు తెలియజేశారు. స్థానికులు గమనించిన తీరును దాంతోపాటు పోలీసులు తెలుసుకున్న సమాచారం ప్రకారం కేసు




నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని బాసర ఎస్సై గణేష్ తెలిపారు. ప్రమోద్ కుమార్ కి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఇంత చిన్న వయసులో భార్య, ఇద్దరు పిల్లలను వదిలి అనంతలోకలకు వెళ్లిన మృతదేహాన్ని చూసి అక్కడ ఉన్నవారు కంటతడి పెట్టక తప్పలేదు.

# ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేయాలి

### - రెండు లక్షల పైన ఉన్న వాళ్ళకి సైతం మాఫీ చేశామని చెప్పడం ఎంతవరకు సబబు-గైని మురళీమోహన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 24:- భైంసా అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో భైంసా పట్టణంలోని బస్టాండు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్ , తెలంగాణ రైతు సంఘం డివిజన్ నాయకులు బాస శ్రీనివాస్ రమేష్ గౌడ్, పాక్రే ప్రకాష్ ,ఓరగంటి సాయన్న ,నగరం రాజు ,అటే రావు తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కార్ మాట్లాడుతున్నదొకటి చేస్తున్నది మరొకటి. రైతులందరికీ రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేస్తామని మోసం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి ఉండాలని రెండు లక్షల పైగా ఉన్న రైతులందరికి కూడా రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మేము రెండు లక్షల వరకు రుణమాఫీ చేసాం. ఇక చేయడం కుదరదు అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేయడంలో విఫలం అవుతున్న సర్కార్ రైతులకు ఇచ్చిన మాటను



దాటివేయడం మోసగించడమే. రైతుల రుణాన్ని మాఫీ చేయకపోతే రైతులు పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచాలన్నారు.

## నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల ను కలిసిన డిపోమేనేజర్ కె.పండరి



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 24:- నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిర్మల్ డిపో మేనేజర్ కే.పండరి సోమవారం జిల్లా పోలీస్ ఉన్నతాధికారి ఎస్.పి.జానకి షర్మిల ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం డిపో మేనేజర్ కె పండరి బస్టాండ్ ప్రాంతంలోని ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన పలు విషయాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. నిర్మల్ బస్టాండ్ ఇన్ గేట్, ఔట్ గేట్ లలో ఆటోవాళ్ళు విచ్చలవిడిగా వ్యవరిస్తూ ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిపోమేనేజర్ కోరారు. ఎస్.పి. జానకి షర్మిల సానుకూలంగా స్పందించారు. ప్రత్యేక సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం-స్నేహబంధానికి ప్రతీక

### - పూలవర్షంలో గురువులకి స్వాగతం - జ్ఞాపకాలుగా ఉండాలని తీసుకున్న చిత్రాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 24:- స్నేహబంధాన్ని మరింత బలంగా, మరిచిపోని గుర్తులను చిరస్థాయిగా నిలుపుకోవడానికి జడ్పి.హెచ్.ఎస్ మంజులాపూర్ 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఉత్సవ్ బకెట్ హాల్లో జరిగిన ఈ వేడుక అందరికీ చిరస్మరణీయంగా నిలిచింది.

**ఘనంగా ప్రారంభమైన వేడుక...**

కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సురేష్ గారు, తెలుగు ఉపాధ్యాయురాలు నిర్మల గారు, ఆంగ్ల ఉపాధ్యాయులు రమేష్ గారు, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వినోద గారు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రఘోతం రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి పూలతో స్వాగతం పలికారు.

**అభినందన కార్యక్రమం....**

సమావేశంలో విద్యార్థులు తమ పాఠశాల రోజులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులను పాదపూజ చేసి, సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. విద్యార్థులకు నాటి గురువులు మళ్లీ కలవడం ఆనందాన్ని నింపింది.

**సరదా సమయం..**

విందు అనంతరం విద్యార్థులు తమ బాల్యస్మృతులను పంచుకుంటూ కలసి నవ్వుకున్నారు. మ్యూజికల్ చైర్, నృత్యాలు వంటి వినోద కార్యక్రమాలు నిర్వహించి హాయిగా గడిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులచే కట్టెతో తిన్న దెబ్బలను సరదాగా గుర్తుచేసుకున్నారు.

**స్నేహాన్ని గుర్తుగా మిగిల్చిన ఫోటోలు...**

కార్యక్రమంలో గ్రూప్ ఫోటోలు తీసుకుని వాటిని గుర్తుగా భద్రపర్చుకున్నారు. విద్యార్థుల మధ్య అనుబంధాన్ని పునరుద్ధరించే ఒక అద్భుతమైన సందర్భంగా ఈ సమ్మేళనం నిలిచింది. ఈ సమ్మేళనం ప్రతి ఒక్కరికీ స్నేహాన్ని, గురువుల విలువను గుర్తు చేసే గొప్ప సందర్భంగా మారింది. "స్నేహం కాలానికి అతీతం" అనే మాటకు నిజమైన అర్థాన్ని ఇస్తూ ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.





## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆడే గజేందర్

బోథ్, మార్చ్ 24, తెలంగాణ పత్రిక సోనాల మండలంలో ఈజీఎస్ నిధుల ద్వారా సోనాల లో అదేవిధంగా గుర్రాల తండా, ఘన్పూర్ గ్రామాల యందు సిసి రోడ్ పనులను బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని అట్టి గ్రామాల అభివృద్ధి ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు నియోజకవర్గనికి తీసుకువచ్చి నియోజకవర్గం లోని గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల , సీనియర్ నాయకులు గాజుల పోతన్న , మాజీ ఉ పసర్పంచ్ గంగారెడ్డి, అనిల్ , అమృత రావు పాటిల్ , హరి సింగ్ , శ్రీధర్ ముండే , అంకుష్, రాజేష్, కురుమే మహేందర్ , పాల



శంకర్ , లింగన్న, అంకుష్, లాల్ రామ్ , తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరులుతున్న రేషన్ బియ్యం-గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్రం నుండి దాటవేస్తున్న దళారులు

### - పేదవాళ్ల బియ్యం తరలిపోతోందని సమాచారం ఉన్న పట్టించుకోని అధికారులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-మార్చి 24:- బోథ్, ఇచ్చోడ మండల కేంద్రంలో రేషన్ బియ్యాన్ని ఆదివారం అర్ధరాత్రి అందిన సమాచారం మేరకు జాతీయ రహదారిపై 292 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్న (టిఎస్01 యుసి7813) నెంబర్ గల లారీను పోలీసులు పట్టుకున్నారు. మన కందిన సమాచారం ప్రకారం నిజామాబాద్ జిల్లాలోని బోధన్ నుండి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం తో వెళ్తున్నారని సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఆదివారం అర్ధరాత్రి 292 క్వింటాళ్ల రేషన్ బియ్యన్ని తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. అయితే సమాచారం అందితే గాని పట్టుబడని వాహనాలు మరెన్నో రాష్ట్రాలు దాటుతున్నాయని మండలావాసులు పెద్ద ఎత్తున చర్చిస్తున్నారు. ఈ మధ్యకాలంలో రేషన్ బియ్యం వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతున్నా



సంబంధిత అధికారుల తనిఖీలు మాత్రం అంతంత మాత్రమేనని తెలుస్తోంది. ఇలా పేదల బియ్యం దళారులు దోచుకుపోతుంటే అధికారులు ఇలాంటి దోపిడిని అరికట్టడంలో చొరవ చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనపరచుకొని దళారుల దందాను అడ్డుకోవాలని మండలవాసులు కోరుకుంటున్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

### -తహసిల్దార్ సతీష్ కుమార్ -

చెన్నూర్/మార్చి 24 (తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ తగాదాల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని భూతగాధాలు పరిష్కరించు కోవాలని మండల తహసిల్దార్ సతీష్ కుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూతగాదాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరించి ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా క్యాతనపల్లి పరిధిలోని సర్వే నెంబర్ 348, సర్వే నెంబర్ 15 లో సరిహద్దు తగాదాలను పరిష్కరించాలని కోరుతూ సంబధిత వ్యక్తులు దరఖాస్తు లు అందచేశారు. ఈ ఈ సందర్భంగా మండల తాసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో నేటి వరకు భూతగాదాలకు సంబంధించిన ఏడు దరఖాస్తులు రావడం జరిగిందని అందులో రెండు దరఖాస్తులను పరిశీలన చేసి



పరిష్కరించడం జరిగిందని మిగిలిన ఐదు దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామ న్నారు. మండలంలోని రైతులు, భూ యజమానుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకొని తమ భూములపై ఉన్న తగాదాలను పరిష్కరించుకోవాలని కోరారు

## నీటి ఎద్దడి తీర్చాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు ను కలిసిన నేరడిగొండ వాసులు

తెలంగాణ పత్రిక, బోథ్ ఆర్ సి, మార్చ్ 24, బోథ్,నేరడిగొండ మండలంలోని నాగమల్లెల, పీచర, లక్ష్మీపూర్, అద్దాల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పటేళ్లు, గ్రామస్థులు మాజీ ఎంపీ సోయం బాపూరావు నివాసంలో కలిసి తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా వేసవి కాలంలో తమ గ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, వేసవి కాలం వచ్చిందంటే తమకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. అలాగే అటవీ ప్రాంతాల్లో విద్యుత్ సమస్య, నీటి సమస్య ఉందని. విద్యుత్ లైన్ లు బోర్లు వేసి తమకు ఆదుకోవాలని విన్నవించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దింతో మాజీ ఎంపీ సోయం బాపూరావు



సమస్యను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## మధ్యప్రదేశ్ లో సంపద సంహారో అనే కార్యక్రమంలో కొమ్ముకోయ నృత్యంతో అధరహో అనిపించిన కాత్లే శ్రీధర్ బృందం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్ సి- మార్చ్ 24,బోథ్,ఇచ్చోడ మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘం సభ్యులు సంపద సంహారో అనే కార్యక్రమంలో పాల్గొని కొమ్ముకోయ నృత్యంతో అలరించారు..ఈ సందర్భంగా ప్రముఖ ఆదివాసి కళాకారుడు ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గల పశ్చిమారి అనే పర్యాటక గ్రామంలో మూడు రోజులు పాటు నిర్వహించిన సంపద సంహారో అనే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం తరఫున మా నృత్యాన్ని ప్రదర్శించడానికి చక్కని అవకాశం లభించిందనీ మా కొమ్ముకోయ నృత్యంతో అందరిని అలరించి మెప్పించామని చక్కని ప్రశంసలు పొందామని అని అన్నారు మరియు ఇక్కడి పర్యాటక స్థలాలను సందర్శించి చక్కని అనుభూతిని పొందామని ఈ అవకాశాన్ని కల్పించిన డైరెక్టర్ డీర్ ధర్మేంద్ర పారే, రాజీవ్ కి అలాగే పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ఆది దేవుడైన ఆ పరమశివుడూ కొలువు దీరిన పుణ్యక్షేత్రం చౌరగర్డ్ పాండవుల క్షేత్రాలు మరెన్నో చక్కని పర్యాటక స్థలాలను వీక్షించి అనేక రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో కలిసి నృత్యం చేయడం. మాకు చాలా






ఆనందంగా ఉంది అని అన్నారు.కార్యక్రమంలో కళాకారులు. రామకృష్ణ, పిడుగయ్య,అయోధ్య రామయ్య,సత్తయ్య,అనిత,వనిత సునీత, ప్రీతి, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నుండి అనుమతులు లేని కట్టడాలు





లక్ష్మణ చందా మండలం మార్చ్ 24 (తెలంగాణ పత్రిక)లక్ష్మణ చందా మండల కేంద్రంలోని పులిచెరు కుంట చెరువు కింద అనగా కట్టకింద కట్టకు ఆనుకొని కనీసం మూడు మీటర్లు కూడా స్థలం వదలకుండా కట్టిన భవనాలు అనగా కమర్షియల్ బిల్డింగ్స్ వాటిపై గతంలో డిపిఓ గారికి నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన తరువాత వారు డిఎల్పిఓ గారిని మరియు వారి సంబంధిత అధికారులతో లక్ష్మణ చందా గ్రామపంచాయతీ లో సమావేశం జరిపి దానిపై విచారణ జరిపి నెలలు గడుస్తున్న వారిపై ఎలాంటి చర్యలు అటు రెవెన్యూ వారు ఇటు పంచాయతీ శాఖ వారు మరియు ఇరిగేషన్ వారు ఏ ఒక్క డిపార్ట్మెంట్స్ అధికారులు కానీ ఎటువంటి చర్యలు నేటికీ తీసుకోలేదు దానికి గల కారణం ఏమిటో నేటికీ తెలియదు మరల యధా విధంగా కొనసాగుతున్న పనులు అధికారులు స్థానికంగా ఉంటూ కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఎమ్మార్వో గారికి కూడా పలుమార్లు ఫిర్యాదు చేసిన వారు ఆర్ఐ గారిని మరియు పంచాయతీ సెక్రెటరీ గారిని భవనిర్మాణ స్థలానికి పంపిన మరల సెలవు దినమున యధావిదంగా పనులు నడుస్తున్నాయి నేడు సోమవారం కూడా ప్రభుత్వ దిన రోజున కూడా అధికారులు తమ విధులలో ఉండగా కూడా యదావిదిగ అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి ఇకనైనా ఇలాంటి అక్రమ కట్టడాలపై తక్షణమే చర్య తీసుకున గలరని గ్రామంలో ఆవేదన నిరాశ వ్యక్తం చేస్తున్నారు

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్టీసీ డి. ఎం.కే.పండరి

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 24:- నిర్మల్ డిపోకు కొత్తగా వచ్చిన డిపోమేనేజర్ కే.పండరి నిర్మల్ జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. బస్టాండ్ పరిశుభ్రత, మహాలక్ష్మి పథకం ప్రయాణికులకు ఇస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు చల్లటి త్రాగు నీరు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐ.రాజశేఖర్ పాల్గొన్నారు.



## పిల్లలకు రక్షణ లేని మరుగుదొడ్లు





లక్ష్మణ చందా మండలం మార్చ్ 24 (తెలంగాణ పత్రిక) లక్ష్మణ చందా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో కాల్వ పక్కన పిల్లలకు ప్రమాదంలో ఉన్న మరుగుదొడ్లు వాటిని కూడా నీటి నల్లలు లేకుండా బకెట్ మరియు జగ్గులతో ఉంచిన ప్రాథమిక పాఠశాల యాజమాన్యం కాలు జారి పడితే పిల్లలు కాలువలో పడే ప్రమాదం పొంచి ఉన్నది అలాగే అటు పక్కనే ప్రహరి గోడలు లేకుండానే నేటి వరకు పెండింగ్లో ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాలు కాలం గడుస్తున్న పూర్తికాని భవనాలు స్కూల్ సమయం అయిపోయినా తర్వాత కూడా స్కూల్ గేట్లు ఓపెన్ గా ఉంటున్నాయి అందులో స్కూల్ పిల్లలు లేదా గ్రామ పిల్లలు ఆడుకునే సమయంలో అటువైపు వెళ్లి అనగా కాల్వవైపు వెళ్లి కాలువలో పడి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది కావున తక్షణమే సంబంధిత అధికారులు వాటిపైన స్పందించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలి


## ఎక్కడికక్కడ ఆశాల అరెస్ట్..

సోన్ మండలం మార్చి 24 ( తెలంగాణ పత్రిక) తమ హక్కుల కోసం హైదరాబాద్ బయలుదేరిన ఆశ వర్కర్లను పోలీసులు అరెస్టు చేసి ఆపివేసినారు మండలంలోని సోన్, మాదాపూర్ మరియు ఇతర గ్రామాల నుండి హైదరాబాద్ బయలుదేరినటువంటి ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేసి వదిలేసారు తమ హక్కులను సాధించుకొనుట కు హైదరాబాద్ బయలుదేరిన తమను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం అన్యాయమని ఆశాలు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను మానవతా దృక్పథంతో ఆలోచించి పరిష్కరించాలని పలువురు ఆశలు అన్నారు.

## త్రాగునీటి సమస్య ఉంటే మానిటరింగ్ సెల్ కు సమాచారం ఇవ్వండి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , మార్చి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)గ్రామీణ, పట్టణ ప్రాంతంలో త్రాగు నీటి సమస్య ఉంటే వెంటనే కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన త్రాగునీటి మానిటరింగ్ సెల్ కు ఫోన్ చేసి సమస్య వివరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య తలెత్తినపుడు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన మానిటరింగ్ సెల్ నెంబర్ 9908712421 కు కాల్ చేసి తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ మానిటరింగ్ సెల్ ప్రతీ రోజు ఉదయం గం.10-30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందని, అట్టి సెల్ ద్వారా త్రాగు నీటి సమస్యను పరిష్కరించుకోవచ్చుని తెలిపారు. సమస్యకు సంబంధించిన వివరాలును నమోదు చేసుకొని సంబంధిత పంచాయతీ, మిషన్




భగీరథ అధికారులకు,సిబ్బందికి తెలియపరచి సమస్యను పరిస్కరించబడుతుందని పేర్కొన్నారు. అట్టి సెల్ ను కలెక్టర్ సోమవారం సాయంత్రం పరిశీలించి తగు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో ఎస్.ఎస్.సి.పరీక్ష సెంటర్ పరిశీలించిన డీఈవో అశోక్

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 24. నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి అశోక్ సందర్శించి ఏ,బి సెంటర్లలోని పరీక్ష కేంద్రాల సూపర్డెంట్లకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించవలన్నారు. ఎస్ఎస్సి సెంటర్లో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఉన్న కోటగిరి లో ఎంపీపీఎస్ కోటగిరి పాఠశాల విద్యార్థులకు ఏఐ కంప్యూటర్ ఆధారిత ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ ప్రగతిని పరిశీలించారు.